


CONGRATULATION
COMMANDER
చైతన్యరథం
అధికారంతో పనిలేదు...
ఆదుకో అన్నా అంటే చాలు...
అభయహస్తం అందిస్తాడు...
పట్టుదల ఆయన ఊపిరి...
పోరాటం ఆయన నైజం...
ఆపన్నులకు ఆపద్బాంధవుడు...
ప్రత్యర్థులకు నారాసింహుడు...
పసుపు దళాధిపతి...
యువగళం రధసారధి...
కార్యకర్తల ఆశల వారధి...
యువకెరటం మా లోకేషన్న...
తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
నియమితులైన సందర్భంగా
మా శుభాభినందనలు...
తెలుగుదేశం పార్టీ కుటుంబం


గురువారం 16 ఏప్రిల్ 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## పార్టీ పదవుల్లో సామాజిక న్యాయం

ఎంపికైన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు

- వివరాలు 2 లో..

# పోరాట యోధుడికి పట్టం



## తెలుగుదేశం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యువనేత లోకేష్

### నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: యువనేత స్పందన

*"యువగళం స్ఫూర్తితో తిరుగులేని శక్తిగా యువనేత నారా లోకేష్ రూపాంతరం చెందారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుంటూ దశాబ్ద కాలంగా ఆయన సాగించిన అలుపెరుగని పోరాటానికి సముచిత గుర్తింపు లభించింది. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ తీవ్ర గందరగోళంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. 'యువగళం' పేరుతో 3132 కి.మీ మేర పాదయాత్రతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ను చైతన్యపరిచారు. ప్రత్యర్థి కంచుకోటలోనే విజయం సాధించి వైసీపీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించారు. దేశంలో ఏ ఇతర పార్టీకి సాధ్యం కాని రీతిలో కార్యకర్తలకు గౌరవాన్ని అందించారు. నేటి యువతరానికి స్ఫూర్తిప్రదాతగా నిలుస్తూ, కష్టాల కడలి నుంచి పార్టీని విజయ తీరాలకు చేర్చిన ధీశాలి ఆయన. రాజకీయాల్లోకి రావాలనుకునే నవతరానికి రోల్ మోడల్ యువనేత లోకేష్"*

7, 11లో..







## నీటి భద్రతకు జలధార కార్యాచరణ



- పోలవరం నీటి వినియోగంపై ముందే ప్రణాళిక
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది సౌకర్యాలు కల్పించాలి
- నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు
- జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్ 1 పూర్తి కావాలి
- ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

*సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జల వనరుల శాఖ అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాలువల ద్వారా తరలించి వాటిని ఏయే అవసరాలకు ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ నిర్దిష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ 1కు సంబంధించి పనులు జూన్ చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు.*

## టీడీపీ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల ప్రకటన



- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్
- రాష్ట్ర అధ్యక్షుడిగా మళ్లీ పల్లా శ్రీనివాసరావు

10

## పేదలకు పట్టెడన్నం..
# అదే నా రాజకీయం



3

- అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు
- ఎన్టీఆర్ ఆహార భద్రతకు నాంది పలికారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభం

## లోకేష్ కృషికి దక్కిన ఫలితం

- ఇంటర్‌లో 12 ఏళ్ల తర్వాత రికార్డ్
- ప్రభుత్వ కళాశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత
- ఫస్టియర్ 77, సెకండియర్ 81 శాతం
- విద్యాశాఖలో సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు

9

## క్రీడాభివృద్ధికి కార్యాచరణ




- క్రీడాకారులు, నిపుణుల అభిప్రాయాలను సేకరిస్తాం
- జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల భేటీలో లోకేష్
- తిరుపతి, చంద్రగిరిలో అభివృద్ధి పనుల జాతర
- ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అకాడమీల ప్రారంభం
- క్రీడా వికాస కేంద్రాలకు శంకుస్థాపన

- వివరాలు లోపలి పేజీల్లో..

చైతన్యరథం

# నీటి భద్రతకు జలధార యాక్షన్ ప్లాన్

- పోలవరం నీటి వినియోగంపై ముందే ప్రణాళిక
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది సౌకర్యాలు కల్పించాలి
- నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు
- జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్ 1 పూర్తి కావాలి
- ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాలువల ద్వారా తరలించి వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ నిర్దిష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమం త్రి చంద్రబాబు ఆదేశించారు. కుడి, ఎడమ ప్రధాన కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళి క సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జల వనరుల శాఖ అధికారు లతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులైన తారక రామ, మహేంద్ర తనయ, తోటపల్లి బ్యారేజ్, మద్దువలస, జంఝావతి, హీరమండలం లిఫ్ట్ పనుల్లో వేగం పెంచాలని సీఎం సూచించారు. డిసెంబర్ నాటికి వంశధార-నాగావళి అనుసంధానం, జూలై నాటికి నాగావళి-చంపావతి అనుసంధానం పూర్తి చేయాలన్నారు. శ్రీకాకుళం జిల్లా వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవా లని స్పష్టం చేశారు.

## పర్యాటక కేంద్రంగా పోలవరం ప్రాజెక్టు

పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా లని..హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్ల ను పరిశీలించారు. పోలవరం-పాపికొండలు-భద్రాచలం వరకు బోటింగ్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. వాటర్, రాక్, ఫారెస్ట్, స్పోర్ట్స్ థీమ్‌తో పర్యాటకులను ఆకట్టుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి పోల వరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచా లని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రాజెక్టులో భాగమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. ట్విన్ టన్నెల్స్ లైనింగ్ పనులు 77 శాతం, అప్రోచ్ చానల్ ఎర్త్ వర్క్ పనులు 98 శాతం, హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 71 శాతం, ఇరిగేషన్ టన్నెల్ తవ్వకాలు పూర్తి అయ్యాయని, లైనింగ్ 76 శాతం పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. కేఎల్ బండ్ ఎర్త్ వర్క్, ఎంబార్క్‌మెంట్ రెండూ 89 శాతం మేర పూర్తి అయిందని.. ఏడాది జూన్ కల్లా అన్ని పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఆర్అండ్ఆర్‌కి సంబంధించి 95 కాలనీలకు గాను 26 పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిలో 49 కాలనీలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, మరో 20 కాలనీలు 2027 ఏప్రిల్ నాటికి పూర్తి కానున్నాయని చెప్పారు. తొలి దశలో 38,060 నిర్వాసిత కుటుంబాలకు గాను ఇప్పటివరకు 16,763 కుటుంబాలను తరలించినట్టు అధికారులు వివరించారు. ఈ ఏడాది ఆగస్ట్ నాటికి 8,518 కుటుంబాలు, 2027 మార్చి నాటికి 12,779 కుటుంబాల తరలింపు పూర్తి కావాలని సీఎం సూచించారు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27,089 కోట్లు వ్యయం కాగా, మరో రూ. 5,108 కోట్లతో సివిల్, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి కాను న్నాయి.

## శరవేగంగా వెలిగొండ స్టేజ్ 1 పనులు

వెలిగొండ స్టేజ్ 1కు సంబంధించి హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 74 శాతం, టన్నెల్ 2 బెంచింగ్ 94 శాతం, లైనింగ్ 66 శాతం, ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ 84 శాతం, లైనింగ్ 8 శాతం పూర్తయ్యాయి. తీగ లేరు కెనాల్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్ పనులు పురోగతిలో ఉన్నాయి. మొత్తం వెలిగొండ పనులు జూన్ చివరి కల్లా పూర్తి చేయాలని లక్ష్యం కాగా, దీనికి రూ.2,042 కోట్లు వ్యయం కానుంది. మల్యాల ఎత్తిపోతల ద్వారా 52 టీఎంసీల శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను ఇప్పటివరకు రాయలసీమకు తరలించిన ట్టు అధికారులు సీఎంకు తెలిపారు. హంద్రీనీవా ఫేజ్ 1 కెనాల్ విస్తరణ పనులు 92 శాతం పూర్తికాగా, ఫేజ్ 2 లింకింగ్ కుప్పం, పుంగనూరు కెనాల్స్ 85 శాతం పూర్తయ్యాయి. 618 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు గాను 432 ట్యాంకులను పూర్తిగా నింపగా, 98 ట్యాంకులు పాక్షికంగా నింపినట్టు వివరించారు. మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ వర్క్స్ 400.50 కి.మీ నుంచి 490 కి.మీ వరకు ఉంది. వీటి కోసం రూ.577.77 కోట్లు అవసరం కాగా, 490 కి.మీ. నుంచి 554.17 కి.మీ నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు 310.44 కోట్లు అవసరం కానున్నాయి. నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా రూ.126.06 కోట్లతో మూల పల్లి ట్యాంక్‌తో పాటు మరో 4 ట్యంకులు, కళ్యాణి డ్యామ్‌కు నీటిని తరలించాల్సి ఉంది. దీనికీ ఏజెన్సీతో ఒప్పందం పూర్తయిందని అధికారులు వివరించారు.

## పోలవరం - నల్లమల సాగర్ లింక్

200 టీఎంసీల గోదావరి వరద నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్, నల్లమల సాగర్‌కు తరలించేందుకు రూ.58,700కోట్లు ఖర్చు కానుందని, దీనికి సంబం ధించి సీడబ్ల్యూసీ నుంచి డీపీఆర్ కు అక్టోబర్ 31కల్లా ఆమోదం లభిస్తుందని అధికారులు తెలిపారు. అటవీ, పర్యావరణ అనుమతులు ఆర్ అండ్ ఆర్ క్లియరెన్స్ సెప్టెంబర్ 30కి పూర్తి కానున్నాయని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. చింతల పూడి లిఫ్ట్‌కు పర్యావరణ అనుమతులు వచ్చాయని, ఈ ప్రాజెక్టుకు రూ.8,075కోట్ల వ్యయం కానుందని అంచనాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుం చారు. ప్రాజెక్టు ప్రధాన కాలువ పనులు చేపట్టి 2027 జూన్‌కు పూర్తి చేయాల్సి ఉండగా దీనికి రూ.2,042 కోట్లు అవసరం కానున్నాయి. ప్రధాన కాలువకు అవసరమైన 910 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం రూ.152 కోట్లను కేటాయించింది. అటు వరికెపుడి శెల ఎత్తిపోతల పథకానికి రూ.3,278 కోట్లు ఖర్చు కానుందని, దీని ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

## జలధారతో పెరిగిన భూగర్భ జలాలు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయి. ఏప్రిల్ 1 నాటికి భూగర్భ జలాలు 625 టీఎంసీల అందుబాటు లో ఉన్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉంది. మొత్తంగా 5,697 గ్రామాల్లో 8 మీటర్‌లకు పైగా భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయి. గ్రౌండ్ వాటర్ 2025 ఏప్రిల్‌కు ఏపీలో 9.47 మీటర్లు ఉండగా కోస్తాంధ్రలో 8.88 మీటర్లు, సీమలో 10.94 మీటర్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌కు ఆంధ్రప్రదేశ్‌లో 8.68 శాతం ఉండగా, కోస్తాంధ్రలో 8.39మీటర్లు,రాయల సీమలో 9.41 మీటర్లు ఉన్నాయి. మొత్తంగా గత ఏడాదితో ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రంలో జలధార- జలహారతి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 13, 138 గ్రామాల్లో లక్ష్యం నిర్దేశించుకోగా.. 2,664గ్రామాల్లో కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ గ్రామాల్లో చేపట్టాల్సిన 3,591 పనులను గుర్తించారు. రాష్ట్రంలో మొత్తం 1,002 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు గాను.. గత ప్రభుత్వంలో నిర్వహణ లేని కారణంగా 244 పథకాలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, మిగిలిన 758 ఎత్తిపోతల పథకాలను థర్డ్ పార్టీ ద్వారా 5 ఏళ్ల పాటు నిర్వహిం చడానికి రూ.1637.66 కోట్లు ఖర్చు కానుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీ

### మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు కలిసికట్టుగా మద్దతు తెలిపాలని నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతల సమావేశం ముగిసింది. మహిళా రిజర్వేషన్, డీలి మిటేషన్ బిల్లులకు కలిసి కట్టుగా మద్దతు తెలిపాలని నిర్ణయించా రు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈనెల 17న అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అమరావతి వేదికగా మహిళా బిల్లును ప్రత్యక్షం గా వీక్షించే ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే వైసీపీ సహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని కూటమి నేతలు నిర్ణయించారు.



# పార్టీ పదవుల్లో సామాజిక న్యాయం

### సీనియర్లను గౌరవం.. కొత్త వారికి అవకాశం

### ఎంపికైన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): పొందిన నేతలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్లను గౌరవిం చుకుంటూ.. కొత్త వారికి అవకాశం కల్పిస్తూ.. సామాజిక న్యాయం పాటిస్తూ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేశాం. పార్టీతో అనుబంధం, కష్టపడే తత్వం, యువరక్తం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ కమిటీలను నియమిం చాం. నిరంతరం రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే పార్టీగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లేందుకు ఈ కొత్త కమిటీలు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయని ఆశిస్తున్నాను. తెలుగుదేశం పార్టీలో పని చేయడమంటే.. రాష్ట్రాభి వృద్ధికి పని చేయడమే అనే గొప్ప సంకల్పంతో మీకు ఇచ్చిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.


చైతన్యరథం

# పేదలకు పట్టెడన్నం.. అదే నా రాజకీయం

- వారి కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి
- అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు
- సంక్షేమం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది
- ఎన్టీఆర్ ఆహార భద్రతకు నాంది పలికారు
- గతంలో అన్నదానాన్ని గొడ్డలి పార్టీ అడ్డుకుంది
- వారికి కావాల్సింది విధ్వంసం, నాశనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభం
- గ్రామీణ ప్రాంతాల్లోనూ మరో 62 ప్రారంభం



పల్నాడు/ధరణికోట(చైతన్యరథం): పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించినట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేక పోతే అది వృధా అని వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం ధరణికోటలో కార్మికులతో కలిసి రూరల్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకు ముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడానికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయమని ఎన్టీఆర్ రూ.2లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయల కిలో బియ్యం నుంచి నేటి అన్న క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2024లో అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. ముందుగా పట్టణప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. బుధవారం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్న క్యాంటీన్లు అందుబాటు లోకి వచ్చాయి. ఇప్పటికే పట్టణాల్లో 204, గ్రామాల్లో 65 కలిపి ఈసంఖ్య 269కి పెరిగింది. త్వరలో మరో 5 క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయని స్పష్టం చేశారు.






## అక్షయ పాత్రకు అభినందనలు

"అన్న క్యాంటీన్లకు నిరంతరం ఆహార సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్‌ను అభినందిస్తున్నాను. 25ఏళ్లుగా ఈ ఫౌండేషన్ 500కోట్ల భోజనాలను సరఫరా చేసింది. అన్న క్యాంటీన్లలో రూ.5కే అందిస్తున్న భోజనం పేద వాళ్లు, ఆటోడ్రైవర్లు, ముఠా కార్మికులు, కూలీలకు ఆసరాగా నిలుస్తోంది. పేదవాళ్లకు వచ్చే కొద్దిపాటి డబ్బులతో బయట హోటల్‌లో తినడం ఆర్థికంగా ఎంతభారమో నాకు తెలుసు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో వారి డబ్బు ఆదా అయ్యి ఇతర అవసరాలకు ఉపయోగపడుతుంది. అన్న క్యాంటీన్లలో సరఫరా చేసే భోజనానికి రుచి, శుభ్రత, నాణ్యతకే ప్రథమ ప్రాధాన్యం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలతో మూడు పూటలా ఆకలి తీర్చుకునే అవకాశం కల్పించాం. ఒక్కో అన్న క్యాంటీన్‌లో రోజుకు సగటున 1,013మంది ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీని నిర్వహణ కోసం రూ.26,250ఖర్చు అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. దీని కోసం రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతోంది. ఇప్పుడు కొత్తగా పెట్టిన 62గ్రామీణ అన్న క్యాంటీన్లలో ఆహార సబ్సిడీకి రోజుకు మరో రూ.18లక్షలు, ఏడాదికి రూ.58కోట్లు అవుతుంది. కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43కోట్ల వ్యయం అయింది. గడచిన 21నెలల్లో అన్న క్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ సబ్సిడీ కోసం రూ.243 కోట్ల మేర ఖర్చు చేశామని తెలిపారు.

## పేదల పొట్టగొట్టిన గత పాలకులు

"గత పాలకులు ఆకలి తీర్చే అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీ న్లపైనా దాడులు చేశారు. పేదల కడుపు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వ్యక్తులు,సంస్థలు స్వచ్ఛందంగా అన్నదానం చేస్తుంటే దానిలో మట్టి పోసి దాడులుచేసి అడ్డుకున్నారు. వైసీపీకి కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ వైసీపీ మాత్రం రప్పా రప్పా చేస్తాం..2029లో విధ్వంసంచూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అందుకే ఆ పార్టీ పేరు గొడ్డలి పార్టీగా మార్చు కోవాలి.ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఆ పార్టీకి లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, కలెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.











చైతన్యరథం

# క్రీడాభివృద్ధికి 90 రోజుల కార్యాచరణ



- క్రీడాకారులు, నిపుణుల అభిప్రాయాలను సేకరిస్తాం
- వరల్డ్ క్లాస్ బెస్ట్ మెకానిజం తయారు చేద్దాం
- స్పోర్ట్స్ హబ్‌గా రాయలసీమ హామీకి కట్టుబడి ఉన్నాం
- జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల భేటీలో లోకేష్

తిరుపతి(చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై తిరుపతి స్పోర్ట్స్ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీల మేర యువగళం పాదయాత్ర చేపట్టినపుడు యువత ఆశలు, ఆకాంక్షలు తెలిశాయి. రాయలసీమను స్పోర్ట్స్ హబ్‌గా చేస్తానని ఇచ్చిన హామీ త్వరలో కార్యరూపం దాల్చనుంది. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఏం చేయాలనే విషయమై గతంలో భారత మహిళా క్రికెట్ జట్టుతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి పైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నుంచి వచ్చిన ఉపాధ్యాయుల ప్రతిభను క్రీడారంగ అభివృద్ధికి ఉపయోగించుకుంటామని తెలిపారు.

### చంద్రబాబు హయాంలోనే స్పోర్ట్స్ విలేజ్

చంద్రబాబు హయాంలోనే హైదరాబాద్‌లో స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటైంది. అక్కడ నుంచే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు వచ్చారు. 90 రోజుల యాక్షన్ ప్లాన్‌లో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ బెస్ట్ మెకానిజం తయారుచేద్దామని పిలుపునిచ్చారు. అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళుతున్నామని తెలిపారు. తిరుపతిలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో శాప్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన క్రికెట్ మైదానం చాలా బాగుందని ప్రశంసిస్తూ దీని నిర్వహణకు కార్పొరేట్ కంపెనీల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఎన్నో సమస్యలు ఎదుర్కొని తమ ప్రతిభతో రాణిస్తోన్న జ్యోతి యర్రాజీ, శ్రీచరణి వంటి మహిళా క్రీడాకారిణులకు చేయూత నందిస్తామని తెలిపారు.

### ఫిట్‌నెస్ మెరుగుపరిచే చర్యలు చేపడతాం

రాష్ట్రంలోని బాలలకు ఫిట్‌నెస్ లేకపోవడం క్రీడల్లో వెనుకబాటుకు ప్రధాన కారణంగా గుర్తించాం. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు తల్లిదండ్రుల సహకారం అవసరం. వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థీకృతంగా క్రీడాభివృద్ధికి కృషి చేసాం. విశాఖ, విజయవాడ, తిరుపతి గ్రోత్ కారిడార్ల పరిధిలో క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేస్తున్నామని వెల్లడించా రు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో న్యాయం జరిగేలా పారదర్శ కత పాటిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు అభిప్రాయాలను డాక్యుమెంటేషన్ చేసి 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ భేటీలో అంతర్జాతీయ మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్, షట్లర్ పివి సింధు, అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లీశ్వరి, అథ్లెట్ యర్రాజీ జ్యోతి, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ నమ్మాళ్వార్, ఇల్లూరి అజయ్ కుమార్‌రెడ్డి (బ్లైండ్ క్రికెట్), పంగి కరుణ కుమారి (బ్లైండ్ క్రికెట్), ముసునూరి రోహిత్ లలిత్‌బాబు (చెస్), షేక్ అర్షద్ (పారా సైక్లింగ్), కిల్లాక లలిత (పారా అథ్లెటిక్స్), తమిరి సూర్య చరిష్మ (బ్యాడ్మింటన్), తిరుమూరి గణేష్ మణిరత్నం (ఆర్చరీ), దండు పూజ (బ్యాడ్మింటన్), పి.శివారెడ్డి (ఖోఖో), ఇ.రజని (హాకీ), నవ్య కందేరి (బ్యాడ్మింటన్), కె.ద్వారకనాథ్‌రెడ్డి (బాస్కెట్ బాల్), శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.







### ఒలింపిక్స్‌కు స్పాన్సర్స్ ముఖ్యం



2028 ఒలింపిక్స్ ఆడేందుకు నేను సాధన చేస్తున్నాను. నాలాంటి వారికి స్పాన్సర్స్ ముఖ్యం. ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించాలి. క్రీడాకారులకు ప్రోత్సాహంతో ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది.

- బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ

### శాప్ ఔత్సాహికులను గుర్తించి శిక్షణ ఇవ్వాలి



నేను 2001 నుంచి విశాఖ స్వర్ణభారతి స్టేడియంలో బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించాను. ఒకప్పుడు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శాప్ స్టేడియాలు ఉండేవి. ఇప్పుడు కూడా శాప్ ద్వారా ఔత్సాహికులను గుర్తించి శిక్షణ ఇవ్వాలి.

- బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి దేవరాజ్

### లోకేష్ అండగా నిలుస్తున్నారు



గత రెండేళ్లలో రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధి చెందింది. నాకు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. అథ్లెటిక్స్‌తోపాటు స్విమ్మింగ్, ఇతర మౌలిక సదుపాయాలు మరింతగా అభివృద్ధి చేయాలి.

- ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి

### ఖోఖో క్రీడాకారులకు అకాడమీ ఉండాలి



విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో 421 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఇది ఎంతో మంచి పరిణామం. ఖోఖో క్రీడాకారులకు ప్రత్యేకంగా ఒక అకాడమీ ఉండాలి.

- ప్రముఖ ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి

### తిరుపతి స్పోర్ట్స్ హబ్‌కు స్వామి ఆశీస్సులు



అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు కావడానికి ప్రభు త్వం సహకారం అందిస్తోంది. తిరుపతి స్పోర్ట్స్ హబ్‌కు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి.

- బ్యాడ్మింటన్ క్రీడాకారిణి దండు పూజ

### చంద్రబాబు ప్రోత్సాహం ఇచ్చారు



రియో ఒలింపిక్స్ తర్వాత చంద్రబాబు నాకు ప్రోత్సాహం ఇచ్చారు. టోక్యో, కామన్ వెల్త్ గేమ్స్ ఆడాను. ఇంటర్నేషనల్ లెవల్‌కి వెళ్లాను. విలేజ్‌లో చాలా టాలెంటెడ్ హాకీ ప్లేయర్స్ ఉన్నారు. వారికి ప్రోత్సాహం అందించాలి. న్యూ థింకింగ్, విజన్‌తో క్రీడాభివృద్ధికి కృషిచేస్తున్న మంత్రి లోకేష్‌కు అభినందనలు.

- హాకీ క్రీడాకారిణి రజని

### స్కూల్ స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలి



చిన్నారులకు స్కూలు స్థాయి నుంచే వారికి ఇష్టమైన ఏదో ఒక ఆటలో శిక్షణ ఇస్తే ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తారు. చదువుతో పాటు ఆటలకు కొన్ని పీరియడ్స్‌ను కేటాయించాలి. కూటమి ప్రభుత్వ సహకారంతో వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న బ్యాడ్మింటన్ అకాడమీలో చిన్నపిల్లలకు లాభాపేక్ష లేని పద్ధతిలో శిక్షణ ఇస్తాం.

- ప్రముఖ షట్లర్ పి.వి.సింధు

### వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలి



సమ్మర్ క్యాంప్స్ ఏర్పాటు చేసి పిల్లలు, యువతకు క్రీడలపై అవగాహన కల్పించాలి. మంచి క్రీడా కారులను గుర్తించి స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సాహం అందించాలి. క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి.

- మహిళా క్రికెటర్ మిథాలీరాజ్

### క్రీడాకారులకు సిలబస్ ప్రవేశపెట్టాలి



ఢిల్లీ స్పోర్ట్స్ యూని వర్సిటీలో క్రీడాకారుల కోసం స్పెషల్ కరిక్యులమ్ డిజైన్ చేసినట్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా క్రీడాకారులకు ఇటువంటి సిలబస్ ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలించాలి.

- కరణం మల్లేశ్వరి, ప్రముఖ వెయిట్ లిఫ్టర్

# తిరుపతి, చంద్రగిరిలో అభివృద్ధి పనుల జాతర

**ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్ - ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అకాడమీల ప్రారంభం - క్రీడా వికాస కేంద్రాలకు శంకుస్థాపన**









తిరుపతి(చైతన్యరథం): తిరుపతిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దు తామనే యువగళం హామీ కార్యరూపం దాలుస్తోంది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏడాదిలో రూ.35 కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం తిరుపతి పట్టణం గొల్లవానిగుంటలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అకాడమీలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శాప్, తుడా సహకారంతో రూ.10.10కోట్ల నిధులు వెచ్చించి ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ముందుగా క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పాటు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ అకాడమీలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. క్రీడా ప్రాంగణం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ క్రీడాకారులతో గ్రూప్ ఫొటో దిగారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియంతోపాటు ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్‌ను ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాల్‌రాజ్, ఇతర క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెడ్ ఆడారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో సంభాషించి వారిని ఉత్సాహపరిచారు. క్రీడా ప్రాంగణంలో ప్రణీత్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను క్రికెట్ మైదానం, ఖోఖో, కబడ్డీ, ఖఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ కోర్టులతో పాటు పలు క్రీడా సౌకర్యాల తో అభివృద్ధి చేశారు. ఈ సముదాయం క్రీడా సంస్కృతిని ప్రోత్స హించడంతో పాటు ఈ ప్రాంత భవిష్యత్ క్రీడాకారులను తీర్చి దిద్దడంలో కీలకపాత్ర పోషించనుంది.

## వెయిట్ లిఫ్టింగ్ అకాడమీకి శంకుస్థాపన

అంతకుముందు తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.5.35 కోట్ల వ్యయంతో కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ, 200 మంది క్రీడాకారులకు వసతి సదుపాయం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన జూనియర్ బాక్సింగ్ రింక్ ను ప్రారంభించారు. గూడూరు నియోజకవర్గం కోటలో రూ.2.31 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం, సూళ్లూరుపేటలో రూ.2.70 కోట్ల వ్యయంతో క్రీడా వికాస కేంద్రం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రేణిగుంట ఏపీఎస్టీఆర్ఈఐఎస్ స్కూల్‌లో రూ.80 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రా నికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణ, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శ్రీపతి బాబు, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, సూర్య చరిష్మ తమిరి, దండు పూజ, నవ్య కందేరి, భారత అంధ క్రికెటర్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, అంధ మహిళా క్రికెటర్ పంగి కరుణ కుమారి, పారా అథ్లెట్ రవి రంగలి, పారా సైక్లిస్ట్ షేక్ అర్షద్, పారా అథ్లెట్ కె.లలిత, ఆర్చరీ ప్లేయర్ టి.గణేష్ మణిరత్నం, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం










N.T.R CRICKET PAVILLION








DONATED BY
PRANEETH FOUNDATION








N.T.R CRICKET PAVILLION



చైతన్యరథం

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి
- అదృష్టంగా భావిస్తున్నా
- పార్టీ బలోపేతం కోసం కష్టపడతా
- కార్యకర్తల త్యాగాలే నాకు స్ఫూర్తి
- చంద్రగిరి కార్యకర్తల సమావేశంలో లోకేష్



చంద్రగిరి(చైతన్యరథం): అధిష్టానం నాకు ఇచ్చిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నా..పార్టీ బలోపేతం కోసం శాయ శక్తులా కష్టపడతానని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం రావడానికి కారణమైన కార్యకర్తలంద రికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ప్రత్యర్థు లు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత, ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య, రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94శాతం సీట్లతో ఈరోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం.

## దోషులపై చట్ట పరిధిలో చర్యలు

ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలు ఉంటాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదు. అభంశుభం తెలియని అమర్నాథ్‌గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్ట నబెట్టుకున్నారు. దోషులపై చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. మూడురోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

## చంద్రగిరి టర్నింగ్ పాయింట్.. కార్యకర్తే అధినేత

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాజకీయ జీవితా న్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు. యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈరోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించి శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత.

ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున చంద్రబాబు గారి పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభు త్వంలో క్యాడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలావరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపే తం చేసే బాధ్యత మేం తీసుకుంటామని తెలిపారు.

## క్లస్టర్ ఇన్‌చార్జి, మండల అధ్యక్షుడికి పొలిట్‌బ్యూరోలో చోటు

అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను మై టీడీపీ యాప్ ద్వారా గుర్తించి సము చిత స్థానం కల్పిస్తాం. తాజాగా ప్రకటించిన రాష్ట్ర కమిటీలో ఒక క్లస్టర్ ఇన్‌చార్జి, మండల పార్టీ అధ్యక్షు డిని పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నాం. ఎవరు ఏం చేస్తున్నారో శాస్త్రీయంగా తెలుసుకునేందుకే మై టీడీపీ యాప్ ప్రవేశపెట్టాం. కోటిమంది సభ్యులు గల అతి పెద్ద కుటుంబం తెలుగుదేశం. ఇంత పెద్ద కుటుంబం లో చిన్నచిన్న సమస్యలు సహజం.పార్టీలో సంస్కరణల కోసం ప్రత్యర్థులపై కంటే ఐదు రెట్లు అధికంగా నేను పార్టీలో పోరాడాను. నమ్మిన సిద్ధాంతం కోసం క్యాడర్ కలసి కట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే.

## చెవిలో పువ్వును జగనే నమ్మడం లేదు

చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతి వాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్ర గిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియో జకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటాడు. గత 22నెలల్లో నియోజక వర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ క్యాడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధి - సంక్షేమంలో దూసుకెళుతున్నాం

ఇండియా టుడే కాంక్లేవ్‌లో నేను మళ్లీ గెలుస్తామని చెబితే... పవనన్న ఫోన్ చేసి మూడుసార్లు వరుసగా గెలుస్తామని చెప్పాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా అమరావతికి ప్రధాని మోదీ చట్టబద్ధత కల్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టుకు చేయూత అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు న్నా అభి వృద్ధి, సంక్షేమాలను జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళు తున్నాం. 150 రోజుల్లో డిఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు భర్తీచేస్తాం. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్త లదేనని యువనేత లోకేష్ పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేష్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ముంచెత్తారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు షణ్ముఖరెడ్డి, జోనల్ ఇన్‌చార్జి రాంగోపాల్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.







చైతన్యరథం

# నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రం

## చంద్రగిరిలో ప్రారంభించిన మంత్రి లోకేష్






చంద్రగిరి(చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరిలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందు క్రీడా ప్రాంగాణానికి చేరుకున్న లోకేష్‌కు హాకీ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నారా రామ్మూర్తి నాయుడు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్‌తో కలిసి బ్యాడ్మింటన్ ఆడి సందడి చేశారు. చిన్నారులతో టేబుల్ టెన్నీస్, హాకీ ఆడారు. వారితో కలిసి ఫొటోలు దిగారు. సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం ఆయన పేరిట రూ. 3.17 కోట్లు వెచ్చించి ఈ క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ కేంద్రాన్ని నిర్మించారు.

చంద్రబాబు విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో క్రీడా వికాస కేంద్రాన్ని 2017లో మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని క్రీడా వికాస కేంద్రాన్ని తీర్చిదిద్దారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, క్యారమ్స్, టేబుల్ టెన్నీస్, స్కిప్పింగ్, చెస్, జిమ్, యోగా వంటి క్రీడా సదుపాయాలు, అవుట్ డోర్‌లో వాలీబాల్, కబడ్డీ, కోకో, బాల్ బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు హాకీ క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకుతెచ్చారు. ఈ క్రీడా వికాస కేంద్రం చంద్రగిరి పరిసర ప్రాంతాల క్రీడాకారులకు శిక్షణ, అభివృద్ధికి వేదికగా నిలవనుంది.

ఈ కార్యక్రమంలో ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు శ్రీపతి బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, దండు పూజ, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.


















చైతన్యరథం

# లోకేష్ కృషికి దక్కిన ఫలితం

- ఇంటర్‌లో 12 ఏళ్ల తర్వాత రికార్డ్
- ప్రభుత్వ కళాశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత
- ఫస్టియర్ 77, సెకండియర్ 81 శాతం
- విద్యాశాఖలో సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు



అమరావతి(చైతన్యరథం): విద్యాశాఖ సాధించిన విజయాల కంటే వివాదాలే ఎక్కువ అని పేరుపడింది. విద్యాశాఖ ఎవరుతీసుకున్నా సవాలే అన్నట్లు ఉండేది. కష్టం అంటే ఇష్టంగా భావించి నేర్పు-ఓర్పుతో అధిగమించే చాలెంజ్ కింగ్ నారా లోకేష్ విద్యాశాఖను చేపట్టి ఆ సవాల్‌ను స్వీకరించారు. విద్యావ్యవస్థలో వేళ్లూనుకున్న సమస్యలను పరిష్కరించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రణాళికాబద్ధంగా విద్యావ్యవస్థను గాడిలో పెట్టారు.కష్టానికితగ్గ ప్రతిఫలం ఇంటర్ ఫలితాల రూపంలో కనిపించింది. బుధవారం ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు 12 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. జూనియర్ ఇంటర్ పరీక్షలకు 5,10,307 మంది, సీనియర్ ఇంటర్‌కు 5,05,609 మంది మొత్తం 10,15,916 మంది హాజరయ్యారు. మొదటి సంవత్సరంలో 77% మంది ఉత్తీర్ణత సాధించగా ఇది గత 12ఏళ్లలో అత్యధికం. రెండవ సంవత్సరం 81 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఇది గత 12 ఏళ్లలో రెండవ అత్యుత్తమ ఫలితం. ప్రభుత్వ నిర్వహణలోని విద్యాసంస్థల్లో మొదటి సంవత్సరం 66% ఉత్తీర్ణతతో గత 12ఏళ్లలోనే రికార్డు సృష్టించాయి. రెండవ సంవత్సరం 76% ఉత్తీర్ణతతో గత 12ఏళ్లలో రెండవ ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి.

### సంక్షేమం.. సంస్కరణలు

ఇప్పటివరకూ హైస్కూలు విద్యార్థులకే అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను ఇంటర్ విద్యార్థులకూ అమలు చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద విద్యా ర్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, పోటీ పరీక్షల మెటీరియల్, సైన్స్ ప్రాక్టికల్ రికార్డులు /మాన్యువల్స్‌ను పంపిణీ చేశారు. ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను అర్హులైన జూనియర్ లెక్చరర్లకు పదోన్నతులతో భర్తీ చేశారు. బోధనా సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీతో భర్తీ చేసి బోధనకు అంతరాయం లేకుండా చూశారు.

### ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ

జూనియర్ కాలేజీ విద్యార్థులకు పకడ్బందీగా యూనిట్ టెస్టు లు, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, ప్రీ-ఫైనల్ పరీక్షలను కేంద్రీకృత పద్ధతిలో నిర్వహించారు. పరీక్షా ఫలితాలను డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థుల మార్కుల ఆధారంగా టీచర్ల పనితీరును ప్రతి నెలా సమీక్షించారు. కళాశాల పని వేళలను ఉదయం 9:30 నుంచి 9 గంటలకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు మార్చారు.

### 'సంకల్పం 2026'తో 50 రోజుల విజయ ప్రణాళిక

విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారిని ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో ఇంకా మెరుగు కావాలో గుర్తించి ఆ దిశగా శిక్షణ అందించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి పంపిణీ చేశారు.

### కేర్ టేకర్ వ్యవస్థతో సత్ఫలితాలు

కేర్ టేకర్ వ్యవస్థ ద్వారా ప్రతి జూనియర్ లెక్చరర్ కనీసం 10 మంది విద్యార్థులను దత్తత తీసుకుని వారి హాజరు, ఫలితాల బాధ్యతను స్వీకరించారు. విద్యార్థుల సంక్షేమం చూస్తూనే ఇందులో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపొందించారు. జూనియర్ కాలేజీల్లో ఏడాదికి రెండుసార్లు మెగా పేరెంట్ టీచర్ మీటింగులు నిర్వహించి.. పిల్లల ప్రగతిని వివరించే ప్రోగ్రెస్ కార్డులను అందజే శారు. డిజిటల్ కనెక్టివిటీతో సత్ఫలితాలు సాధించారు. సిలబస్ పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయడానికి క్లాస్ వారీగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కొత్త ప్రశ్నపత్రం విధానం ప్రవేశపెట్టడం వల్ల వారు అన్ని సబ్జెక్టులలో అత్యధిక స్కోరు సాధించడానికి మంచి అవకాశం ఏర్పడింది.

విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ పట్టుదల, కృషితో ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా అధికారులు, నిపుణుల సూచనలు-సలహాలతో రూపొందించిన ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసిన లోకేష్ నిరంతరం పర్యవేక్షించారు. లక్ష్యానికి చేరుకున్నారు. ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించారు.

### పూలే బీసీ గురుకుల విద్యార్థుల సత్తా

ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్ట్ ఇంటర్‌లో 97 శాతం, సెకండ్ ఇంటర్‌లో 94శాతంతో బీసీ బిడ్డలు ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ బైపీసీ, ఎంపీసీలో స్టేట్ మొదటి రెండు ర్యాంకులు, సీఈసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించడం విశేషం.

జూనియర్ ఇంటర్‌లో మూడు ఎంజేపీ గురుకులాలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించగా, సీనియర్ ఇంటర్‌లో ఏడు గురుకులాల వందశాతం మేర ఫలితాలు సాధించాయి. వాటిలో మూడు గురుకులాలు సీనియన్, జూనియర్ ఇంటర్‌లో వందశాతం ఫలితాలు రాబట్టాయి. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండే అన్ని రకాల విద్యా సంస్థల్లో ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్‌లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు 97శాతంతో మొదటి వరుసలో నిలిచారు.సీనియర్ ఇంటర్‌లో 94 శాతంతో రెండో స్థానంలో నిలిచి ఔరా అనిపించుకున్నారు.

### చంద్రబాబు, లోకేష్ లక్ష్యం నెరవేరింది: మంత్రి సవిత

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు సత్తా చాటడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఫస్ట్ ఇంటర్‌లో 97 శాతం, సెకండ్ ఇంటర్‌లో 94 శాతం ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 90 శాతానికి పైగా ఫలితాలు సాధిస్తూ బీసీ బిడ్డలు సీఎం చంద్రబా బు, మంత్రి నారా లోకేష్ లక్ష్యాన్ని నెరవేర్చారని తెలిపారు.

---

# టీమ్-2029 సిద్ధం!

- మండల, క్లస్టర్ స్థాయి నేతలకూ
- పొలిట్‌బ్యూరోలో స్థానంతో సంచలనం
- కమిటీల్లో మహిళలకు పెద్దపీట
- విధేయత, నిబద్ధతకు పట్టం
- బడుగులకు 66శాతం మేర పదవులు
- భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కూర్పు

అమరావతి(చైతన్యరథం): టీమ్ 2029ను టీడీపీ అధినాయ కత్వం సిద్ధం చేసింది. తెలుగుదేశం పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల నియామకంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈసారి గతానికి భిన్నంగా వ్యవహరించారు. కసరత్తును కొత్త పుంతలు తొక్కించారు. భవిష్యత్తులో పార్టీకి అవసరమైన సైన్యాన్ని సిద్ధం చేసుకునే దిశగా చంద్రబాబు కమిటీల నియామకంపై ఎక్సర్‌సైజ్ చేశారు. ముందు నుంచి చెబుతున్న విధంగా విధేయతకు.. పని తీరుకు పెద్దపీట వేశారు. ఓ మండలాధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జికి ఏకంగా పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తే ఏ విధంగా అందలమెక్కిస్తుందనే దానికి చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం నిదర్శనం. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేపట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేశారు. టీడీపీ అధినేత చేపట్టిన కసరత్తులో యువత, మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. కేవలం నియామకాల ప్రకటనగా కాకుండా, భవిష్యత్ రాజకీయ వ్యూహానికి బలమైన పునాది వేసేలా ముఖ్య మంత్రి చంద్రబాబు కసరత్తు చేశారు. స్వయంగా అన్ని సమీకర ణాలను సూక్ష్మంగా విశ్లేషిస్తూ, రోజువారీ కసరత్తుతో ఈ కమిటీ లను రూపొందించారు.

### లోకేష్‌కు బాధ్యతలు.. శ్రేణుల్లో జోష్

తెలుగుదేశం పార్టీకి యువ నాయకత్వాన్ని అందించే అంశంపై ఫోకస్ పెట్టి చంద్రబాబు ఈ కసరత్తు చేశారు. తన పాదయాత్రతో కేడర్, లీడర్లల్లో మంచి జోష్ నింపిన నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించి పాల నలోనూ, పార్టీ వ్యవస్థలోనూ ఆయన పాత్రను మరింత బలపరిచా రు. భవిష్యత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణను వేగవంతం చేసేలా ఈ కూర్పు ఉందనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగు తోంది. లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పజెప్పడంతో పాటు.. కమిటీల్లోనూ యువతకు పెద్దపీట వేశారు. ఓ పక్క యువతకు పెద్దపీట వేస్తూనే మరోవైపు సీనియర్లకు సముచిత స్థానం కల్పించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్‌ను కొనసా గించారు. మొత్తం 26 మందితో పొలిట్‌బ్యూరోను ఏర్పాటు చేశా రు. ముగ్గురు సభ్యులు పొలిట్‌బ్యూరోకు ఎక్స్ అఫిషియో సభ్యులుగా హాజరవుతారు. ఇక 32 మందితో జాతీయ కమిటీ, 189 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు ద్వారా సమగ్రత, సమతుల్యతకు పెద్దపీట వేశారు. సమర్థవంతంగా పనిచేసే మండల, క్లస్టర్ స్థాయి నేతలకు పెద్దపీట వేశారు. గజపతినగరం మండల పార్టీ అధ్యక్షు రాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ గుత్తికొండ ధనుంజయ్‌లను నేరుగా పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవడం ద్వారా వారి పార్టీ కోసం పని చేసిన వారికి, పార్టీ విధేయులుగా ఉన్న వారికి పెద్దపీట వేసినట్టు అయింది.

### బడుగులు, మహిళలు, యువతకే ప్రాధాన్యం

మహిళలకు ఈసారి ఇచ్చిన ప్రాధాన్యత చారిత్రాత్మకమే. రాష్ట్ర కమిటీలో 189 మందిలో 51 మంది మహిళలకు స్థానం కల్పించారు. అలాగే పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ వారి కి ప్రాతినిధ్యం ఇవ్వడం ద్వారా 33 శాతం మహిళా రిజర్వేషన్ల దిశగా ముందస్తు వ్యూహాన్ని సిద్ధం చేసుకునేలా చంద్రబాబు కసరత్తు సాగింది. సామాజిక, ప్రాంతీయ సమతుల్యత విషయం లోనూ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. 2024 ఎన్నికల నుంచి అన్ని రకాలుగా బేరీజు వేసుకుని సోషల్ రీ-ఇంజనీరింగ్ చేస్తూ ఏ విధంగా అయితే టిక్కెట్లు ఇచ్చారో.. ఇప్పుడూ అదేస్థాయిలో కసరత్తు చేశారు. రాష్ట్ర కమిటీలో మొత్తంగా 189 మంది ఉంటే బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ఆ వర్గాలకు చెందిన 122మందికి కమిటీలో చోటు కల్పించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు మెజార్టీ పదవులు కేటాయించ డంలో దామాషా పద్ధతిని చంద్రబాబు అనుసరించారు. కమిటీలో 78 మంది బీసీలకు, 25మంది ఎస్సీలకు, 7 మంది ఎస్టీలకు, 13 మంది మైనార్టీలకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పిం చారు. ఈ లెక్కలను బట్టి బీసీలకు 40 శాతం, ఎస్సీలకు 25 శాతం, ఎస్టీలకు 3.8 శాతం, మైనార్టీలకు 7 శాతం చొప్పు న కమిటీలో స్థానం కల్పించినట్లయింది.

### డీలిమిటేషన్ మార్పులకు అనుగుణంగా కసరత్తు

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను దృష్టిలో పెట్టుకుని కూడా ఈ కమిటీల కూర్పు చేపట్టారు. డీలిమిటేషన్ జరిగితే ప్రస్తుతమున్న 175 సీట్లు... సుమారు 263 అవుతాయి. చాలా మంది యువతకు అవకాశాలు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. అలాగే మహిళ రిజర్వేషన్లు కూడా అమల్లోకి రానున్నాయి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకునే కమిటీల కూర్పు సాగింది.

గత కొంత కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ కేడర్ సమావే శాల్లో ఇవే అంశాలను ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు కమిటీ కూర్పులోనూ దీనికే ప్రాధాన్యత ఇచ్చారు. ఇంకా పదవులు దక్కని వారికి అనుబంధ సంఘాల్లో అవకాశాలు కల్పించనున్న ట్టు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద, ఈ కమిటీల కూర్పు, పార్టీ బలోపేతం, సామాజిక న్యాయం, మహిళా సాధికా రత, యువతకు ప్రోత్సాహంతో పాటు భవిష్యత్ రాజకీయ లక్ష్యాల సాధనకు రూపొందించిన సమగ్ర ప్రణాళికగా ఉందనే భావన వ్యక్తమవుతోంది.


# కోటంరెడ్డి కుమారుడి వివాహ వేడుకకు లోకేష్

నెల్లూరు(చైతన్యరథం): నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు ప్రజయ్ సేనారెడ్డి, డాక్టర్ జాహ్నవిలను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.









# టీడీపీ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల ప్రకటన



- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్
- రాష్ట్ర అధ్యక్షుడిగా మళ్లీ పల్లా శ్రీనివాసరావు
- మండల, క్లస్టర్ స్థాయి నేతలకూ పొలిట్‌బ్యూరోలో స్థానంతో సంచలనం
- కమిటీల్లో మహిళలకు పెద్దపీట
- విధేయత, నిబద్ధతకు పట్టం
- బడుగులకు 66 శాతం మేర పదవులు
- భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కూర్పు
- రాష్ట్ర వ్యాప్తంగా మిన్నంటిన సంబరాలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను బుధవారం ప్రకటించింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేష్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్టానం. పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పిం చింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు జరిగింది. జాతీయ ప్రధాన కార్యదర్శులు–3, జాతీయ ఉపాధ్యక్షులు–18, జాతీయ అధికార ప్రతినిధులు–10 మందిని ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శులు–7, రాష్ట్ర ఉపాధ్యక్షులు–16, రాష్ట్ర అధికార ప్రతినిధులు–14. రాష్ట్ర జోనల్ కో–ఆర్డినేటర్లు–10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు–59, రాష్ట్ర కార్యదర్శులు–77 మందిని ఎంపిక చేసింది. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్‌బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న వారిలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ గుత్తికొండ దనుంజయ్ ఉన్నారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ...50 మంది మహిళలకు చోటు కల్పించారు. పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు జరిగింది. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించారు. అందులో బీసీ–77, ఎస్సీ–25, ఎస్టీ–7, మైనార్టీ–13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు. 2020 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు జరిగింది.

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత

- సామాన్యులకూ పొలిట్‌బ్యూరోలో చోటు
- మరోసారి అధ్యక్ష పదవి అప్పగించినందుకు
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు
- లోకేష్ ఎంపిక టీడీపీ చరిత్రలో సువర్ణ అధ్యాయం
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైనందుకు శుభాకాంక్షలు
- జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు అభినందనలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అమరావతి(చైతన్యరథం): నాపై నమ్మకముంచి రెండోసారి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అట్టడుగు వర్గాలకు, బీసీలకు రాజకీయంగా అండగా నిలబడటం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఒక బీసీ బిడ్డగా నాకు ఈ స్థాయి గుర్తింపు లభించిందంటే అది చంద్రబాబు దూరదృష్టి, బీసీలపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే యువతను ప్రోత్సహిస్తూ తెలుగుదేశం పార్టీని భవిష్యత్ తరాలకు ఒక తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## టీడీపీ చరిత్రలో సువర్ణ అధ్యాయం

తెలుగుదేశం నవశకానికి వారధిగా,కోట్లాది మంది కార్యకర్తల ఆశల ఆశాకిరణంగా ఎదిగిన యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం హర్షణీయం. అసాధారణ పని తీరుతో చెక్కుచెదరని సంకల్పంతో అటు పార్టీ క్షేత్ర స్థాయి యంత్రాంగాన్ని, ఇటు యువతరాన్ని ఏకతాటి పైకి తెచ్చిన లోకేష్ నియామకం.. టీడీపీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు.. అంకితభావంతో కూడిన బాధ్యత అని



నిరూపించిన ఆయన రాబోయేరోజుల్లో పార్టీని మరిన్ని విజయతీరాలకు చేర్చడం ఖాయమని స్పష్టం చేశారు.

## కార్యకర్తలకు అందలం

టీడీపీలో కార్యకర్తే అధినేత. సామాన్య కార్యకర్తకు కూడా జాతీయ, రాష్ట్రస్థాయి బాధ్యతలు ఇచ్చే ఏకైక పార్టీ టీడీపీ అని మరోసారి రుజువైంది. సామాన్య మండల అధ్యక్షురాలిని, క్లస్టర్ ఇంఛార్జ్‌లను పార్టీలో అత్యున్నత కమిటీ అయిన పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం హర్షణీయం. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు. మీ ఎంపిక మీ శ్రమ, నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలపై మీకున్న అను రాగానికి గుర్తింపు. మీ నాయకత్వం ద్వారా ప్రభుత్వ కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీని అన్ని స్థాయిల్లో మరింత బలోపేతం చేస్తూ ప్రజాసేవలో స్ఫూర్తిని కల్గిస్తుందని ఆకాంక్షించారు. మీరు చేపట్టబోయే ఈ కొత్త బాధ్యతల్లో విజయం సాధించాలని పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.



# కఠోర శ్రమ, పోరాట పటిమకు ప్రతిరూపం

ఒక కార్యకర్త కష్టపడితే అత్యున్నత స్థాయిలో కూర్చోవచ్చు అని తెలుగుదేశం పార్టీలో నేడు రుజువైంది. అలా జరగడం వెనక ఎన్నో పోరాటాలు, త్యాగాలు ఉన్నాయి. పట్టువదలని విక్రమార్కుడిలా ఆ పోరాటాన్ని ముందుకు నడిపించి పార్టీలో నాయకులను ఒప్పించి, మెప్పించి సాధ్యమయ్యేలా చేశారు యువ నేత నారా లోకేష్. పార్టీలో కొత్త రక్తాన్ని తీసుకుని వచ్చి యువతని ప్రోత్సహిస్తూ తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపారు. ఈ విప్లవాత్మక సంస్కరణల వెనుక ఒక వ్యక్తి ఆలోచన, కఠోర శ్రమ దాగి ఉన్నాయి. ఆ యువశక్తి పేరే నారా లోకేష్. ఈ రోజు ఆయన అధిరోహించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఒక్క రోజులో వచ్చింది కాదు. ఎన్నో ఏళ్ల ఆయన కృషికి, శ్రమకు దక్కిన ఫలితం ఇది. రాజకీయ నాయకుల వారసులు పార్టీలోకి వస్తే పదవులు వాళ్లని వెతుక్కుంటూ వస్తాయని అనుకుంటారు. కానీ లోకేష్ గారి విషయంలో మాత్రం అలా జరగలేదు. ఆయన రాజకీయాల్లోకి రావాలని అనుకున్నప్పుడు పార్టీలో వెనుక నుంచి తన సేవలను అందించారు. ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ మేనిఫెస్టోలో పథకాలకు సూచనలు చేస్తూ ఎన్నికల సమయంలో పార్టీ బ్యాక్ ఆఫీస్‌కి కావలసిన సహకారాన్ని అందించారు.

## పోరాట పటిమతోనే ఉన్నత శిఖరాలకు...

యువ నేత నారా లోకేష్ పట్టుదల, పోరాట పటిమ చూసి తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆయన్ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఆనాటి నుంచీ పార్టీలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మొదటిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీకీ ఇలాంటి వ్యవస్థ లేదు. అలాంటిది కార్యకర్తల కోసం ప్రత్యేక వ్యవస్థ సృష్టించి కార్యకర్తలకు అండగా నిలబడుతూ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారు. అలానే కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ సిస్టమ్ తీసుకొచ్చారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీకీ లేని విధంగా కార్యకర్తలకు భీమాను తెలుగుదేశం పార్టీ తీసుకువ చ్చిందంటే ఆ ఆలోచన వెనుక ఉన్న వ్యక్తే నారా లోకేష్. ఇలా పార్టీలో బాధ్యతలు చేపట్టిన వెంటనే సరికొత్త ఆలోచనలతో కార్యకర్తలకు అండగా నిలబడుతూ వాళ్ల మనసు గెలిచారు యువ నేత నారా లోకేష్. ఆ తర్వాత ఆయన పట్టుదల, చేసిన సేవలను చూసి ప్రభుత్వంలో మంత్రిగా తీసుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. అలా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న ఐటీ, పంచాయతీరాజ్ శాఖలకు దేశంలోనే నెంబర్ వన్‌గా అవార్డులను అందుకున్నారు. విమర్శకులకు తన పని తనంతో సమాధానం చెప్పారు.

## కార్యకర్తలకు నేనున్నానని భరోసా

వివిధ కారణాలతో 2019 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత పార్టీలో కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చి అండగా నిలబడ్డారు. 2019-24 మధ్యలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఆనాటి అధికారపక్షం పెట్టిన అక్రమ కేసుల నుంచి నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటూ వాళ్లకి ధైర్యాన్ని ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలందరి పక్షాన నిలబడి ప్రజాబలంతో యువగళం పాదయాత్ర చేస్తూ కార్యకర్తలకు, ప్రజలకు భరోసానిస్తూ ఆనాటి అధికారపక్షంలో ఉన్న రౌడీమూకలు, గుండాలు దాడులకు తెగ బడుతున్నప్పటికీ ఎక్కడా వెనకడుగు వేయకుండా రాజీలేని పోరాటం చేసి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారు యువ నేత నారా లోకేష్. నేను 30 ఏళ్లు అధికారంలో ఉంటాను అని విర్రవీగిన ఆనాటి వైసీపీ సైకోలకు ప్రతిపక్ష స్థానం కూడా రాకుండా 11 సీట్లకు కూర్చోబెట్టి తిరుగులేని చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలందరికీ అందుబాటులో ఉంటూ వాళ్లని పైకి తీసుకువస్తూ అండగా నిలబడుతున్నారు. అలాగే ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ఉండగా ఉంటున్నారు. ఇలా నిరంతరం ప్రజలు, కార్యకర్తలకు అండగా నిలబడుతున్నారు యువ కెరటం నారా లోకేష్.

## స్ఫూర్తివంతమైన రాజకీయ ప్రయాణం

లోకేష్ అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితం నేటి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి. లోకేష్ నేటి యువతరానికి ఓ స్ఫూర్తి. రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి ఆయన జీవితం ఒక మార్గదర్శకం. ఎందుకంటే కష్టాల కడలిలో ఉన్న పార్టీని ఉక్కు ధైర్యంతో ముందుకు నడిపించారు. ప్రత్యర్థి కంచుకోటలో పోటీ చేసి గెలిచి తెలుగుదేశం పార్టీని కంచుకోటగా మార్చారు. పార్టీలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి దేశంలోని ఏ ఇతర రాజకీయ పార్టీలకు సాధ్యం కాని విధంగా కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం ఇచ్చారు. సాధారణ కార్యకర్త కూడా అధినాయకుడితో మాట్లాడే విధంగా... వాళ్ల పనితనం అధినాయకుడుకి తెలిసేలా మార్పులు తీసుకొచ్చారు. వారసుడిగా కాదు, కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి నేడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు యువ నేత నారా లోకేష్. నేటి తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. లోకేష్ నాయకత్వంలో రానున్న రోజుల్లో పార్టీ తిరుగులేని శక్తిగా, దేదీప్యమానంగా వెలగాలని, మాలాంటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మనందరి యువ నేత నారా లోకేషన్నకి హృదయపూర్వక శుభాకాంక్షలు.



**దుత్తలూరు శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు

# భారత రాజకీయాల్లో నవశకం

# మహిళా బిల్లు

భారత ప్రజాస్వామ్య చరిత్రలో దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీశక్తి వందన్ అధినియం' ఒక చారిత్రాత్మక మలుపు. ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాదు... అబలలు సబలలుగా మారి, దేశ విధాన నిర్ణయాల్లో భాగస్వాములయ్యే ఒక సరికొత్త నవశకానికి నాంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. అయితే జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళల ప్రాతినిధ్యం చట్టసభల్లో మాత్రం దశాబ్దాలుగా నామమాత్రంగానే ఉండిపోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రయాణం ఒక సుదీర్ఘ పోరాటం. దాదాపు 27ఏళ్ల నిరీక్షణ తర్వాత ఇది చట్టంగా మారనున్నది. ఈ అసమానతను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మహిళా రిజర్వేషన్ బిల్లు భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చగలదు. రాజకీయ సాధికారతకు బాటలు వేస్తున్న ఈ బిల్లు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత పరిపుష్టం చేసే ఒక విప్లవాత్మక అడుగు. పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందనున్న మహిళా బిల్లు, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పిస్తూ వారి గళానికి బలాన్ని ఇవ్వనున్నది.

## ఎన్టీఆర్ బీజం.. సీబీఎన్ ఆచరణ

'ఎక్కడ మహిళలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు' అన్న సూక్తిని అక్షరాలా అమలుచేసిన పార్టీ తెలుగుదేశం. ఆనాడు ఎన్టీఆర్ గారు అడగడుగునా మహిళలకు ఆత్మగౌరవాన్ని పంచితే ఈనాడు చంద్రబాబు ఆధునిక సాంకేతికతను, ఆర్థిక వనరులను జోడించి మహిళలను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'మహిళా శక్తి వందన్ అధినియం' భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక నూతన అధ్యాయం. కేంద్రంలో వున్న ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్ఫూర్తినిచ్చిన ఎన్నో విప్లవాత్మక మార్పులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల క్రితమే మొదలయ్యాయి. నేడు పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందుతున్న తరుణంలో తెలుగు నేలపై మహిళల కోసం జరిగిన ఎన్నో విప్లవాత్మక మార్పులు దేశానికే దిశానిర్దేశం చేస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతున్న ఈ చారిత్రక సందర్భంలో తెలుగు నాట మహిళా సాధికారతకు ఆద్యులైన ఎన్టీఆర్ ఆశయం, చంద్రబాబు ఆచరణ అద్భుతం అని చెప్పాలి.

## మహిళా సాధికారతకు ఆనాడే పునాది

మహిళ కేవలం ఇంటికే పరిమితం కాకూడదని, ఆర్థికంగా స్వతంత్రురాలైనప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందని నమ్మిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు రాష్ట్రాల్లో మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఇంత చైతన్యవంతంగా ఉండటానికి ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మహిళలకు ఒక్క ఆస్తి చట్టమే కాదు అనేక పథకాలను ప్రకటించి మహిళల పక్షపాతిగా నిలిచారు. ఎన్టీఆర్ కేవలం మాటలతో సరిపెట్టకుండా చేతల్లో మహిళా సాధికారతను చూపించారు. ఆస్తిలో హక్కు-ఆదర్శప్రాయమైన నిర్ణయం. ఆయన నివాసం కోసం ఇళ్లు నిర్మించి వాటిని కేవలం తన పేరో, లేదా కుమారుల పేరో కాకుండా, తన కోడళ్ల పేరున పెట్టడం ఆయన ఆదర్శానికి నిదర్శనం. ఆడబిడ్డలకు, కోడళ్లకు ఇచ్చే గౌరవం ఇంటి నుంచే మొదలవ్వాలని ఆయన నమ్మేవారు. సమాజంలో సగ భాగమైన మహిళలు గౌరవించబడినప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఎన్టీఆర్ ఆలోచన. దేశం మొత్తం మహిళా హక్కుల గురించి చర్చించక ముందే 1986లో హిందూ వారసత్వ చట్టానికి సవరణ చేసి కుమారులు గడించిన ఆస్తిలో కుమార్తెలకు సమాన వాటా కల్పించిన ఘనత ఎన్టీఆర్‌ది. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేసి కుటుంబ సంక్షేమానికి భద్రత కల్పించారు. నేటికీ తెలుగు రాష్ట్రాల్లో మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఇంత చైతన్యవంతంగా ఉండటానికి ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం.

దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు ఎన్టీఆర్. మహిళల ఉన్నత విద్యాభ్యాసం కోసం తిరుపతిలో ప్రత్యేకంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి విద్యా రంగంలో విప్లవం తెచ్చారు. రాజకీయాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగాలని భావించి స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు మొట్టమొదటిసారిగా 9 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని శాసనకర్తలుగా మార్చిన దార్శనికత ఎన్టీఆర్‌ది. మహిళా సంక్షేమానికి ఎన్టీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రాత్మకంగా నిలిచాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ మహిళలకు రిజర్వేషన్ కల్పించడంతో పాటు చేయదగిన ప్రభుత్వ ఉద్యోగాల్లో 30% వారికే కేటాయించారు. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థినులకు 33% రిజర్వేషన్ కల్పించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన మహిళలకు తెలుగుబాల మహిళా ప్రగతి ప్రాంగణాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు.

## బిల్లు వెనుక చంద్రబాబు నిరంతర కృషి

నాటి ఎన్టీఆర్ హయాం నుంచి నేటి చంద్రబాబు వరకు మహిళాభివృద్ధి కోసం నిరంతరం చేసిన కృషి ఫలితమే నేడు జాతీయ స్థాయిలో మహిళా రిజర్వేషన్ బిల్లు రూపం దాల్చడం గర్వకారణం. మహిళ నేతృత్వంలోని అభివృద్ధిని సాకారం చేసే ఈ చారిత్రక చట్టం ద్వారా దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుంది. మహిళల ఆత్మగౌరవాన్ని చట్టబద్ధం చేసింది మహా నేత ఎన్టీఆర్ కాగా తర్వాత మహిళల ఆర్థిక స్వావలంబనకు దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబు. ఈ ఇద్దరి ఆలోచనలు, కార్యాచరణలు ఈరోజు మహిళా సాధికారతకు మూలస్తంభాలుగా నిలిచాయి. ఎన్టీఆర్ కల్పించిన చట్టబద్ధమైన హక్కులకు ఆర్థిక బలాన్ని



జోడించిన వ్యక్తి చంద్రబాబు. మహిళలను ఓటు బ్యాంకుగా కాకుండా ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడం ఆయన లక్ష్యం. గడపదాటని మహిళలను సంఘటితం చేసి పొదుపు మంత్రం నేర్పి ప్రపంచంలోనే అతిపెద్ద స్వయం సహాయక బృందాల వ్యవస్థగా 'డ్వాక్రా'ను తీర్చిదిద్ది, ప్రతి మహిళను ఒక ఎంట్రప్రెన్యూర్‌గా మార్చిన వ్యక్తి చంద్రబాబు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి లక్షలాది మంది మహిళలను సర్పంచులుగా, జడ్పీటీసీలుగా తీర్చిదిద్ది వారికి రాజకీయ ఓనమాలు నేర్పారు. బాలికల జననంపై రూ.5వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్, దేశంలోనే తొలి మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు, మహిళల అక్షరాస్యత 25.27% నుంచి గణనీయంగా పెరిగేలా చర్యలు, మహిళా కమిషన్ ఏర్పాటు, దేశంలోనే తొలి మహిళా స్పీకర్ నియామకం, దేశంలోనే మొదటిసారిగా మహిళా పార్లమెంటు సదస్సు నిర్వహణ, 93 లక్షల మహిళలకు పసుపు-కుంకుమ పథకం, తన తల్లి కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ పడుతున్న ఇబ్బందులను చూసిన చంద్రబాబు పొగచూరిన ఒంటిళ్ల నుంచి ఆడబిడ్డలకు విముక్తి కలిగించడానికి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడారు. దీపం-1 పథకం కింద 43 లక్షల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వగా దీపం-2 కింద 1.5 కోట్లకు పైగా ఇచ్చారు. (ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్, స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్ 1,20,000 మంది మహిళలు ప్రజా ప్రతినిధులు. 15 లక్షల మంది విద్యార్థినులకు ఉచిత సైకిళ్లు. అన్న అమృతహస్తంలో 10 లక్షల మహిళలకు పోషకాహారం. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా 11 లక్షల మహిళలకు లబ్ధి. 2.5 లక్షల మందికి పెళ్లి కానుక, మహిళలకు కండక్టర్లు (5,000+), పోలీసులు (15,000+) మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు, భూమి కొనుగోలు, కుట్టుమిషన్లు, ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి): రోజుకు 15-25 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం. ఒంటరి మహిళలకు, వితంతువులకు ఇచ్చే పెన్షన్లను భారీగా పెంచి వారికి అండగా నిలిచారు. 'చంద్రన్న పెళ్లి కానుక'తో పేదింటి ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించారు.

## మోదీజీ చొరవతోనే బిల్లుకు కార్యరూపం

మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన దాదాపు 27 ఏళ్ల పాటు వాయిదా పడుతోంది. దేవెగౌడ ప్రభుత్వం 1996లో మొదటిసారిగా 81వ రాజ్యాంగ సవరణ బిల్లుకు ఏకాభిప్రాయం లేక వీగిపోయింది. తర్వాత 1998-1999-2002-2003లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ విపక్షాల అభ్యంతరాలతో బిల్లు ఆమోదం పొందలేదు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో 2010లో రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందింది. అయితే లోక్‌సభలో పెండింగ్‌లో పడి 2014లో లోక్‌సభ రద్దు కావడంతో ఆ బిల్లు కూడా రద్దయింది. తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సెప్టెంబరు 2023లో కొత్త పార్లమెంట్ భవనంలో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. సెప్టెంబరు 20, 2023న లోక్‌సభలో, సెప్టెంబరు 21న రాజ్యసభలో బిల్లు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ 33 శాతం రిజర్వేషన్ల బిల్లును 16-4-2026 లోక్‌సభలో ఆమోదించి 2029 సాధారణ ఎన్నికల నాటికి అమలు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కూడా నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా బిల్లు అమలుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలకు, ఎంపీలకు లేఖ రాశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ఈ సవరణలకు పార్టీలన్నీ రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదు, దేశాభివృద్ధిలో అది ఒక భాగమని ఆయన తెలిపారు. ఏది ఏమైనా దశాబ్దాలుగా పెండింగులో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, భారతీయ మహిళల రాజకీయ సాధికారతకు బాటలు వేసినందుకు ప్రధాని మోదీజీకి హృదయపూర్వక అభినందనలు. దేశాభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించి మీరు తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది. మహిళా బిల్లు ఆమోదంతో భారతదేశం ప్రపంచ వేదికపై ఒక ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుంది.

తొండపు దశరథ జనార్ధన్
టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు



చైతన్యరథం

# టీడీపీ పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల ప్రకటన

## తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 1 | నారా చంద్రబాబు నాయుడు | కుప్పం |
| 2 | కింజరాపు అచ్చెన్నాయుడు | టెక్కలి |
| 3 | గుమ్మడి సంధ్యా రాణి | సాలూరు (ఎస్టీ) |
| 4 | శ్రీదేవి గంట్యాడ | గజపతినగరం |
| 5 | వంగలపూడి అనిత | పాయకరావుపేట (ఎస్సీ) |
| 6 | యనమల రామకృష్ణుడు | తుని |
| 7 | గోరంట్ల బుచ్చయ్య చౌదరి | రాజమండ్రి రూరల్ |
| 8 | జ్యోతుల వెంకటప్పారావు (నెహ్రూ) | జగ్గంపేట |
| 9 | పితాని సత్యనారాయణ | ఆచంట |
| 10 | నిమ్మల రామానాయుడు | పాలకొల్లు |
| 11 | మహమ్మద్ షరీఫ్ | నర్సాపురం |
| 12 | మంతెన రామరాజు | ఉండి |
| 13 | కొల్లు రవీంద్ర | మచిలీపట్నం |
| 14 | వర్ల రామయ్య | విజయవాడ పశ్చిమ |
| 15 | శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) | జగ్గయ్యపేట |
| 16 | గుత్తికొండ ధనుంజయ్ | మంగళగిరి |
| 17 | నందమూరి బాలకృష్ణ | హిందూపురం |
| 18 | నక్కా ఆనంద్ బాబు | వేమూరు (ఎస్సీ) |
| 19 | అనగాని సత్య ప్రసాద్ | రేపల్లె |
| 20 | పిడుగురాళ్ల మాధవి | గుంటూరు పశ్చిమ |
| 21 | దగ్గుమళ్ల ప్రసాద్ రావు | పర్చూరు |
| 22 | వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి | కోవూరు |
| 23 | బి.సి. జనార్దన్ రెడ్డి | బనగానపల్లె |
| 24 | కాలవ శ్రీనివాసులు | రాయదుర్గం |
| 25 | అరవింద్ కుమార్ గౌడ్ | నాంపల్లి |
| 26 | బక్కిన నరసింహులు | షాదనగర్ |

## పొలిట్ బ్యూరో ఎక్స్ అఫిషియో మెంబర్లు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 27 | నారా లోకేష్ | మంగళగిరి |
| 28 | పల్లా శ్రీనివాసరావు | గాజువాక |
| 29 | లావు శ్రీకృష్ణ దేవరాయలు | నరసరావుపేట |

## నేషనల్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 30 | నారా లోకేష్ | మంగళగిరి |

## జాతీయ పార్టీ కోశాధికారి

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 31 | కొనకళ్ల నారాయణ | మచిలీపట్నం |

## జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 32 | దువ్వారపు రామారావు | విశాఖపట్నం ఉత్తర |
| 33 | మహమ్మద్ నజీర్ | విశాఖపట్నం ఉత్తర |
| 34 | రెడ్డి సుబ్రహ్మణ్యం | కొత్తపేట |
| 35 | పీతల సుజాత | భీమవరం |
| 36 | ముళ్లపూడి బాపిరాజు | గోపాలపురం (ఎస్సీ) |
| 37 | ఎం. వెంకటేశ్వరరావు | నూజివీడు |
| 38 | కంభంపాటి రామ్మోహన్ రావు | గన్నవరం |
| 39 | బురగడ్డ వేదవ్యాస్ | పెడన |
| 40 | కన్నా లక్ష్మీనారాయణ | సత్తెనపల్లి |
| 41 | వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ | పెనమలూరు |
| 42 | బుద్ధా వెంకన్న | విజయవాడ పశ్చిమ |
| 43 | టి.డి. జనార్దన్ రావు | జగ్గయ్యపేట |
| 44 | నూకసాని బాలాజీ | కొండేపి (ఎస్సీ) |
| 45 | బొల్లినేని రామారావు | ఉదయగిరి |
| 46 | బాలిశెట్టి హరి ప్రసాద్ | కడప |
| 47 | సానా సతీష్ | కాకినాడ రూరల్ |
| 48 | బి. రాంగోపాల్ రెడ్డి | పులివెందుల |
| 49 | మాధవ నాయుడు | అండమాన్ |

## జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 50 | కింజరాపు రామ్మోహన్ నాయుడు | టెక్కలి |
| 51 | బైరెడ్డి శబరి | నందికొట్కూరు (ఎస్సీ) |
| 52 | రాజేష్ కిలారు | విజయవాడ తూర్పు |

## జాతీయ పార్టీ అధికార ప్రతినిధులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 53 | కలిశెట్టి అప్పలనాయుడు | ఎచ్చెర్ల |
| 54 | తెన్నేటి కృష్ణ ప్రసాద్ | బాపట్ల (ఎస్సీ) |
| 55 | కొమ్మారెడ్డి పట్టాభిరామ్ | విజయవాడ తూర్పు |
| 56 | ఆనం వెంకట రమణారెడ్డి | నెల్లూరు రూరల్ |
| 57 | సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి | సర్వేపల్లి |
| 58 | గుణపాటి దీపక్ రెడ్డి | రాయదుర్గం |
| 59 | బి.కె. పార్థసారథి | పెనుకొండ |
| 60 | ఎన్. విజయ్ కుమార్ | తిరుపతి |
| 61 | టి. జ్యోత్స్నా | అంబర్పేట |
| 62 | నన్నూరి నర్సిరెడ్డి | ఉప్పల్ |

## రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 63 | పల్లా శ్రీనివాసరావు | గాజువాక |

## రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 64 | తమ్మినేని సుజాత | ఆముదాలవలస |
| 65 | కిమిడి కళా వెంకటరావు | చీపురుపల్లి |
| 66 | ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ | పిఠాపురం |
| 67 | వనమాడి వెంకటేశ్వరరావు | కాకినాడ సిటీ |
| 68 | పంచుమర్తి అనూరాధ | పెనమలూరు |
| 69 | బోండా ఉమామహేశ్వరరావు | విజయవాడ సెంట్రల్ |
| 70 | కొమ్మాలపాటి శ్రీధర్ | పెదకూరపాడు |
| 71 | తెనాలి శ్రవణ్ కుమార్ | తాడికొండ (ఎస్సీ) |
| 72 | భాష్యం రామకృష్ణ | గుంటూరు పశ్చిమ |
| 73 | కలపటపు బుచ్చి రాంప్రసాద్ | గుంటూరు పశ్చిమ |
| 74 | వి.ఆర్. శ్రీలక్ష్మి | గుంటూరు పశ్చిమ |
| 75 | షేక్ అబ్దుల్ అజీజ్ | నెల్లూరు రూరల్ |
| 76 | డాక్టర్ సంజీవ్ కుమార్ | కర్నూలు |
| 77 | ఆకేపోగు ప్రభాకర్ | కోడుమూరు (ఎస్సీ) |
| 78 | జి. తిప్పేస్వామి | మడకశిర (ఎస్సీ) |
| 79 | జి. నరసింహ యాదవ్ | తిరుపతి |

## రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 80 | గౌతు శిరీష | పలాస |
| 81 | చింతకాయల విజయ్ | నర్సీపట్నం |
| 82 | పర్చూరి అశోక్ బాబు | విజయవాడ తూర్పు |
| 83 | దేవినేని ఉమామహేశ్వరరావు | మైలవరం |
| 84 | పాశం సునీల్ కుమార్ | గూడూరు (ఎస్సీ) |
| 85 | వి.ఎస్. ముఖీయార్ | ప్రొద్దుటూరు |
| 86 | ఎన్. అమరనాథ్ రెడ్డి | పలమనేరు |

## రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 87 | కూన రవికుమార్ | ఆముదాలవలస |
| 88 | కావలి గ్రీష్మ | రాజాం (ఎస్సీ) |
| 89 | చల్లారపు రామ్మోహన్ నాయుడు | విశాఖపట్నం పశ్చిమ |

చైతన్యరథం

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 90 | సుంకర పావని | కాకినాడ సిటీ |
| 91 | గొల్లపల్లి అమూల్య | రాజోలు (ఎస్సీ) |
| 92 | దాసరి శ్యామ్ చంద్ర శేషు | చింతలపూడి (ఎస్సీ) |
| 93 | దూండి రాకేష్ | విజయవాడ పశ్చిమ |
| 94 | ఎం.ఎస్. బేగ్ | విజయవాడ పశ్చిమ |
| 95 | వసంత కృష్ణ ప్రసాద్ | మైలవరం |
| 96 | ఉండవల్లి శ్రీదేవి | తాడికొండ (ఎస్సీ) |
| 97 | రమ్య పర్చూరి | తెనాలి |
| 98 | కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి | నెల్లూరు రూరల్ |
| 99 | బి.వి. జయనాగేశ్వర రెడ్డి | ఎమ్మిగనూరు |
| 100 | మద్దిపట్ల సూర్యప్రకాష్ | పీలేరు |
| 101 | రాజేష్ అప్పసాని | వేమూరు |

## తెలుగుదేశం పార్టీ నాలెడ్జ్ కమిటి

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 102 | గురజాల మాల్యాద్రి | తిరుపతి |

## తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్ డి విభాగం

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 103 | వేపాడ చిరంజీవి | చోడవరం |

## మీడియా కమిటీ

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 104 | దారపునేని నరేంద్ర | గుంటూరు-తూర్పు |
| 105 | బి.వి.రాముడు | అనంతపూర్-అర్బన్ |

## జోనల్ కో-ఆర్డినేటర్లు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 106 | బెందాలం అశోక్ | ఇచ్ఛాపురం |
| 107 | సుజయ కృష్ణ రంగారావు | బొబ్బిలి |
| 108 | మంతెన వెంకట సత్యనారాయణ రాజు | ఉండి |
| 109 | అరిమిల్లి రాధాకృష్ణ | తణుకు |
| 110 | మద్దిపాటి వెంకట రాజు | గోపాలపురం (ఎస్సీ) |
| 111 | ప్రత్తిపాటి పుల్లారావు | చిలకలూరిపేట |
| 112 | దామచర్ల సత్య | కొండేపి (ఎస్సీ) |
| 113 | పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి | కోవూరు |
| 114 | రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి | కడప |
| 115 | బి.టి. నాయుడు | ఆదోని |

## రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 116 | వజ్జ బాబూరావు | పలాస |
| 117 | బగ్గు అర్చన | నరసన్నపేట |
| 118 | కోళ్ల అప్పలనాయుడు | రాజాం (ఎస్సీ) |
| 119 | వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ | కురుపాం (ఎస్టీ) |
| 120 | కిమిడి రామ్ మల్లిక్ నాయుడు | చీపురుపల్లి |
| 121 | కరణం శివరామకృష్ణ | గజపతినగరం |
| 122 | కొరాడ రాజబాబు | భీమిలి |
| 123 | ఎం.వి. ప్రణవ్ గోపాల్ | విశాఖపట్నం తూర్పు |
| 124 | దానయ్య వాసుపల్లి | విశాఖపట్నం దక్షిణ |
| 125 | పుచ్చా విజయ్ కుమార్ | గాజువాక |
| 126 | కిడారి శ్రవణ్ కుమార్ | అరకు వ్యాలీ (ఎస్టీ) |
| 127 | బుద్ధా నాగ జగదీశ్వరరావు | అనకాపల్లి |
| 128 | కటకంశెట్టి ప్రభాకర్ (బాబి) | కాకినాడ రూరల్ |
| 129 | పిల్లి అనంతలక్ష్మి | కాకినాడ రూరల్ |
| 130 | వి.ఐ.సూర్యనారాయణ రాజు (రాజా సూరిబాబు రాజు) | పెద్దాపురం |
| 131 | మోకా ఆనంద్ సాగర్ | ముమ్మిడివరం |
| 132 | చెరుకూరి సాయిరామ్ | అమలాపురం (ఎస్సీ) |
| 133 | మెట్ల వెంకట రమణబాబు | అమలాపురం (ఎస్సీ) |
| 134 | పెచ్చేట్టి విజయలక్ష్మి | అమలాపురం (ఎస్సీ) |
| 135 | ఎర్రా వేణుగోపాల్ రాయుడు | రాజమండ్రి సిటీ |
| 136 | వంతల రాజేశ్వరి | రంపచోడవరం (ఎస్టీ) |
| 137 | అంగర రామ్మోహన్ రావు | పాలకొల్లు |
| 138 | కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ | నర్సాపురం |
| 139 | గోరెల శ్రీధర్ | తాడేపల్లిగూడెం |
| 140 | ముమ్మిడి వీరవెంకట సత్యనారాయణ | గోపాలపురం (ఎస్సీ) |
| 141 | బొమ్మాజీ అనిల్ | చింతలపూడి (ఎస్సీ) |
| 142 | శావల దేవదత్ | తిరువూరు (ఎస్సీ) |
| 143 | శిష్టా లోహిత్ | గుడివాడ |
| 144 | వీరమల్లు నరసింహారావు | కైకలూరు |
| 145 | నాగుల్ మీరా | విజయవాడ పశ్చిమ |
| 146 | దాసరి ఉదయశ్రీ యాదవ్ | విజయవాడ సెంట్రల్ |
| 147 | పాతర్ల రమేష్ | తెనాలి |
| 148 | కనపర్తి శ్రీనివాస్ | గుంటూరు పశ్చిమ |
| 149 | కోవెలమూడి రవీంద్ర (నాని) | గుంటూరు పశ్చిమ |
| 150 | తాడిశెట్టి మురళి | గుంటూరు పశ్చిమ |
| 151 | శివ నాగ మల్లేశ్వరరావు మన్నెం | సత్తెనపల్లి |
| 152 | కంచర్ల శ్రీకాంత్ | కందుకూరు |
| 153 | మలిశెట్టి వెంకటేశ్వర్లు | కావలి |
| 154 | ఏడుకొండలు | నెల్లూరు సిటీ |
| 155 | జెన్ని రమణయ్య | నెల్లూరు రూరల్ |
| 156 | పనబాక భూలక్ష్మి | నెల్లూరు రూరల్ |
| 157 | బిల్లు చెంచు రామయ్య | గూడూరు (ఎస్సీ) |
| 158 | గంజం రాఘవేంద్ర | ఉదయగిరి |
| 159 | యనమల సుధాకర్ | బద్వేల్ (ఎస్సీ) |
| 160 | ఎస్. గోవర్ధన్ రెడ్డి | కడప |
| 161 | మాండ్ర శివానంద రెడ్డి | నందికొట్కూరు (ఎస్సీ) |
| 162 | తుగ్గలి నాగేంద్ర | పత్తికొండ |
| 163 | పి. తిక్కా రెడ్డి | మంత్రాలయం |
| 164 | మాన్వి దేవేంద్రప్ప | ఆదోని |
| 165 | డాక్టర్ పత్తి హిమబిందు | గుంతకల్లు |
| 166 | దేవళ్ళ మురళి | అనంతపురం అర్బన్ |
| 167 | కొండవీటి భావన | అనంతపురం అర్బన్ |
| 168 | బాదముద్దాల రంగయ్య | రాప్తాడు |
| 169 | సామకోట ఆదినారాయణ | పుట్టపర్తి |
| 170 | పరిటాల శ్రీరామ్ | ధర్మవరం |
| 171 | పర్వీన్ భాను | కదిరి |
| 172 | గిరిజాశ్రీ (పర్వీన్ తాజ్) | తంబళ్లపల్లె |
| 173 | ఎ. రవి నాయుడు | తిరుపతి |
| 174 | భీమనేని చిట్టిబాబు | గంగాధర నెల్లూరు (ఎస్సీ) |

## రాష్ట్ర పార్టీ కార్యదర్శులు

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 175 | పాగిరి బుచ్చిబాబు | పాతపట్నం |
| 176 | మాదారపు వెంకటేష్ | శ్రీకాకుళం |
| 177 | బిడ్డిక పద్మావతి | కురుపాం (ఎస్సీ) |
| 178 | సురేష్ బొంగు | కురుపాం (ఎస్సీ) |
| 179 | సువ్వాడ వనజాక్షి | నెల్లిమర్ల |
| 180 | కర్రోతు వెంకట నర్సింగరావు | విజయనగరం |
| 181 | శ్రీనివాస్ దాసరి | బీమిలి |
| 182 | వానపల్లి గాయత్రి ఫణి కుమారి | విశాఖపట్నం దక్షిణ |
| 183 | ఈటలపాక సుజాత | విశాఖపట్నం ఉత్తర |
| 184 | సర్వసిద్ధి అనంత లక్ష్మి | గాజువాక |
| 185 | కొట్టగుళ్లి సుబ్బారావు | పాడేరు (ఎస్టీ) |
| 186 | ఎం.వి.వి. ప్రసాద్ | పాడేరు (ఎస్టీ) |
| 187 | కె. రత్న కుమారి | అనకాపల్లి |
| 188 | చొప్పెళ్ల శ్రీను | తుని |
| 189 | పర్వత సూర్యారావు (సురేష్) | ప్రత్తిపాడు |
| 190 | సునీత తుమ్మల | కాకినాడ సిటీ |
| 191 | వనమాడి సుస్మిత | కాకినాడ సిటీ |
| 192 | ఎం. అనురాజేశ్వరి | గన్నవరం (ఎస్సీ) |
| 193 | కొప్పిశెట్టి మాధవరావు | మండపేట |

చైతన్యరథం

# యువనేతకు శుభాకాంక్షల వెల్లువ



### తండ్రికి తగ్గ తనయుడు



తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్‌ను నియమించినందుకు శుభాకాంక్షలు. తండ్రి చంద్రబాబు దూర దృష్టి, పరిపాలనా నైపుణ్యాలను వారసత్వంగా అందిపుచ్చుకుని నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడిగా ఎదిగారు. పారీపై అంకి తభావం, ప్రజల పట్ల బాధ్యత ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకం. విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు ప్రశంసనీయం. ఐటీ శాఖలో పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపే దిశగా కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వం తెలుగుదేశం పార్టీకి మరింత శక్తిని, కొత్త దిశను అందిస్తుంది.

**– మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

### యువ నాయకత్వానికి ప్రోత్సాహం



చిన్న వయసులోనే తన సమర్థతను నిరూపించుకున్న నాయకుడు నారా లోకేష్. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఆయనకు పదవి రావడం ఎంతో ఆనందకరం. యువ నాయక త్వానికి ఇది పెద్ద ప్రోత్సాహం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళతారని ఆశిస్తున్నాం. పార్టీ శ్రేణులం దరికీ ఇది ఉత్తేజాన్ని నింపే నిర్ణయం

**– మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

### తెలుగుదేశం పార్టీకి మరింత శక్తి



టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన లోకేశ్‌కు అభినందనలు. ఒకవైపు పార్టీని మరోవైపు తన శాఖను ఎంతో బాధ్యతగా నిర్వర్తిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మంత్రిగా తన శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశంలోనే మొదటి స్థానంలో నిలబడేందుకు చేస్తున్న కృషి అభినందనీయం. రాష్ట్ర యువతకు ఉద్యోగాల కల్పనకు దేశ విదేశాల నుంచి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ నాయకత్వం, ఆలోచనలతో తెలుగుదేశం పార్టీకి మరింత శక్తి వస్తుందనడంలో సందేహం లేదు.

**– మంత్రి పొంగూరు నారాయణ**

### పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు



తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నారా లోకేష్‌కు శు భాకాంక్ష లు. విధేయత, అనుభవం, కష్టపడే తత్వమే ప్రాతిపదికగా.. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేస్తూ ప్రకటించిన నూతన కమిటీలు.. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన పల్లా శ్రీనివాస్, పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు.

**– హోంమంత్రి వంగలపూడి అనిత**

### కోటి సభ్యత్వం లోకేష్ కృషే



టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నారా లోకేష్‌కు శుభాకాంక్షలు. యవగళం ద్వారా పార్టీకి ఊపిరి పోసి యవతలో ఉత్తేజాన్ని నింపారు. మొదటిసారిగా టీడీపీ కోటి మంది సభ్యత్వాన్ని సాధించిందంటే అది లోకేష్ కృషి వల్లే. మంత్రిగా విధ్యారంగంలో నూతన సంస్కరణలు తీసుకొస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పించేందుకు నిరంతరం కష్టపడుతున్నారు. జాతీయ స్థాయిలో పార్టీకి పునరుత్తేజం తీసుకొచ్చేలా లోకేష్ ముందుకెళుతున్నారు. ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు తనయుడిగా, బాల య్య అల్లుడిగా కాక తన స్వయంకృషితో ఎదిగిన నాయకుడు లోకేష్.

**– మంత్రి నిమ్మల రామానాయుడు**

### సమర్ధ నాయకత్వానికి దక్కిన గుర్తింపు



టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకం సమర్థవంతమైన నాయకత్వానికి దక్కిన గుర్తింపు. లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు యువత మరింత ఉత్సా హం చూపిస్తున్నారు. ఆయనపై విమర్శలు చేసిన వారికి 'యువ గళం పాదయాత్ర' ద్వారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. ఇప్పటికే విద్య, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు పోటీగా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకు రావడంలో ఆయన పాత్ర కీలకం.

**– మంత్రి గొట్టిపాటి రవికుమార్**

| క్రమ సంఖ్య | పేరు | నియోజకవర్గం |
|---|---|---|
| 194 | చిట్టిబాబు నక్కా | రాజమండ్రి సిటీ |
| 195 | పద్మావతి మజ్జి | రాజమండ్రి రూరల్ |
| 196 | హాలోనెన్ ప్రశాంత్ కుమార్ | జగ్గంపేట |
| 197 | ఆశిష్ అమృత్ లాల్ కొత్తపల్లి | కొవ్వూరు (ఎస్సీ) |
| 198 | పెచ్చెట్టి వెంకట నరసింహారావు | పాలకొల్లు |
| 199 | కొల్లా నాగేశ్వరరావు | భీమవరం |
| 200 | మహేష్ బాబు పెనుబోయిన | దెందులూరు |
| 201 | షేక్ మీరా సాహెబ్ | గోపాలపురం (ఎస్సీ) |
| 202 | రవి కొండపల్లి | పోలవరం (ఎస్టీ) |
| 203 | ముల్పూరి నాగ కళ్యాణి | గన్నవరం |
| 204 | సాయన పుష్పవతి | గుడివాడ |
| 205 | బచుల సుబ్రహ్మణ్యం (బోస్) | మచిలీపట్నం |
| 206 | షేక్ ఆశా | విజయవాడ పశ్చిమ |
| 207 | శిరీష గంధి | విజయవాడ తూర్పు |
| 208 | ఇందిర ప్రియదర్శిని అంకెమ్ | మైలవరం |
| 209 | ఆచంట సునీత | జగ్గయ్యపేట |
| 210 | మద్దిరాల గంగాధర్ | పెదకూరపాడు |
| 211 | మోహిన్ అహ్మద్ మొహమ్మద్ | పొన్నూరు |
| 212 | అన్నాబత్తుని జయలక్ష్మి | తెనాలి |
| 213 | కోడూరి అఖిల్ | ప్రత్తిపాడు (ఎస్సీ) |
| 214 | ఎస్.పి. సాహెబ్ | ప్రత్తిపాడు (ఎస్సీ) |
| 215 | తాళ్ల వెంకటేష్ యాదవ్ | గుంటూరు పశ్చిమ |
| 216 | షేక్ కరీముల్లా | చిలకలూరిపేట |
| 217 | సిహెచ్. షమీమ్ ఖాన్ | వినుకొండ |
| 218 | మేగడ ఓబుల్ రెడ్డి | దర్శి |
| 219 | అడక స్వాములు | సంతనూతలపాడు (ఎస్సీ) |
| 220 | కె. కుసుమ కుమారి | ఒంగోలు |
| 221 | రమేష్ ఇనుమపూడి | కొండేపి (ఎస్సీ) |
| 222 | గునుపూడి భాస్కర్ | మార్కాపురం |
| 223 | వక్కలగడ్డ మల్లికార్జున | మార్కాపురం |
| 224 | తడికపల్లి సుధ | నెల్లూరు రూరల్ |
| 225 | మట్టం శ్రావణి | గూడూరు (ఎస్సీ) |
| 226 | గంగోడు నాగేశ్వర యాదవ్ | వెంకటగిరి |
| 227 | మోహన్ రెడ్డి శనివారం | రాజంపేట |
| 228 | దుద్యాల అనిత దీప్తి | కోడూరు (ఎస్సీ) |
| 229 | బిర్రు గురప్ప | జమ్మలమడుగు |
| 230 | పి. మునిశేఖర్ రెడ్డి | మైదుకూరు |
| 231 | ధరూర్ జేమ్స్ | కర్నూలు |
| 232 | కె. పద్మలతా రెడ్డి | కర్నూలు |
| 233 | వలసల రామకృష్ణ | డోన్ |
| 234 | దేవళ్ళ వెంకట రాముడు | ఎమ్మిగనూరు |
| 235 | బి.వి. వెంకట రాముడు | అనంతపురం అర్బన్ |
| 236 | డి. పోలన్న | అనంతపురం అర్బన్ |
| 237 | సంగా తేజస్విని | అనంతపురం అర్బన్ |
| 238 | తలారి ఆదినారాయణ | అనంతపురం అర్బన్ |
| 239 | ఉమర్ ముక్తార్ | అనంతపురం అర్బన్ |
| 240 | పాళ్యం రామసుబ్బమ్మ | రాప్తాడు |
| 241 | నిమ్మల అంబరీష్ | పెనుకొండ |
| 242 | జరిపిటి నరసింహులు | పుట్టపర్తి |
| 243 | పి. తులసి | మదనపల్లె |
| 244 | అనిత యాదవ్ | తిరుపతి |
| 245 | పురిమిట్ల కుమారి | తిరుపతి |
| 246 | డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి | శ్రీకాళహస్తి |
| 247 | మాసారపు సుబ్బయ్య | శ్రీకాళహస్తి |
| 248 | పి. చందన స్రవంతి | సత్యవేడు (ఎస్సీ) |
| 249 | లక్ష్మి ప్రసన్న | నగరి |
| 250 | ఆర్. మీరా నేతాజీ | నగరి |
| 251 | కర్ణాల అరుణ | గంగాధర నెల్లూరు |
| 252 | ఆకుల జయసత్య | మంగళగిరి |

# సమర్థుడి చేతికే సమరభేరి

- టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా బీవీ వెంకటరాముడు
- పార్టీ పనులు చక్కదిద్దడంలో నేర్పరిగా మరోసారి బీవీకి మీడియా పగ్గాలు
- ప్రచారానికి దూరంగా... పనికి దగ్గరగా
- అధినేత, యువనేతకు అత్యంత సన్నిహితుడిగా రాముడు
- వస్తున్నా మీకోసం, యువగళం పాదయాత్రలో కీలకపాత్ర
- మరోసారి బాధ్యతలు అప్పగించడంపై అధినేతలకు కృతజ్ఞతలు



అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలాన్ని మరింత పెంపొందించే దిశగా, పార్టీకి విశ్వసనీయంగా, సమర్థవంతంగా సేవలందిస్తున్న నాయకులకు తగిన గుర్తింపును ఇస్తోంది. ఇందులో భాగంగా టీడీపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. అనంతపురం అర్బన్‌కు చెందిన బీవీ వెంకటరాముడును మరోసారి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా నియమించింది. మొదటి నుంచీ రాముడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలుగుతూ వస్తున్నారు. పార్టీ పట్ల విశ్వాసనీయత, అప్పగించిన పనిని చిత్తశుద్ధితో చేయడం బీవీ రాముడి మార్క్. దీంతో టీడీపీ అధిష్టానం.

**మరోమారు మీడియా బాధ్యతలను కట్టబెట్టింది.**

**మూడు దశాబ్ధాలుగా మొక్కవోని దీక్షతో...**

తెలుగుదేశం పార్టీకి వెంకటరాముడు దాదాపు మూడు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్నారు. 1996లో అనంతపురం పట్టణ కార్యదర్శిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రచార కార్యదర్శిగా పలు బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. పార్టీ అప్పగించిన ప్రతీ బాధ్యతను కర్తవ్య నిష్టతో చేపట్టారు. ప్రతీ దశలోనూ బీవీ రాముడు తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా 2004 నుంచి 2021 వరకు పార్టీ ప్రచార వ్యవహారాలను సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంపొందించడంలో అత్యంత కీలకంగా వ్యవహరించారు. అలాగే అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'మీకోసం', 'రైతు పోరుబాట', 'వస్తున్నా మీకోసం' పాదయాత్ర వంటి ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బీవీ రాముడు క్రియాశీలకంగా పని చేశారు. రాముడి చురుకైన పాత్రను గుర్తించిన పార్టీ...2022లో రాయలసీమ మీడియా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించింది. దీంతో ప్రాంతీయ స్థాయిలో పార్టీ స్వరాన్ని బలంగా వినిపించడానికి బీవీ రాముడు కార్యోన్ముఖులవుతున్నారు.

**యువగళంలో తానూ ఒక అడుగై...**

నారా లోకేష్ 2023లో చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్రలోనూ బీవీ రాముడు కీలకంగా వ్యవహరించారు. భారీ స్థాయి పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా మీడియా బాధ్యతను చూడటమంటే కత్తిమీద సాము వ్యవహారమే. అంతేకాదు...ఎంతో ఖర్చుతో కూడుకున్నది కూడా. అయితే ఏమాత్రం వెనకడుగు వేయకుండా తన బాధ్యతలను నిరాటంకంగా నిర్వహించారు. లోకేష్‌తో కలిసి అన్ని పాదయాత్రల్లో 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 228 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. పాదయాత్ర ఆసాంతం మీడియా యాత్రా విశేషాల కవరేజ్‌లో కీల భూమిక పోషించారు. అనంతరం మళ్లీ లోకేష్ చేపట్టిన 'శంఖారావం' కార్యక్రమాన్నీ అదే స్థాయిలో నిలబెట్టారు.

**ప్రచారానికి దూరం... పనిపైనే మమకారం..!**

సాధారణంగా పార్టీలు ఏదైనా పదవి ఇచ్చి కార్యక్రమాలు నిర్వహించమంటే అధినాయకత్వం దృష్టిలో పడేందుకు నానాపాట్లు పడే ఈ రోజుల్లో..బీవీ రాముడు మాత్రం అందుకు విభిన్నం. ఎక్కడా ఫోకస్ కారు. అసలు ఈ కార్యక్రమాలు చూసేది ఎవరని అడిగినా కనబడేందుకు పెద్దగా ఆసక్తి చూపరు. పార్టీ పని అప్పగించిందా...సైలెంట్‌గా చక్కదిద్దామా అన్న రీతిలోనే ఆయన వ్యవహారం ఉంటుంది. అంతేకాదు నామినేటెడ్ పదవులకూ ఎప్పుడూ ఆరాటపడలేదు. అందుకే ఆయన్ను పార్టీలో అత్యంత గౌరవంగా చూస్తారు. ఈ నేపథ్యంలో తనకు మరోసారి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా బాధ్యతలను అధిష్టానం అప్పగించడంతో సమర్థుడికే అవకాశాలు కల్పించారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. తనపై నమ్మకంతో మరోసారి మీడియా కో ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు బీవీ వెంకటరాముడు కృతజ్ఞతలు తెలిపారు. మరింత సమర్థవంతంగా తన సేవలను విస్తృతం చేస్తానని రాముడు ఈ సందర్భంగా తెలిపారు.

# పేదలను ఆదుకునేందుకు సీఎం నిరంతర కృషి

**సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ పేద ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. టెక్కలి నియోజకవర్గంలో గత 22 నెలల కాలంలో మొత్తం 304 మంది లబ్ధిదారులకు రూ.3.02 కోట్ల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసినట్టు చెప్పారు. గురువారం 26 మంది లబ్ధిదారులకు రూ.23 లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సంజీవని పథకం ద్వారా ప్రజలకు వైద్యం మరింత చేరువవుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్ని విధాలుగా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# జాతీయ సారథిగా లోకేష్

**టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం - సంబరాలు చేసుకున్న నాయకులు, కార్యకర్తలు**






మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ ఎంపిక అయిన సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. నేతలు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ నారా లోకేష్‌ను టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించి నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది పార్టీకి కొత్త శక్తిని ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌బాబు మాట్లాడుతూ లోకేష్ యువ నాయక త్వానికి నిజమైన ప్రతీక. వారి నాయకత్వంలో టీడీపీ కొత్త ఉత్సాహంతో, కొత్త జీవనాడితో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ లోకేష్ నియామకం టీడీపీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. యువ నాయకత్వం ద్వారా పార్టీ భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. 2029 ఎన్నికల్లో విజయం సాధించడానికి మేమంతా కృషి చేస్తామని ఆనందం వ్యక్తం చేశారు. లోకేష్ దూరదృష్టి, యువతకు ఇచ్చే ప్రాధాన్యతతో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చిరాం ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఏవీ రమణ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం, అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్, జోన్-5 ఇన్‌చార్జీ ఎల్ఐసీ నరసింహులు తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం బయట కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి అధ్వర్యంలో స్వీట్స్ పంచి, బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

**మంగళగిరిలో టీడీపీ శ్రేణుల సంబరాలు**

మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని స్వీట్లు పంచుకుని బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ, నారా లోకేష్‌కు లభించిన ఈ పదవి ఆయన కృషికి గుర్తింపని తెలిపారు. టీడీపీకి ఇది కొత్త దశ ప్రారంభమని పేర్కొన్నారు.

## మంగళగిరిలో వాలీబాల్ లీగ్ డ్రా

**- చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహణ**

**- 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న టోర్నమెంట్**



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఏప్రిల్ 20 నుంచి ప్రారంభమయ్యే మంగళగిరి వాలీబాల్ లీగ్-4 (ఎంవీఎల్-4) టోర్నమెంట్‌కు సంబంధించిన డ్రా కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో క్రీడాకారుల సమక్షంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను నారా లోకేష్ గారి సహకారంతో తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ డ్రా కార్యక్ర మంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఎంవీఎల్-4 టోర్నమెంట్‌లో మొత్తం 64 జట్లు పాల్గొన నున్నాయని, మొదటి రౌండ్‌లో 32 వాలీబాల్ మ్యాచ్‌లు నిర్వహిం చనున్నట్లు నియోజకవర్గ యువత అధ్యక్షులు బోగి వినోద్ తెలిపారు. ఈ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడమే కాకుండా మంగళగిరి ప్రాంతంలో క్రీడా అభివృద్ధికి దోహ దపడతాయని పేర్కొన్నారు. ఈవెంట్ స్పాన్సర్లుగా ఎస్ఎస్సీఐపీఎల్ (శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), తెనాలి డబల్ హార్స్ గ్రూప్, సిగ్నేచర్ డైన్, మంగళాద్రి డెవలపర్స్, సెలారా, మాన్విక్ హ్యాండీక్రాఫ్ట్స్ వ్యవహరించనున్నాయి. ఈ డ్రా కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబెర్ తమ్మిశెట్టి జానకిదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రియాజ్, రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారథి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, ఆకుల ఉమామహే శ్వరరావు, కొండూరు ముత్తయ్య, అబ్దుల్ మజీద్, గాజుల శ్రీని వాసరావు, అందె మురళీ, వంగర హనుమాన్, షేక్ నజీర్, షేక్ హుస్సేన్,షేక్ ఖాసింబాబు, ఆరుద్ర బాజిబాబు, ఎండీ ఆరిఫ్,షేక్ ఇంతియాజ్, జూపల్లి వెంకటేశ్వరరావు, రుద్రు శ్రీనివాసరావు, అమీర్ మున్ను, తోట గౌరి శంకర్, గంట దుర్గాప్రసాద్, కొండా జనార్దన్, రంగిశెట్టి పెద్దబ్బాయ్, మేకా గోపి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే 'అన్న క్యాంటీన్లు'

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

టెక్కలి (చైతన్యరథం): పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్నదే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం ఆయన టెక్కలిలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపట్టినా అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం పెట్టినంత ఆనందం ఎప్పుడూ లేదన్నారు. తమిళనాడులో జయలలిత పెట్టిన క్యాంటీన్లను స్టాలిన్ కొనసాగించారని.. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మాత్రం పేదల కడుపు కొట్టిందని విమర్శించారు. ఎన్టీఆర్ పేరు నచ్చకపోతే మరోపేరు పెట్టి కార్యక్రమం కొనసాగించాలని అడిగామని.. కానీ జగన్ మనసు కరగలేదన్నారు. జగన్ దుర్మార్గుడు అంటూ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి మూసివేసిన అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునః ప్రారంభించామన్నారు. జగన్ అన్న క్యాంటీన్లు మూసివేస్తే... టీడీపీ నేతలు పేదలకు స్వచ్ఛందంగా అన్నం పెట్టారని గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. నేడు రాష్ట్రంలో 67 అన్న క్యాంటీన్లు ప్రారంభించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి పేదవాడికీ మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టాలన్నదే కూటమి ప్రభుత్వం ఆశయమన్నారు. పేదలు, పట్టణానికి ఉపాధి వచ్చిన



కూలీలు, కార్మికులు, అన్నార్తుల ఆకలి తీర్చేందుకు రూ.5కే భోజనం పెట్టేందుకు వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 207 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తుండగా... ఈ రోజు నుంచి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి కొత్తగా 67 ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా టెక్కలి నియోజకవర్గంలో రెండు అన్న క్యాంటీన్లు నిర్వహించడం అంతులేని ఆనందాన్నిచ్చిందన్నారు. రోజువారీ కూలి పనులకు వెళ్లే వారికి, వృద్ధులకు ఇవి కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. ఆహారం నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా పరిశుభ్రమైన వాతావరణంలో భోజనాన్ని వడ్డించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామనే హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆచరణలో పెడుతున్నారని చెప్పారు. పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లా కేంద్రానికి దీటుగా టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన ఆశయమని వెల్లడించారు. అనంతరం క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు భోజనాన్ని కలెక్టర్, మంత్రి స్వయంగా వడ్డించారు. పేదలతో కలిసి భోజనం చేసి ఆహారం నాణ్యత, రుచిని పరిశీలించారు. భోజన వంటకాల రుచి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం కింద నాణ్యమైన భోజనాన్ని అందించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం ఆయన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నదీ, లేనిదీ... వడ్డించిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంటకాలను స్వయంగా రుచి చూసి విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని సహపంక్తి భోజనాలు చేశారు. రోజువారీ మధ్యాహ్న భోజన పథకం అమలు మెనూను విద్యార్థులను అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహారం లోపం లేకుండా మధ్యాహ్న భోజన పథకం మెనూను పక్కాగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుందన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణలో పచ్చదనం ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, డీఎల్డీవో అలివేలు మంగ, ఎంపీడీవో రేణుక, తహసీల్దారు సత్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.సుధాకర్, ఎంఈవో తులసిరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి కె.రామకృష్ణ, ఉన్నత పాఠశాల హెచ్ఎం దాట్ల దాశరథి, ఉపాధ్యాయులు బి.అరుణ్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జగన్ అంటేనే 'గన్' సంస్కృతి

- **జువ్వలదిన్నె మత్స్యకారులను వంచించాడు**
- **11 సీట్లకే పరిమితం చేసినా గర్వం తగ్గలేదు**
- **కూటమికి వార్నింగ్‌లు ఇవ్వడం హాస్యాస్పదం!**
- **బెంగళూరు ప్యాలెస్‌లో పబ్‌జీ ఆడుకునే ఆయనకేం తెలుసు ప్రజల కష్టాలు**
- **అసంపూర్తి ప్రాజెక్టులనే 'జాతికి అంకితం' చేయడం వెన్నతో పెట్టిన విద్య**
- **దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

మంగళగిరి (చైతన్యరథం): మత్స్యకారుల కడుపుకొట్టిన పెత్తందారుడు జగన్ మోహన్ రెడ్డేనని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో కావలి నియోజకవర్గ పరిధిలోని జువ్వలదిన్నె మత్స్యకారుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన జగన్ మోహన్ రెడ్డి ఈరోజు ఏ మొహం పెట్టుని ఇక్కడకు వచ్చారని ప్రశ్నించారు. గత 15 రోజులుగా వస్తాను, వస్తాను అని చెబుతూ చివరకు అక్కడి జిల్లా వైసీపీ నాయకులు బలవంతంగా తీసుకువచ్చిన పరిస్థితి ఏర్పడింది. స్థానిక మత్స్యకారులు, వారి కుటుంబాలు ఏ పరిస్థితుల్లోనూ వైసీపీ నాయకత్వాన్ని విశ్వసించని స్థితికి చేరుకున్నారు. మూడు, నాలుగుసార్లు పిలిచినా "మా ప్రాంతానికి రావద్దు" అని జగన్‌ను తిరస్కరించిన పరిస్థితులు స్పష్టంగా కనిపించాయి. చివరికి బతిమాలి తీసుకొచ్చి ప్రెస్‌మీట్ పెట్టించారే తప్ప, ప్రజల్లో ఆదరణతో వచ్చిన పర్యటన కాదు.

'అక్కడికి వెళ్లిన తర్వాత కూడా ప్రజల సమస్యలపై చర్చ చేయకుండా, కేవలం నిందారోపణలు, పరుష వ్యాఖ్యలు మాత్రమే చేశారు. ఇది ఆయన రాజకీయ ధోరణికి నిదర్శనం. ఎన్నికలకు ముందు పూర్తికాని ప్రాజెక్టులను కూడా "జాతికి అంకితం చేశాను" అని ప్రకటించడం ఆయన పాలనలో సాధారణంగా మారింది. వెలుగొండ ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరిగింది. ప్రారంభించానని చెప్పినా నీటి చుక్క



కూడా రాలేదు. ఇంకా వేల కోట్లు ఖర్చు చేస్తేనే పూర్తి అవుతుంది. హంద్రీ-నీవా ప్రాజెక్ట్ దగ్గర కూడా తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి "నేనే నీళ్లు ఇచ్చాను" అని ప్రచారం చేసి, ఆయన వెళ్లిన వెంటనే ఆ ఏర్పాట్లు కూడా నిలిచిపోయాయి' అన్నారు.

జువ్వలదిన్నె హార్బర్‌ను పూర్తి చేయకముందే వర్చువల్‌గా ప్రారంభించానని ప్రకటించారు. కానీ వాస్తవానికి నీటి సదుపాయం లేదు, విద్యుత్ లేదు, నిల్వ గోదాములు లేవు. ఇవేవీ పూర్తి చేయకుండా 2024 మార్చిలో ఎన్నికలకు మూడు నెలల ముందు హడావుడిగా ప్రారంభించి మత్స్యకారులకు అంకితం చేశానని చెప్పడం పూర్తిగా మోసం. ఇప్పుడు అదే ప్రాజెక్ట్‌పై కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే విమర్శించడం ద్వంద్వ వైఖరి. ఇప్పుడు మా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా కొంత భూమిని డిఫెన్స్ టెక్నాలజీ సంస్థకు ఇచ్చి, ఆ సంస్థ ద్వారా అభివృద్ధి చేసి స్థానిక మత్స్యకార కుటుంబాల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. ముఖ్యంగా నారా లోకేష్ ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కానీ జగన్ దీనిని కూడా తప్పుగా చూపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మత్స్యకారులు "మా ప్రాంతానికి రావద్దు" అని చెప్పినా వచ్చి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని విమర్శించడం ఆయన రాజకీయ లక్ష్యాన్ని బయటపెడుతోంది.

**మత్స్యకారుల భవిష్యత్తుకు కృషి**

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం పనిచేస్తుంటే ఆయన మాత్రం ఆ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టులను కూడా విమర్శించడం బాధాకరం. ఈ హార్బర్‌ను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేశారనే ఆరోపణలు పూర్తిగా అబద్ధం. కేవలం 7 ఎకరాలు మాత్రమే టెక్నాలజీ అభివృద్ధి కోసం ఇచ్చాం. దీనివల్ల మత్స్యకారులకు డ్రోన్ సర్వేలు, శాటిలైట్ టెక్నాలజీ, సముద్ర భద్రత, చేపల వనరుల అంచనా వంటి ఆధునిక సదుపాయాలు అందుతాయి. ఇది మత్స్యకారుల ఆదాయాన్ని పెంచే కార్యక్రమం. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్‌కల్యాణ్ నాయకత్వంలో ఈ ప్రభుత్వం మత్స్యకారుల భవిష్యత్తు కోసం పనిచేస్తోంది. కానీ జగన్ మాత్రం అలజడి సృష్టించి రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారు. జగన్ వార్నింగ్‌లు ఇవ్వడం పూర్తిగా హాస్యాస్పదం. ఆయన పార్టీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఉన్నాయి. కానీ కూటమి ప్రభుత్వం 164 సీట్లు గెలిచింది. ప్రజలు ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. అసెంబ్లీలో కూడా ఎక్కువసేపు ఉండలేకపోయిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రికి వార్నింగ్ ఇవ్వడం విచిత్రం.నారా చంద్రబాబునాయుడు ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు. అలాంటి వ్యక్తికి వార్నింగ్ ఇవ్వడం ఆయన స్థాయికి మించిన మాట. ప్రజలు ఇప్పటికే జగన్‌కు గుణపాఠం చెప్పారు... అవసరమైతే మళ్లీ చెబుతారు.

**మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం భరోసా**

జగన్ పాలనలో గన్ కల్చర్ పెరిగింది. కాల్పుల్లో మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాల వారు ఇప్పటికీ బాధతో స్మారక స్తూపాలు నిర్మించుకుని జీవిస్తున్నారు. ఆ బాధను మరిచిపోలేరు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ పరిస్థితులను సరిచేసి వారికి భరోసా ఇస్తోంది. జగన్ పాలనలో భూసేకరణ చేయలేదు, ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రామాయపట్నం పోర్ట్ వంటి ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తోంది. వెలుగొండ ప్రాజెక్ట్, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమంతో సంతోషంగా ఉన్నారు. అలాంటి ప్రాంతంలో జగన్ వచ్చి అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు సహనంతో ఉన్నా సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం ఇస్తారు. జగన్ తన తప్పులను అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది. కానీ అది చేయకుండా ప్రభుత్వాన్ని విమర్శించడం సరైంది కాదు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద నిలుచుని మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలి.

**ప్యాలెస్ నుంచి రాజకీయాలు**

జగన్ బెంగళూరులో ప్యాలెస్‌లో ఉండి రాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్యకు రావట్లేదు. లేదు. ప్రజల జీవితాలను అర్థం చేసుకోలేని నాయకుడిగా మారిపోయారు. పబ్‌జీ గేమ్‌లు ఆడుతూ కాలక్షేపం చేసే నాయకుడిగా మిగిలారు. ఈ రాష్ట్రంలో గన్ కల్చర్‌కు చోటు లేదు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టింది. ప్రజల భవిష్యత్తు కోసం పని చేస్తోంది. ఇకపై నెల్లూరు జిల్లాలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు చేయవద్దని జగన్‌ను హెచ్చరించారు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, భవిష్యత్తులో మరింత గట్టిగా స్పందిస్తారన్నారు.

జగన్ అజెండా పూర్తిగా "గన్ కల్చర్" చుట్టూనే తిరుగుతోందని విమర్శలు చేశారు. జగన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం కంటే "గన్ రాజకీయాలే" ముఖ్యమని పేర్కొన్నారు. "మావి గన్ కావాలా?" అని ప్రశ్నిస్తూ, "మా దృష్టిలో అది కాదు– ఆయనకు కావాల్సింది గన్నే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. జగన్ పేరులోనే "గన్" ఉందని, అదే ఆయన రాజకీయాల ప్రతిబింబమని విమర్శించారు. ఇంకా తీవ్రంగా వ్యాఖ్యానిస్తూ, "జగన్నాథ రథచక్రాల్లా ప్రజాస్వామ్యం ముందుకు దూసుకెళ్తోంది. ఆ రథ చక్రాల కింద ఈ గన్ రాజకీయాలు నలిగి ముక్కలు ముక్కలు అవుతాయి. ఆ గన్నులు చివరకు భూగర్భంలో, సముద్ర గర్భంలో కలిసిపోయే పరిస్థితి వస్తుంది" అన్నారు. ఈ రాష్ట్రంలో గన్ కల్చర్‌కు స్థానం లేదని, ప్రజాస్వామ్య శక్తి ముందు అలాంటి రాజకీయాలు నిలవవని మంత్రి స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వ విద్యా సంస్కరణలకు ఈ ఫలితాలే నిదర్శనం

### ఇంటర్ విద్యార్థులకు మంత్రి కొల్లు రవీంద్ర అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పుల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన కొనియాడారు.

ఈ ఏడాది ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో 77 శాతం, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. మొదటి సంవత్సరంలో 3,61,526 మంది, ద్వితీయ సంవత్సరంలో 3,59,816 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో అనేక సానుకూల మార్పులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సిలబస్‌లో మార్పులు చేసి, విద్యార్థులకు నైపుణ్యాధారిత విద్య అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. పాఠశాలలు, కళాశాలల్లో



తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేశాము. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకమైన దశ. భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలి అనేది నిర్ణయించుకునే సమయం ఇది. విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని మంత్రి సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు అధైర్యపడకూడదని మంత్రి రవీంద్ర కోరారు. ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. జీవితంలో ఓటమి అనేది ఒక మలుపు మాత్రమేనని, పట్టుదలతో మళ్లీ విజయం సాధించవచ్చని ఆయన భరోసా ఇచ్చారు.

# వైసీపీ నేతల ఒత్తిడికి తలొగ్గారు

- పుంగనూరులో సీజ్ చేసిన సొత్తు తిరిగి అప్పగింతపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- గిరిజనుల భూములపై కన్నేసిన వైసీపీ నాయకులు... న్యాయం చేయాలంటూ వినతి
- తంబళ్లపల్లి ఎమ్మెల్యే కనుసన్నల్లోనే 'పట్టా' భూమి కబ్జా.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరింపులు
- వైసీపీ హయాంలో అర్హుల్ని పక్కనబెట్టి దేవస్థానం చైర్మన్ కుమారుడికి జూనియర్ అసిస్టెంట్ పోస్టు
- అర్జీలు స్వీకరించిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన ఆతుకూరి పూర్ణచంద్రరావు అర్జీ... నా ఇంట్లో దొంగలు పడి 818 గ్రాముల బంగారం, 15.5 కిలోల వెండి, రూ.50వేల నగదు దోచుకెళ్లారు. అప్పటి సీఐ ప్రభాకర్ నిందితులను పట్టుకున్నారు. వారు సత్తెనపల్లిలోని మీనాక్షి జ్యూవెలర్స్‌లో నగలు అమ్మినట్టు గుర్తించి అక్కడి నుంచి 500 గ్రాముల బంగారం, 30 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బంధువులు రాజకీయ పలుకుబడి ఉపయోగించి, అప్పటి అధికార వైసీపీ నాయకుల ద్వారా ఒత్తిడి తేవడంతో సీఐ ప్రభాకర్ స్వాధీనం చేసుకున్న సొత్తును రహస్యంగా తిరిగి వారికే అప్పగించారు. తరువాత వచ్చిన సీఐ మధుసూదనరావు కొంత మేర ప్రయత్నం చేసి కొందరిని అరెస్టు చేసినా, ఆ తర్వాత వచ్చిన అధికారులు రాజకీయ నాయకుల ముఖ్యంగా పుంగనూరు వైసీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి కేసును పక్కనపెట్టారు. అధికారుల బదిలీలు, జిల్లాల విభజన, ఎన్నికల కారణాలతో ఈ కేసు మూలనపడింది. కావున వారిపై చర్యలు తీసుకోండి.

పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం దాకరాయికి చెందిన ఆదిత్య రెడ్డి, ఆశేపు బోడమ్మ, ఆశేపు లోవరాజు, బాలయ్య, ఆశేపు చిన్నయ్య విజ్ఞప్తి... మా పూర్వీకుల నుంచి సంక్రమించి మేము దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇతరులకు అక్రమంగా కట్టబెట్టారు. సర్వే నంబర్లు 31/3, 30/2, 23/1ఇూ, 23/1దీ, 23/2, 24/1, 24/2ల్లో సుమారు 28 ఎకరాల పైచిలుకు భూమి మా సాగులో ఉంది. దీనిపై గతంలో జరిగిన కోర్టు కేసుల్లో తీర్పు మాకే అనుకూలంగా వచ్చింది. అయితే మాకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ట్రైబల్ కోర్టు లేదా తహసీల్దారు కార్యాలయం నుంచి నోటీసులు పంపకుండానే 2024లో అప్పటి ప్రభుత్వం అక్రమంగా జీవో జారీ చేసి మా భూములను ఇతరులకు అప్పగించింది. నాటి డీటీ అల్లు సత్యనారాయణ ఎటువంటి దండోరా వేయకుండా, కనీసం సమయం కూడా ఇవ్వకుండా పోలీసు బలగాలతో మా భూములను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, అధికారుల స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయి. ఎన్‌హెచ్ 516 పక్కన ఉన్న విలువైన భూములను కబ్జా చేయడానికే ఈ కుట్ర పన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు సాగు భూమి లేక, ఆదాయం అందక మేము తిండికి కూడా ఇబ్బంది పడుతూ అవస్థలు పడుతున్నాం.

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కోసువారిపల్లికి చెందిన మల్లప్పనాయుడు అర్జీ... ప్రభుత్వం నాకు సర్వే నెం.73/2లో ప్లాట్ నెం.2 కింద ఇంటి పట్టా మంజూరు చేసింది. అది వచ్చిన తర్వాత నిబంధనల ప్రకారం పునాది వేసుకున్నాను. నేను ఇల్లు కట్టుకుంటున్న సమయంలో కె.రమేష్‌రెడ్డి, ఆయన మనుషులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అంటూ అడ్డుతగిలారు. ఈ విషయమై తహసీల్దారును సంప్రదించగా ఆయన స్వయంగా వచ్చి విచారణ జరిపి "ఇది నీ స్థలమే, ఇల్లు కట్టుకో" అని చెప్పారు. కానీ మూడు రోజులకే మాట మార్చి ఇల్లు కట్టవద్దని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే మాట విని ఒత్తిడికి లొంగి, ఎదుటి పక్షం వారి నుంచి ప్రభావితమై అధికారులు నన్ను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. "ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు.

వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన జనార్దన్ అభ్యర్థన... 2023లో ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టు కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు కనీసం ఫలితాలు వెల్లడించకుండా, ఇంటర్వ్యూలకు పిలవకుండానే గంగన్నపల్లి ప్రముఖ శైవక్షేత్రం శ్రీపొలతల మల్లేశ్వర స్వామి అప్పటి దేవస్థానం చైర్మన్ ఆయన కుమారుడికే ఆ ఉద్యోగాన్ని ఇప్పించుకున్నారు. 2024లో ప్రభుత్వం మారిన తర్వాత మేము సమాచార హక్కు చట్టం, ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా పోరాడటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అర్హులైన అభ్యర్థులకే ఎక్కువ మార్కులు వచ్చినట్టు ఈ ఏడాది ఏప్రిల్ 2న అధికారులు ధ్రువీకరించారు. గత ప్రభుత్వ కాలంలో రాజకీయ పలుకుబడితో మాకు రావాల్సిన ఉద్యోగాన్ని అక్రమంగా లాగేసుకున్నారు.

కర్నూలు జిల్లా కల్లూరు మండలం రామదూరు గ్రామానికి మద్దమ్మ అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.40/4లో 1.02 ఎకరాలు, 423–88లో 0.68 సెంట్ల భూమి ఉంది. 2002లో జరిగిన లావాదేవీల ప్రకారం నాకు రావాల్సిన భూమి విషయంలో కొలతల్లో తీవ్ర వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయి. మా వద్ద ఉన్న రికార్డుల ప్రకారం 0.34 సెంట్లు భూమి ఉండాల్సి ఉండగా రీ సర్వే సమయంలో అధికారులు దాన్ని పొరపాటుగా 0.23 సెంట్లు గా లెక్కించారు. సర్వేలో జరిగిన లోపంతో 0.11 సెంట్ల భూమిని రికార్డుల నుంచి తొలగించినట్టు తెలుస్తోంది. కలెక్టరేట్, ఇతర సర్వే కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా ఇంతవరకూ సరైన సర్వే జరగలేదు. న్యాయం అందలేదు.

ఏలూరు జిల్లా కలిదిండి మండలం తానడ గ్రామానికి చెందిన సౌందర్య అర్జీ.. నా సోదరి కాళ్ళకూరి భవాని గతంలో మస్కట్‌లో రెండేళ్లు పనిచేసి ఇండియాకు తిరిగి వచ్చింది. ఇద్దరు పిల్లలున్న ఆమె కుటుంబ పోషణ నిమిత్తం రెండు నెలల క్రితం బ్రోకర్ల ద్వారా దుబాయ్ వెళ్ళింది. అక్కడి ఏజెంట్ రాము, అతడి అనుచరులు ప్రభు, శీను కలిసి మా చెల్లెల్ని తీవ్రంగా వేధిస్తున్నారు. ఆమెను తిరిగి ఇండియాకు పంపడానికి నిరాకరిస్తున్నారు. రూ.2.5 లక్షలు ఇస్తేనే పంపిస్తామని లేదా తన వద్దకు రావాలని రాము అనే వ్యక్తి లైంగికంగా, మానసికముగా వేధిస్తున్నాడు. ఇక్కడ ఇండియాలో ఆమె పిల్లల ఆరోగ్యం క్షీణించిం ది. తల్లి సంరక్షణ వారికి ఎంతో అవసరం.

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగికి చెందిన వై.రాజు అర్జీ... మా కుటుంబం దశాబ్దాలుగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తోంది. సర్వే నెం.16/1లో మొత్తం 4.90 ఎకరాల భూమి ఉంది. ఇందులో 4.06 ఎకరాల భూమిని గతంలో కసిరెడ్డి రాముడు అనే వ్యక్తికి విక్రయించాము. మిగిలిన 84 సెంట్ల భూమి మా స్వార్జితం (సొంత భూమి). 2010 వరకు ఈ భూమి మా ఆధీనంలోనే ఉంది. రికార్డుల్లో మా పేరు మీదనే సాగులో ఉండేది. కానీ కసిరెడ్డి రాములు, అతని అనుచరులు మా ప్రమేయం లేకుండా ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి 84 సెంట్ల భూమిని కూడా వారి స్వాధీనంలోకి తీసుకున్నారు. మాకు తెలియకుండానే అధికారుల ద్వారా ఈ భూమికి పట్టా పాస్ పుస్తకాలు పొంది మా సొంత భూమి నుంచి దూరం చేశారు. దీనివల్ల జీవనాధారం కోల్పోయాము.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం శివిని గ్రామానికి చెందిన ఎలగాడ సీతారాం అభ్యర్థన... 2008లో నా సోదరి వివాహం నిమిత్తం నా తల్లి ఎలగాడ వరాలమ్మ విక్రమపురం గ్రామానికి చెందిన సిరిపురం శ్రీరాములు వద్ద రూ.50వేలు అప్పు తీసుకున్నారు. ఆ సమయంలో భరోసా కోసం మా భూమికి సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకాన్ని ఆయనకు అప్పగించారు. దీనికి సిరిపురం శ్రీను, బోర గున్నమ్మ సాక్షులుగా ఉండేవారు. వారు 2021లో మరణించారు. 2022 మే నెలలో జాయింట్ కలెక్టర్.... శివిని బౌండరీ భూముల పరిశీలనకు వచ్చినప్పుడు సిరిపురం శ్రీరాములు పాసు పుస్తకాన్ని, కొన్ని తప్పుడు పత్రాలను చూపించి ఆ భూమి ఆయనదేనని అధికారులను నమ్మించే ప్రయత్నం చేశాడు. జిల్లాల పునర్విభజన తర్వాత మా ప్రాంతంలో భూమి ధరలు పెరగడంతో, సదరు వ్యక్తి మా తల్లి నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని ఆ భూమిని అతడి పేరిట బదలాయించుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడు. 2023లో నేను, నా సోదరుడు గోపాల్ ఈ విషయంపై తల్లిని నిలదీయగా ఒరిజినల్ పత్రాలు శ్రీరాములు వద్దే ఉన్నాయని వివరించారు. ఆయన్ను అడగ్గా భూమి ఇవ్వనని బెదిరిస్తున్నాడు.

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావు అర్జీ... మా గ్రామంలో భూమి పాత సర్వే నెం.266/5. ప్రస్తుతం రీ–సర్వే తర్వాత దీనికి కొత్తగా సర్వే నెం. 245 కేటాయించబడింది. పాత రికార్డుల ప్రకారం నాకు 0.62 సెంట్లు భూమి ఉండాలి. కానీ ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో 0.58 సెంట్లు మాత్రమే చూపిస్తోంది. అంటే సుమారు 0.04 సెంట్లు భూమి తక్కువగా నమోదై ఉంది. రీ సర్వే సమయంలో కొలతలు సరిగ్గా తీయకపోవడం వల్లే ఈ వ్యత్యాసం వచ్చింది.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం బోధపల్లి గ్రామానికి చెందిన వెంకట్ విజ్ఞప్తి... మా గ్రామంలోని సర్వే నెం.235/1 లో సుమారు 3.05 ఎకరాల భూమి ఆక్రమణకు గురైన విషయంపై కొంతకాలంగా అధికారులకు విన్నవిస్తున్నాను. నా ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం బోధపల్లి వీఆర్వో క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. ఆయన రికార్డులు పరిశీలించి పట్టా వివరాలు చదువుతున్న సమయంలో నా ప్రత్యర్థులు స్థానిక బలం చూపి అధికారులను విచారణ చేయనీయకుండా అడ్డుకున్నారు. దీనివల్ల అధికారులు క్షేత్రస్థాయి నివేదిక సిద్ధం చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది.

గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన తోడేటి పోలరాజు విన్నపం... మా గ్రామంలో చారిత్రక పున్నమ్మ చెరువు (మొత్తం 6.65 ఎకరాల విస్తీర్ణం) భూ మాఫియా చేతుల్లో కబ్జాకు గురవుతోంది. తప్పుడు డాక్యుమెంట్లతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్నారు. 1908 నుంచీ ఈ భూమి సర్వే నెం. 12/1దీ, 12/2దీ, 13/1, 10/1 మొదలైనవి చెరువుగా, వనముగా, కాలువగా రికార్డుల్లో ఉంది. 1921లో ఉప్పుటూరి గురునాథం దీనిని ధర్మకార్యాల కోసం అభివృద్ధి చేశారు. 1928 నాటి ఫ్యామిలీ సెటిల్మెంట్ డాక్యుమెంట్ ప్రకారం ఇవి "ఎండోమెంట్" ధర్మ నిధి ఆస్తులు. 2017లో రత్నమాల అనే వ్యక్తి చేసిన దరఖాస్తును అప్పటి తహసీల్దారు తిరస్కరించినప్పటికీ 2019లో నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు వారసత్వ ధ్రువీకరణ పత్రాలతో అదే స్థలానికి పాస్ పుస్తకాలు మంజూరు చేశారు. చెరువు భూమికి పట్టా రావడం అసాధ్యమని తెలిసి కూడా రెవెన్యూ అధికారుల అండతో పాస్ పుస్తకాలు పొందారు. వెంటనే ఆ స్థలాన్ని యర్రంశెట్టి రవి, ఈడే మురళీకృష్ణ, అద్దంకి కృష్ణలకు విక్రయించారు. ప్రస్తుతం అక్కడ ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. హైకోర్టు స్టే ఆర్డర్ అమలులో ఉన్నప్పటికీ సామాజిక సేవ చేస్తున్న మదర్ థెరిస్సా సంస్థకు చెందిన షెడ్లను ఆక్రమణదారులు కూల్చివేశారు. స్థానిక పోలీసులు నిందితులకు కొమ్ముకాస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

చైతన్యరథం




# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల

**లోకేష్‌కు జాతీయ పదవిపై ధన్యవాదాలు**

పల్నాడు (చైతన్యరథం): పల్నాడులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి సభ్యత్వాలు అంటే కోటి మంది సైనికులను కలిగి ఉన్నట్టే. ఇది తెలుగు దేశం పార్టీ సాధించిన రికార్డు. ఇందులో నమోదైన ప్రతి సభ్యత్వం వెనుక పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి "నారా లోకేష్" పట్టుదల ఉంది. ప్రోత్సాహం ఉంది. కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఉన్నాయి. ఈ రోజు పార్టీకి, కార్యకర్తకు మధ్య ప్రధానమైన అనుసంధాకర్తగా లోకేష్ నిలిచారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది లోకేషే. అందుకే ఆయన పిలుపును అందుకుని ప్రతి కార్యకర్త చాలా కష్టపడి పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్లారు. సభ్య త్వాలను నమోదు చేయించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ స్వయంగా ఫోన్ చేసి లోకేష్ స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఫలితంగా ఈరోజు ఎన్టీఆర్ గారి ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, పొలిట్‌బ్యూరో ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# సెప్టెంబరు నాటికి పెండింగ్ గృహాలు పూర్తి కావాలి

- జూన్ నెలాఖరుకు 50 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలి
- పురోగతిపై మంత్రి కొలుసు పార్థసారథి సమీక్ష





విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన చేపట్టి, వచ్చే సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. బుధవారం గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పథకాల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆప్షన్-3 గృహాలపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి, ఆప్షన్-3 కింద నిర్మిస్తున్న గృహాలన్నింటినీ సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు. అలాగే జూన్ నెలాఖరు నాటికి కనీసం 50 శాతం పురోగతి సాధించాలని అధికారు లను ఆదేశించారు.

**కేంద్ర, రాష్ట్ర పథకాల సమీక్ష**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల అమలును సమీక్షిస్తూ గృహ నిర్మాణ పనుల వేగాన్ని మరింత పెంచాలని మంత్రి సూచించారు.

ఎన్‌టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణం పథకం కింద జరుగుతున్న పనుల్లో వేగంతో పాటు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, భూ సమస్యలు లేదా నిర్మాణ సామగ్రి సరఫరాలో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. నిర్ణీత కాలవ్యవధిలో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ నాటికి డంప్ యార్డులు మొత్తం క్లీన్ చేయాలి

- జూలైకల్లా ఫ్రెష్‌వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు ప్రారంభించాలి
- ఏజెన్సీలను ఆదేశించిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్
- లెగసీ వేస్ట్ తొలగింపుపై సమీక్ష




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని లెగసీ వేస్ట్‌ని వెంటనే తొలగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రైవేటు ఏజెన్సీలను ఆదేశించారు. బుధవారం ఆయన అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ బి.అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రైవేటు ఏజెన్సీల ప్రతినిధులతో వివిధ పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, రవాణా సౌకర్యాలు, ఆర్డీఎఫ్ (ఘన వ్యర్థాల నుంచి మండే పదార్థాలను వేరు చేయడం), ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు, వాటి కోసం స్థలాల సేకరణ, ఆయా ప్రదేశాల్లో మట్టిని ల్యాబ్‌లకు పంపించడం... మొదలైన విషయాలపై లోతుగా సమీక్షించారు. తిరుపతి, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, రాజంపేట, ఆదోని, పార్వతీపురం, పాలకొల్లు, నిడదవోలుల్లో పరిస్థితులను ఏజెన్సీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మందకొడిగా పనులు చేయడంపై చైర్మన్ పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో పారిశుధ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిపెట్టారని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. కొన్నిచోట్ల లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించకుండా, దానిపైనే ఫ్రెష్ వేస్ట్ వేస్తున్నారని తెలుసుకుని... అది సరైన పద్ధతి కాదని చెప్పారు. డంప్ యార్డుల నుంచి తొలగిస్తున్న లెగసీవేస్ట్‌ని ఎక్కడికి తరలిస్తున్నారో ఆ వివరాలను కూడా రిపోర్ట్‌లో పొందుపరచాలన్నారు. ఎక్కడైతే ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు భూముల లభ్యత సమస్య ఉందో, ఆయా జిల్లాల కలెక్టర్లతో, ఎమ్మెల్యేలతో తాను మాట్లాడతానని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు.

పలుచోట్ల ఏజెన్సీలు లెగసీ వేస్ట్ తొలగింపు పనులు ప్రారంభించకపోవడంపై ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీలోపు పనులు ప్రారంభించని ఏజెన్సీల ఒప్పందం రద్దుకు సిఫారసు చేయడానికి తాము వెనుకాడబోమన్నారు. జూన్ నాటికి పనులు మొత్తం పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే, వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు. ఒక పక్క లెగసీ వేస్ట్‌ని తొలగిస్తూ, మరోపక్క వేస్ట్ ప్రాసె సింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు.

**మట్నదకొండమ్మ అమ్మవారి జాతర**

# భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

**- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశం**



పాడేరు (చైతన్యరథం): పాడేరు గిరిజన దేవత మట్నదకొండమ్మ అమ్మవారి జాతర 17, 18, 19 జరగనున్న సందర్భంగా ఉత్సవా ల ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, బస్సు సౌకర్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని ఆదేశించారు. జాతర సమయంలో భక్తులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన మొదకొం డమ్మ అమ్మవారి జాతరను "రాష్ట్ర పండుగ"గా ఘనంగా నిర్వహిం చేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం పాడేరు పట్టణంలో అన్న కాంటీన్‌ను ప్రారంభించారు. పేదలు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు 5 రూపాయలకే ఆహారం అందించడమే అన్న కాంటీన్ లక్ష్యమని తెలిపారు.

# ఇంటర్‌లో సత్తా చాటిన అంబేద్కర్ గురుకులాలు

- సీనియర్స్‌లో 92 శాతం,
- జూనియర్స్‌లో 87 శాతం ఉత్తీర్ణత
- విద్యార్థులకు మంత్రి డోలా అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఇంటర్ ఫలితాల్లో అంబేద్కర్ గురుకులం విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్‌లో 92 శాతం, జూనియర్ ఇంటర్లో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్‌లో 3 వేల మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విద్యార్థులను అభినందించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. విద్యార్థులు, సిబ్బందికి అభినందనలు. అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో పేద విద్యార్థుల కు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేద పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్న సీఎం చంద్రబాబు సంకల్పంతో నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. పేద పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎంత ఖర్చు అయినా మా ప్రభుత్వం భరిస్తుంది. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

# పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● ఎచ్చెర్లలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి**



శ్రీకాకుళం (చైతన్యరథం): పేద ప్రజల ఆహార భద్రత కై, పోషక ఆహారం అందించడమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావుతో కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, జె. ఆర్. పురం హెడ్ క్వార్టర్‌లో "అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... పేద ప్రజల ఆకలి తీర్చడంతోపాటు, పోషక ఆహారం అందించడమే ప్రధాన ధ్యేయంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా 60 అసెంబ్లీ నియోజకవర్గాలలో పేద ప్రజల సంక్షేమానకై, ఆహార భద్రతకై 62 నూతన "అన్న క్యాంటీన్లు"ను ప్రారంభించడం చిరస్మరణీయమన్నారు. 2019-2024 మధ్య కాలంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పేదవాడు కడుపునిండా భోజనం చేస్తే చూడలేకపోయిందని, అన్న క్యాంటీన్‌లను రద్దుచేసి పేద ప్రజలకు ద్రోహం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరోసారి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అంటే కేవలం పాలన మాత్రమే కాదు, ప్రజల ఆకలి తీర్చడం కూడా ఒక బాధ్యత అని సీఎం తన చర్యల ద్వారా నిరూపించారని, ఆకలి అనేది ఎంత బాధాకరమో, ఒక పేద మనిషి రోజుకు ఒక పూట అన్నం కోసం పడే కష్టం ఎంత తీవ్రమో మనందరికీ తెలుసునని అన్నారు.

# పేదలకు పట్టెడన్నం పెట్టడమే కూటమి ధ్యేయం

**●రంపచోడవరంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం**

**●పాల్గొన్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల**



రంపచోడవరం (చైతన్యరథం): పేదలకు కడుపు నిండా పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం బాధ్యతగా ముందుకు సాగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరంలో బుధవారం అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె అన్నా క్యాంటీన్‌ను పోలవరం జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఐటిడి బచ్చు స్మరణ రాజ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆలోచనే పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే నిజమైన స్వాతంత్రం అని ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా ఆయన ఆనాడు కిలో 2 రూపాయలకు బియ్యం పథకం తీసుకువచ్చి పేదల పక్షపాతి అయ్యాడన్నారు. దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో 15 ఆగస్టు 2024లో అన్నా క్యాంటీన్ పథకం తీసుకురావటం జరిగిందన్నారు. దానిలో భాగంగా 207 అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కేవలం రూ. 5లకే అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కార్మికులకు, విద్యార్థులకు, అన్నార్తులకు, పేదలకు ఇలా అనేక వర్గాల వారికి చాలా ఉపయోగపడుతుందన్నారు.

# వేసవి ఉధృతి ఎదుర్కొనేందుకు స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించాలి : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం (చైతన్యరథం): ఈ ఏడాది వేసవి ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎండ బారిన పడకుండా ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వడగల్పులు, అధిక ఉష్ణోగ్రత ఎంతో కూడిన ప్రతికూల వాతావరణం వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పార్వతీపురం లైన్స్ క్లబ్ సభ్యులు కార్యవర్గం ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని వారి స్ఫూర్తితో, తాను కొంత మొత్తం నగదు వారికి అందించానని, వేసవి మొత్తం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, అలాగే పట్టణంలో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు వేసవి తాపం నివారించేందుకు సేవలు ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి బ్రాండింగ్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత చాటిచెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కేవలం ఒక నగరం పేరుగానే కాకుండా, రాష్ట్ర పరిపాలనా ముద్రగా అమరావతిని ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ఈ అడుగు వేసింది. ఇకపై ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి అధికారిక ఉత్తర్వు (G.O.), ఫైళ్లు, నోట్ షీట్లలో రాజధాని పేరును తప్పనిసరిగా 'అమరావతి' అని మాత్రమే పేర్కొనాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. రాజధాని పేరును ఇంగ్లీషులో రాసేటప్పుడు ఇప్పటివరకు విభిన్న రకాల స్పెల్లింగ్‌లు వాడుకలో ఉన్నాయి. ముఖ్యంగా చివరలో Thi అని కొందరు, Ti అని మరికొందరు రాయడం వల్ల కొంత గందరగోళం నెలకొనేది. ఈ అయోమయానికి స్వస్తి పలుకుతూ, ప్రభుత్వం ఒక ప్రామాణిక స్పెల్లింగ్‌ను (Standardized Spelling) ఖరారు చేసింది. ఇక నుంచి Amaravathi కి బదులుగా 'Amaravati' అని మాత్రమే రాయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ మార్పు ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అమరావతి పేరుకు ఒకే రకమైన గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. పరిపాలనా సౌలభ్యం, స్పష్టత కోసం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి రానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని శాఖల అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు, సచివాలయ విభాగాలకు ఆదేశాలు పంపారు. గతంలో కొన్ని సందర్భాల్లో రాజధాని పేరు ప్రస్తావనలో అస్పష్టత ఉండేదని, కానీ ఇకపై అన్ని ప్రభుత్వ నోట్స్ అమరావతి పేరుతోనే ఉండాలని ఆదేశించడంతో, రాష్ట్ర పరిపాలన అంతా రాజధాని కేంద్రంగానే పక్కాగా సాగుతుందనే బలమైన సంకేతాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి పంపింది.

# కొత్తవలసలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపీ శ్రీ భరత్



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం జిల్లా కొత్తవలసలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ రామసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో కలిసి అన్న క్యాంటీన్లో భోజనాలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కొత్తవలసలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొత్తవలస మండల పరిషత్ కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# అత్యంత ఆకర్షణీయంగా త్రిశూల్‌ను తీర్చిదిద్దాలి : ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కైలాసగిరిపై పర్యాటకులను ఆకర్షించేలా రూపుదిద్దుకుంటున్న త్రిశూల్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం ఉదయం కైలాసగిరిపై త్రిశూల్ నిర్మాణ పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఈ నెలాఖరులోగా త్రిశూల్‌ను ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రిశూల్ పరిసరాలు మరింత సుందరంగా ఉండేలా పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. సందర్శకులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని, బెంచీలు, తాగునీరు వంటి సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. సందర్శకులను ఆకర్షించే విధంగా శివ లింగాకార నమూనాలో వర్టికల్ గార్డెనింగ్ పెంపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సిసి కెమెరాలను అమర్చాలని సూచించారు. అధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ఈ ప్రాంతం మొత్తం తీర్చిదిద్దాలని సూచించారు. వేసవి సెలవులు నేపథ్యంలో కైలాసగిరికి వచ్చే సందర్శకులు పెరిగే అవకాశం ఉందని, అందువల్ల ఘాట్ రోడ్డు ఆఖరి మలుపు నుంచి తెలుగు మ్యూజియం వరకు నిర్మించిన రహదారిని సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఘాట్ రోడ్డులో అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



టెక్కలి (చైతన్యరథం): నిత్యం క్షణం తీరిక లేకుండా ప్రజాసేవలో నిమగ్నమై ఉండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈసారి మాత్రం తన బిజీ షెడ్యూల్‌కి విరామం ఇచ్చి చిన్నారుల మధ్యకు వచ్చారు. టెక్కలి పర్యటనలో భాగంగా ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి మనసులు గెలుచుకున్నారు. పిల్లలతో సరదాగా మాట్లాడి, వారి చదువులు, ఆశయాల గురించి తెలుసుకున్న మంత్రి... అనంతరం వారితో మమేకమై నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. మంత్రి తమతో కలిసి భోజనం చేయడం చూసిన చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సాధారణంగా ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలా తమ మధ్యకు వచ్చి కలిసిపోవడం తమకు ఎంతో ఆనందంగా అనిపించిందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్శనతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గంజాయికి అడ్డుకట్ట : స్పీకర్ అయ్యన్న

విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజా భాగస్వామ్యంతో గంజాయి, మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయవచ్చని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలోని గొలుగొండలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత, విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టితో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నం ప్రాంతంలో గొలుగొండ, నాతవరం, రోలుగుంట మండలాల్లో గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతోందన్నారు. ఈ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు. పాకలపాడు గ్రామంతో పాటు గంజాయి రవాణా సాగుతున్న గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలీసులు తనిఖీ చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా గంజాయి అక్రమార్కులపై పోలీసులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# ఐక్యంగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకువెళదాం

**●ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యేలతో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వాన్ని, తెలుగుదేశం పార్టీని ప్రజలకు చేరువ చేద్దామని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, అనూరాధ వారి గృహంలో ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్యేలతో ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. గద్దె దంపతులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్‌సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, డీఎస్సీ ప్రకటన, పీ-4 పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, తాజాగా గ్రామాల్లో సైతం 'అన్న క్యాంటీన్ల'ను ప్రారంభించుకున్నామని చెప్పారు. అమరావతికి రాష్ట్ర రాజధానిగా పూర్తి స్థాయిలో చట్టబద్దత కూడా కల్పించారని అన్నారు. ఇప్పటికే జిల్లాలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించుకుని ముందుకు వెళదామని అన్నారు. సమావేశం అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఎమ్మెల్యేలను సత్కరించారు.

# అన్నార్తుల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్

**● జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక గోకవరం రోడ్డులో పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు 600 మందికి ఐదు రూపాయల భోజనం టికెట్స్ తీసుకుని వచ్చిన వారందరికీ భోజనం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... అన్న నందమూరి తారకరామారావు నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశంపార్టీ పనిచేస్తుందని నిరూపించారని అన్నారు. కూడు, గుడ్డ, నీడ నినాదంతో టీడీపీని ప్రారంభించుకున్నామని 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఐదు రూపాయలకే టిఫిన్, భోజనం, రాత్రికి భోజనం ఇలా మూడు పూటలా అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని అన్నారు. జగ్గంపేటలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో ఐదు సంవత్సరాల పాటు ప్రతి సోమవారం 500 మందికి ఉచిత భోజనం నిర్వహించామని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేటకు అన్నా క్యాంటీన్ మంజూరు చేయటంతో పేదల ఐదు రూపాయలకే భోజనం దొరుకుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు : ఎమ్మెల్యే వసంత

**● ఆకలితో ఎవ్వరూ అలమటించరాదన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం**



మైలవరం (చైతన్యరథం): పేదోళ్లకు కూటమి ప్రభుత్వం పట్టెడన్నం పెడుతోందని, అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేస్తున్నారని, ఆకలితో ఎవ్వరూ అలమటించరాదన్నదే ఆయన ప్రధాన ధ్యేయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. పేదలతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... "పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ అన్న క్యాంటీన్లను మూసివేశారు. అయితే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభించింది. వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చేవారు, చిరు వ్యాపారులు, కార్మికులు, నిరుద్యోగులు, వలస కూలీలు ఇలా ఎందరో సంతృప్తిగా ఆహారాన్ని ఆరగిస్తున్నారు. గ్యాస్ ఇబ్బందులతో చిన్న హోటళ్లు ప్రస్తుతం తెరచుకోని పరిస్థితుల్లో ఎందరికో అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తున్నాయి. కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదు. ఒక్కొక్కరికి మూడు పూటలా ఆహారం అందించేందుకు ఖర్చు రూ.90లు అవుతుండగా కేవలం రూ.15 వసూలు చేస్తూ మిగిలిన రూ.75 ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తోంది. ఒక్కో అన్న క్యాంటీన్‌లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక వైపు భానుడు ప్రతాపం... మరోవైపు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి.. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండటంతో.. ప్రజలు బయట తిరగడానికే భయపడుతున్నారు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో దాదాపు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ శాఖ.. ఏపీ, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది.. తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని తెలిపింది.. ఎండలతోపాటు.. అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ -- యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి దిశగ గాలులు వీస్తున్నాయి. శుక్రవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముంది.

# లోకేశ్ సారథ్యంలో తెలుగుదేశం 3.0 వెర్షన్

**●భవిష్యత్‌లో రాజకీయ పార్టీల నిర్మాణ తీరును మార్చే గొప్ప క్రియేషన్ కానుంది : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "లోకేశ్ సారథ్యంలో అవతరించిన తెలుగుదేశం 3.0 వెర్షన్ భవిష్యత్‌లో రాజకీయపార్టీల నిర్మాణ తీరును మార్చే సరికొత్త క్రియేషన్ కానుంది. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి దారి చూపితే... లోకేశ్ ఆలోచనలు పాలనలో, పార్టీలో పారదర్శకత, వేగం పెంచుతాయి. టీడీపీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేశ్ నాయకత్వంలో పార్టీ క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతమవుతుంది. అదే సమయంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కేడర్‌ను సమన్వయం చేయడం ద్వారా మున్ముందు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్మాణంలో లోకేశ్ ప్రధాన భూమిక పోషించనున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయతీలకు మారుపేరైన కార్యకర్తలనే లాంచ్ పాడ్‌ల అమరికతతో టీడీపీని లోకేశ్ మరింత శక్తివంతమైన పొలిటికల్ మిస్సైల్‌గా మార్చనున్నారు. తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ఎంపికలో యువనాయకుడు, మంత్రి నారా లోకేశ్ సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, మహిళా ప్రాతినిధ్యానికి సముచిత ప్రాధాన్యత కల్పించారు. కార్యకర్తే అధినేత.. కష్టేఫలి అన్న మాటల్ని ఆచరణలో పెట్టడం ద్వారా.. కార్యకర్తల కష్టం.. కన్నీరు.. కఠోరశ్రమ, ప్రాణత్యాగాలకు నిజమైన గుర్తింపు కల్పించారు. కొత్త కమిటీల ఎంపిక ద్వారా... 2029 ఎన్నికల్లో తిరుగులేని విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణుల సేవల్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువనేత నిర్ణయించారు. నూతన కమిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం పెంచిన లోకేశ్.. ఆయా వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి టీడీపీ ఎల్లప్పుడూ కట్టుబడే ఉంటుందని స్పష్టమైన సంకేతాలిచ్చారు. టీడీపీ శ్రేణులు.. పార్టీ నిర్మాణం, బలోపేతంలో చూపే పట్టుదల.. నిబద్ధత.. నిజాయతీలను మిత్రపక్ష పార్టీల మైత్రిబంధం బలోపేతంలోనూ చూపాలన్నదే లోకేశ్ అభిలాష. ఇప్పటివరకు టీడీపీ సిద్ధాంతాలు.. అభివృద్ధి, సంక్షేమ నమూనాను కాపీకొట్టిన పార్టీలు నాయకులు... ఇకపై తమ పార్టీల నిర్మాణంలో లోకేశ్ ఐడియాలజీని అనుకరిస్తారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియామకం

**●గుంటూరు పశ్చిమలో పండుగ వాతావరణం**



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియమితులైన సందర్భంగా నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఎమ్మెల్యే చూపుతున్న అంకితభావం, ప్రజాసేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషి కారణంగానే ఈ గౌరవం దక్కిందని నేతలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొత్తపేటలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో కొత్తపేట బస్టాండ్ సెంటర్ సమీపంలో గ్రామీణ పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 62 అన్నా క్యాంటీన్లు ప్రారంభమైన నేపథ్యంలో కొత్తపేటలో కూడా అన్నా క్యాంటీన్ అందుబాటులోకి రావటం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభం రోజున ఎమ్మెల్యే బండారు కుమారుడు కృష్ణ సందీప్ పుట్టినరోజు పురస్కరించుకుని అన్నా క్యాంటీన్ నిర్వహణకు ఆ రోజు అయ్యే సుమారు 14,000 వేల ఖర్చును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మీడియాతో మాట్లాడుతూ, పేదల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న భావనతో కనీస అవసరాలైన తిండి, బట్ట, నివాసం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయాలను తాము కొనసాగిస్తూ పార్టీ ప్రజల అభ్యున్నతి కోసం తాము పనిచేస్తామన్నారు.

# నారా లోకేష్ నాయకత్వం.. పార్టీ ఉజ్వల భవిష్యత్తుకు సంకేతం : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు అని, ఇది సరికొత్త చరిత్రకు నాంది అని ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోకేష్ నియామకం పట్ల వినుకొండ నియోజకవర్గ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నందమూరి తారకరామారావు వారసత్వం, చంద్రబాబునాయుడు రాజకీయ పాఠశాలలో పెరిగిన లోకేష్, తన స్వయంకృషితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రత్యర్థుల విమర్శలను తన పనితీరుతోనే తిప్పికొట్టిన నాయకుడని, ‘యువగళం’ పాదయాత్ర ద్వారా కుప్పం నుండి ఇచ్చాపురం వరకు 3,132 కిలోమీటర్లు నడిచి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని గుర్తుచేశారు. ఈ యాత్రే 2024 ఎన్నికల్లో మంగళగిరిలో 91,413 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడానికి పునాది వేసిందని, ఓటమిని పాఠంగా మార్చుకున్న ఆయన రాజకీయ దృఢత్వం అభినందనీయమని పేర్కొన్నారు. పేదల సంక్షేమంపై చంద్రబాబునాయుడు ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను జీవీ ఆంజనేయులు కొనియాడారు. ముఖ్యంగా పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడం చంద్రబాబునాయుడు ఆదర్శవంత పాలనకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రిగా లోకేష్ సైతం గూగుల్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చాలనే స్పష్టమైన విజన్‌తో ఆయన ముందుకు సాగుతున్నారని చెప్పారు.

# అమరావతిపై విషం చిమ్మితే రాష్ట్రంలో వైసీపీ కనుమరుగు

- ●జగన్ తీరు ‘ముత్యాలముగ్గు’ సినిమాలో రావుగోపాలరావులా ఉంది
- ●చుట్టూ చిడతల భజన బృందం.. అంతా మావిగాన్ అంటూ రోత పలుకులు పలుకుతున్నారు
- ●సుజనా ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిరూపించకపోతే సాక్షిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- ●విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మండిపాటు



విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకుల తీరుపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజధాని అమరావతిని ‘మావిగన్’ అని సంబోధిస్తూ జగన్ అపహాస్యం చేయడం ఆయన అహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు. బుధవారం విజయవాడలోని గురునానక్ కాలనీలో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి వ్యవహారశైలి ‘ముత్యాలముగ్గు’ సినిమాలో రావుగోపాలరావు పాత్రను తలపిస్తోందని, ఆయన ఏం మాట్లాడినా ‘తానా అంటే తందానా’ అనే చిడతల భజన బృందం చుట్టూ చేరిందని ఎద్దేవా చేశారు. అమరావతిని, ప్రజలను అవమానించేలా జగన్ నోటి వెంట వస్తున్న రోత పలుకులను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు. విజయవాడలో కార్పొరేటర్‌గా కూడా గెలవలేని ఓ నాయకుడు తమపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని, గతంలో మీ తండ్రి తెలుగుదేశం పార్టీ గురించి, అమరావతి గురించి ఏం మాట్లాడారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని గుణదల వైసీపీ నాయకుడికి హితవు పలికారు. విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధికి అమరావతి ప్రాణాధారమని, కానీ గత ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని ఎంపీ విమర్శించారు. గుణదల ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని అడ్డుకుని ప్రజలకు ఇబ్బందులు కలిగించింది వైసీపీ నాయకులేనని, తాము అధికారంలోకి వచ్చిన త్వరలోనే ఆ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రాజెక్టులు ప్రారంభిస్తామని చిన్ని స్పష్టం చేశారు.

తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్యావల దేవదత్ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్లు వస్తున్న ఆరోపణలను ఎంపీ శివనాథ్ ఆయన తీవ్రంగా ఖండించారు. గత ఎన్నికలకు ముందు నుంచే తిరువూరు ఇన్‌ఛార్జిగా దేవదత్ ఉన్నారని, దేవదత్ ప్రజలకు సేవ చేసేందుకు సొంత నిధులు ఖర్చు పెట్టారని ఆయనతో ఒక్క రూపాయి కూడా లావాదేవీ తనకు లేదన్నారు. కొందరు నాపై బురద జల్లేందుకు ఓ ఛానల్, ఓ పత్రిక ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ పత్రిక ‘సాక్షి’ నిరంతరం అబద్ధపు వార్తలతో తనపై విషం చిమ్ముతోందని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన రాజకీయ గురువు, మార్గదర్శి అయిన కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఫోన్‌ను తాను ట్యాప్ చేసినట్లు రాసిన వార్తల్లో కనీసం నిజం లేదన్నారు. దీనిపై ఇప్పటికే సాక్షి పత్రికపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశామని, ధైర్యముంటే ఆధారాలు బయటపెట్టాలని సాక్షి యాజమాన్యంను సవాల్ చేశారు.

# పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉంది

- పామర్రు టౌన్‌లో అన్నా కాంట్యీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వర్ల



పామర్రు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానస పుత్రిక అయిన అన్నా క్యాంటీన్‌ను నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. జానెడు పొట్ట కోసం ప్రతి వ్యక్తి జీవిస్తారని, అలాంటి సమయంలో పేద ప్రజల ఆకలి తీర్చే మంచి కార్యక్రమం అన్నా క్యాంటీన్ ఏర్పాటు శుభపరిణామమన్నారు. ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీర్చాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనని, గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు మూసివేసిన సమయంలో, దాతల సహకారంతో మరియు సొంత ఖర్చులతో సంవత్సరం పాటు అన్నా క్యాంటీన్‌ను నిర్వహించామని అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్న మాకు, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ అడ్డుతగులుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని, గత ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన వల్లూరుపల్లి చక్రవర్తిని మాజీ ఎమ్మెల్యే ఇబ్బందులకు గురి చేసినప్పటికీ, సంవత్సరం పాటు స్థలాన్ని అందించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# జూన్ నాటికి డంప్ యార్డులు మొత్తం క్లీన్ చేయాలి

- ●జూలై నాటికి ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు ప్రారంభించాలని ఏజన్సీలకు ఛైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని లెగసీ వేస్ట్‌ని వెంటనే తొలగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రైవేటు ఏజన్సీలను ఆదేశించారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) బి.అనిల్ కుమార్‌రెడ్డితో కలిసి ప్రైవేటు ఏజన్సీల ప్రతినిధులతో వివిధ పనులు జరుగుతున్న తీరును పట్టాభిరామ్ సమీక్షించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, రవాణా సౌకర్యాలు, ఆర్డీఎఫ్(ఘన వ్యర్థాల నుంచి మండే పదార్థాలను వేరుచేయడం), ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు, వాటి కోసం స్థలాల సేకరణ, ఆయా ప్రదేశాలలో మట్టిని ల్యాబ్‌లకు పంపించడం... మొదలైన విషయాలను లోతుగా సమీక్షించారు. తిరుపతి, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, రాజంపేట, ఆదోని, పార్వతీపురం, పాలకొల్లు, నిడదవోలు... తదితర నగరాలు, పట్టణాలలో పరిస్థితులను ఏజన్సీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఏజన్సీలు మందకోడిగా పనులు చేయడం పట్ల ఛైర్మన్ పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో పారిశుధ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిపెట్టారని, పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. కొన్ని చోట్ల లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించకుండా, దానిపైనే ఫ్రెష్ వేస్ట్ వేస్తున్నారని తెలుసుకుని, అది సరైన పద్ధతికాదని చెప్పారు. డంప్ యార్డుల నుంచి తొలగిస్తున్న లెగసీవేస్ట్‌ని ఎక్కడికి తరలిస్తున్నారో ఆ వివరాలను కూడా రిపోర్ట్‌లో పొందుపరచాలన్నారు. ఎక్కడైతే ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు భూముల లభ్యత సమస్య ఉందో, ఆయా జిల్లాల కలెక్టర్లతో, ఎమ్మెల్యేలతో తాను మాట్లాడతానని ఛైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో 38మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల రూపాయల విలువైన చెక్కులను కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెం గ్రామంలో స్వయంగా వారి ఇంటీ వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని CMRF చెక్కులను అందజేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన భోజనం అందించేందుకే అన్నా క్యాంటీన్లు



వేమూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో భట్టిప్రోలు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ మహోత్సవంలో నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని... పేదలకు అన్నం వడ్డించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజారోగ్య సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో, APCRDA నిధుల సహకారంతో రూ.61 లక్షల అంచనా వ్యయంతో ఈ అన్నా క్యాంటీన్ నిర్మించడం జరిగిందని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పేదల ఆకలి తీర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఒకేరోజు 62 గ్రామీణ అన్నా క్యాంటీన్లు ప్రారంభం కాగా, మొత్తం సంఖ్య 269కి చేరుకున్నాయని, ఇప్పటికే పురపాలక సంస్థలు మరియు నగరాల్లో 207 క్యాంటీన్లు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ సేవలు విస్తరించడం ద్వారా మరింత మంది పేదలకు మేలు కలుగుతుందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజూ సుమారు 2.10 లక్షల మంది పేదలకు భోజనం అందుతోందని, ఇప్పటి వరకు 8.80 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రూ.243 కోట్లు ఖర్చు చేయగా, గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా ప్రారంభమైన క్యాంటీన్ల కోసం ఏడాదికి మరో రూ.58 కోట్లు వ్యయం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణను ప్రాధాన్యంగా తీసుకుని పేదల సంక్షేమానికి కట్టుబడి చర్యలు చేపట్టారు. 2024 ఆగస్టు 15న తొలి విడతలో 100 క్యాంటీన్లు ప్రారంభించి, దశలవారీగా వాటి సంఖ్యను పెంచుతూ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం జరిగిందని నక్కా ఆనందబాబు తెలిపారు.

# పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పనే టీడీపీ విధానం

## కోవూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీకి పునాది అని, ఆ ఆశయ సాధనలో భాగంగానే పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. అన్న క్యాంటీన్లో భోజనం చేసేందుకు వచ్చిన వారికి ఆమె స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి అక్కడే భోజనం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాడు అన్న ఎన్టీఆర్ ఇచ్చిన కూడు, గూడు, గుడ్డ నినాదమే నేడు పేద ప్రజల కోసం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్ఫూర్తినిచ్చిందన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టిందని నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వీటిని పునరుద్ధరించి రోజుకు సుమారు 2 లక్షల 10 వేల మంది ఆకలి తీరుస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. కోవూరులో అన్నా క్యాంటీన్ లేదని గతంలో చాలా బాధపడ్డానని సీఎం చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో క్యాంటీన్ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల నుంచి ఆసుపత్రి పనుల కోసం, ఇతర అవసరాల కోసం కోవూరు వచ్చే పేదలకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడం ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సేవలో ముందుంటానని ఆమె స్పష్టం చేశారు. తనకు పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన పొలిట్ బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.




# సీఎం చంద్రబాబు పాలనలోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

## నెల్లూరు, కృష్ణపట్నం రోడ్డుకు శంకుస్థాపన చేసిన రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధనరెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, ధనలక్ష్మీపురంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు, కృష్ణపట్నం రోడ్డుకు ఆర్ అండ్‌బీ మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. గత వైసీపీ పభుత్వం ప్రభుత్వం రోడ్లను భ్రష్టు పట్టిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్లను గుంతలు లేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దామని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. యువనేత నారా లోకేష్ పరిశ్రమలు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంటే జగన్ మోహన్ రెడ్డి పరిశ్రమలు వద్దు అంటున్నారన్నారు. గత ప్రభుత్వ విధానాలతో దివాళాతీసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నేడు సీఉఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమంతో పరుగులు పెట్టిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు రూరల్ లో చరిత్ర సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామన్నారు. అడిగిన వెంటనే అనేక రోడ్లకు నిధులు కేటాయిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో సాఫల్యానికి ఓర్పు, సహనమే పునాదిరాళ్లు



కడప (చైతన్యరథం): పరీక్షలు.. ఫలితాలు.. కేవలం విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేసే ప్రక్రియ మాత్రమే. అది వ్యక్తిత్వాన్ని, భవిష్యత్తును నిర్ణయించేవి కాదు. ఆశించిన ఫలితం రానంత మాత్రాన జీవితం ముగిసిపోయినట్లు కాదు. మార్కుల వేటలో పడి మనసును గాయపరచుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. 'కెరటం నాకు ఆదర్శం.. లేచి పడుతున్నందుకు కాదు పడినా లేస్తున్నందుకు.. అనే స్వామి వివేకానంద మాటల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాల్సిన తరుణమిది. ఫలితాల సమయంలో విద్యార్థుల కన్నా తల్లిదండ్రుల పైనే ఎక్కువ బాధ్యత ఉంటుంది. పిల్లలపై ఒత్తిడి పెంచే మాటలు వద్దు. మార్కులే తమ పరువు ప్రతిష్ఠ అనుకోవద్దు. ఇతరులతోనూ పోల్చవద్దు. పరీక్షలు పూర్తయి ఫలితాలూ వెలువడిన క్రమంలో భవిష్యత్తుపై మరింత భరోసాగా ముందుకెళ్లాల్సిన విషయాలపై చర్చించాలి తప్ప లోపాలను ఎత్తిచూపకూడదు. ప్రతి ఓటమి ఓ కొత్త పాఠం నేర్పుతుంది. విజయానికి దారి ఇస్తుంది. కెరీర్ అంటే కేవలం ఇంజినీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదు. వందల కొద్ది వినూత్న కోర్సులు, ఉపాధి మార్గాలు ప్రస్తుత సమాజంలో ఉన్నాయి. పరీక్షల్లో నెగ్గకుంటే మరో మార్గంలో రాణించే అవకాశం తప్పకుండా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి.ఆశించిన ఫలితం రాకపోతే విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు లోనుకావాల్సిన అవసరం లేదని, విశాల ప్రపంచంలో విస్తృత అవకాశాలు ఎన్నో ఉన్నాయని. విఫలమైన చోటే విజయానికి దారులు వెతుక్కోవాలని సూచిస్తున్నారు కడప కోటిరెడ్డి ప్రభుత్వ (ఎస్కేఆర్ అండ్ ఎస్ కేఆర్) మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా. ఉత్తమ ఫలితాలకు ఉప్పొంగడం, ఆశించినంత రాకుంటే నిరాశ చెందడం సరికాదని చెబుతున్నారు. ఆసక్తి ఉన్న రంగంలో మరింతగా ముందడుగులు వేసేందుకు నిరంతరం ప్రయత్నించాలని సూచిస్తున్నారు.



# మంత్రి లోకేశ్‌కు శుభాకాంక్షలు

## ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్




ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ రాష్ట్ర, పోలిట్ బ్యూరో కమిటీలను ప్రకటించిన సందర్భంగా ఒంగోలు, భాగ్యనగర్‌లోని టూరిజం క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, విజనరీ లీడర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న నారా చంద్రబాబు నాయుడుకు యువగళం పాదయాత్రతో రాష్ట్రంలోని యువతని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, పార్టీని బలోపేతం చేస్తూ కష్టపడి పని చేసిని యువనాయకుడు మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అధినాయకుని ఆలోచన విధానాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా పదవి వచ్చిన సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్‌ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఎక్కడో ఒక చోట పోటి చేయాలని ఆశించి నా అభ్యర్థిత్వాన్ని పార్టీ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. వారు స్పందిస్తూ మీ యొక్క పని తనం మాకు తెలుసు ముందు పార్టీకి పని చేయండి పార్టీ అధికారంలో రాగానే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చిన అధిష్టానం జాతీయ ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. శక్తి మేరకు పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా బినాకు ఈ పదవి లభించేందుకు సహకరించిన మంత్రివర్యులు, జిల్లాలోని శాసనసభ్యులు, పార్టీ ఇన్చార్జిలు పార్టీ ముఖ్య నాయకులకు జిల్లా నాయకులూ అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ మోడల్ స్కూల్లో మంత్రి లోకేష్ ముద్ర

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): ఇంటర్ ఫలితాలలో దర్శి ప్రభుత్వ మోడల్ స్కూల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించిన దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విద్యార్థులను అభినందించారు. విద్యాశాఖ మంత్రిగా విద్యావంతుడు, విజనరీ ఉన్న నేత లోకేష్ కావడంవల్ల విప్లవాత్మకమైన మార్పులు చూస్తున్నామన్నారు. క్లాసుల్లో సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టి సాంకేతికతను పెంపొందించి సరైన వసతులు, మంచి భోజనం ఇలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని లోకేష్‌ను ఆమె కొనియాడారు. అనేకసార్లు మోడల్ స్కూల్‌కి వెళ్లానని మంచి వాతావరణం ఉందని, మంచి భోజనం అందుతుందని చిన్నచిన్న లోపాలను అప్పటికప్పుడు సరిదిద్దుకొని ముందుకు వెళ్లడం వల్లే మంచి ఫలితాలు చూస్తున్నామని అన్నారు. మంచి ఫలితాలు రావడానికి నిరంతరం కృషిచేసిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా అభినందించారు. దర్శి మోడల్ స్కూల్ వలె అన్ని పాఠశాలలు అన్ని గురుకుల పాఠశాలలు స్ఫూర్తిగా తీసుకొని ఫలితాలను సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో దర్శి మోడల్ స్కూల్ చైర్మన్ గోపిశెట్టి అనూష, దర్శి టీడీపీ టౌన్ అధ్యక్షులు చిన్నా, సానే సుబ్బయ్య, స్కూల్ వార్డెన్లు ఉన్నారు.



# యువనేత నారా లోకేశ్ నియామకం వేళ..



## మంత్రులు, ఎమ్మెల్యేలు టీడీపీ శ్రేణుల ఆనందహేల!

రాయదుర్గం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాబును నియమించడం పట్ల ఆపార్టీ నాయకులు రాయదుర్గం నియోజకవర్గంలో సంబరాలను వైభవంగా నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డీ హీరేహాళ్ మండలం గుడిసెలపల్లి గ్రామంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చుతూ కార్యకర్తల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. లోకేష్ బలమైన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరో 30 ఏళ్లపాటు మరింత పటిష్టపడుతూ ముందడుగు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు లోకేష్ అని ప్రశంసించారు. యువగళం ద్వారా అన్ని వర్గాల వారితో నేరుగా మమేకం కావడంతో పాటు జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్, కాలవ సన్నన్న, కురుబ హనుమంతు, టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, సోమన్న గౌడ్, నారాయణ స్వామి, ఆది,కడ్డిపూడి మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు బాధితుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం



## కదిరి ఎమ్మెల్యే కందికుంట, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

కదిరి రూరల్ (చైతన్యరథం): కుమ్మరమండ్లపల్లిలో పేలుళ్లలో మృతి చెందిన నలుగురికి కుటుంబాలకి ఒక్కొక్కరికీ 5 లక్షల పరిహారం ప్రభుత్వం తరపున అందిస్తున్నట్లు జిల్లా కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. బుధవారం కదిరి తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విలేకరులతో మాట్లాడారు. కుమ్మరవాండ్లపల్లి లో జరిగిన సంఘటనపై విచారణ చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనంతపురం జిల్లా కేంద్రానికి తరలించామని, మరో 17 మంది గాయపడ్డారన్నారు. ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వం తరపున పక్క గృహాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకి కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతున్న బాధితునికి లక్ష రూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ 50,000 తన సొంతంగా ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ఉరవకొండలో మంత్రి పయ్యావుల ప్రజాదర్బార్



ఉరవకొండ (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వారి సమస్యలను శ్రద్ధగా విని వినతులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన వినతులను సత్వరంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు మంత్రివర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం ద్వారా మంత్రి వెల్లడించారు.

## చిరు వ్యాపారులకు మంత్రి భరోసా..

ఉరవకొండ పట్టణంలోని రహదారి పక్కన తాటి ముంజులను విక్రయిస్తున్న పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన చిరు వ్యాపారులతో కాసేపు కూర్చున్నారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. వారు ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు, వాటిని ఎక్కడ నుంచి తెస్తున్నారు, రోజు ఎంత విక్రయిస్తున్నారు, ఎంత ఆదాయం వస్తోంది, వాటిని రైతుల వద్ద నుంచి ఎంతకు కొంటున్నారు అన్న అంశాలను ఆరా తీసి.. మీ పిల్లలు ఏం చేస్తున్నారు, చదువుకుంటున్నారా లేదా అని వాకబు చేసి చిరు వ్యాపారుల అభివృద్ధికి తగిన చొరవ చూపుతామని వారికి భరోసా ఇచ్చారు.



# అంబరాన్నంటిన సంబరాలు



అనంతపురం (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పదవి అలంకరించిన వేళ అనంతలో సంబరాలు అంబరాన్నంటాయి. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం మారుమ్రోగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావుకి రెండోసారి అవకాశం రావడం పై ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టంగా ఉంటుందని భవిష్యత్తులో తిరుగులేని విజయాలతో దూసుకెళ్తుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కీలకమైన సమయంలో పల్లా శ్రీనివాసరావు విజయవంతంగా తన పాత్ర పోషించారని మరోసారి ఆయనకు పదవి ఇవ్వడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు.



రాప్తాడు మండల కేంద్రంలో అన్న కాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ ఆనాడు నందమూరి తారకరామారావు రావు 2 రూపాయలకే కిలో బియ్యం అందించారని ఈనాడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం 5 రూపాయలకే అన్న కాంటీన్‌లో భోజన వసతి కల్పిస్తున్నారని వెల్లడించారు.



ప్రొద్దుటూరులో నిర్వహించిన సమావేశంలో క్లస్టర్లు, బూత్ ఇన్‌చార్జీలు సమావేశంలో షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన తలారి ఆదినారాయణ, వడ్డే సిమెంట్ పోలన్న, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడిగా నియమింపబడిన రాయదుర్గానికి చెందిన మల్లికార్జునని నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

# మంత్రి లోకేశ్‌కు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల శుభాకాంక్షలు

అనంతపురం (చైతన్యరథం):నాటి యువగళం అడుగుల నుంచి నేటి అభివృద్ధి పరుగులు పెట్టించిన నాయకుడు నారా లోకేష్ అని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన జాబితాలో నారా లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిరాయత్ గౌస్ మొద్దీన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పి. కృష్ణకుమార్, పార్టీ సీనియర్ నాయకులు డిష్ ప్రకాష్, మున్వర్, తదితరులు పాల్గొన్నారు.






# క్యాన్సర్ చికిత్సలో అంతర్జాతీయ అడుగు

**బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, నెబ్రాస్కా మెడికల్ సెంటర్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం**

**నెబ్రాస్కా:** క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పెంపొందించే దిశగా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఒక ముఖ్యమైన అడుగు వేసింది. అమెరికాలోని ప్రసిద్ధ 'యూనివర్శిటీ ఆఫ్ నెబ్రాస్కా మెడికల్ సెంటర్' (UNMC)తో ఈ సంస్థ కీలక భాగస్వామ్యం కుదుర్చుకుంది.

**ముఖ్యాంశాలు:** ఈ రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో కింది ప్రయోజనాలు చేకూరనున్నాయి.

పరిశోధన సహకారం: క్యాన్సర్ వ్యాధిపై అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం.

నూతన సాంకేతికత: చికిత్స రంగంలో వస్తున్న కొత్త టెక్నాలజీపై వైద్యులకు శిక్షణ ఇవ్వడం.

సంయుక్త ప్రాజెక్టులు: ఇరు సంస్థల వైద్యులు కలిసి క్యాన్సర్ నివారణకు ఉమ్మడి ప్రాజెక్టులు చేపట్టడం.

విద్యార్థుల మార్పిడి: వైద్య విద్యార్థులు, యువ వైద్యులు ఇరు దేశాల్లోని ఆసుపత్రులను సందర్శించి అనుభవం గడించేలా 'ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్' నిర్వహించడం.

**కీలక నేతల చర్చలు:**

బసవతారకం ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ టి.సుబ్రహ్మణ్యేశ్వరరావు ఇటీవల నెబ్రాస్కాను సందర్శించారు. అక్కడ UNMC ఆంకాలజీ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ చంద్రకాంత్ ఆరె నేతృత్వంలోని బృందంతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

"ఈ భాగస్వామ్యం ద్వారా క్యాన్సర్ వైద్య రంగంలో ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని పంచుకోవడానికి, యువ వైద్యులను ప్రోత్సహించడానికి గొప్ప అవకాశం లభిస్తుంది."
– డాక్టర్ టి.సుబ్రహ్మణ్యేశ్వరరావు

## నెబ్రాస్కా తెలుగు సమితి విజ్ఞప్తి

ఈ పర్యటన సందర్భంగా నెబ్రాస్కా తెలుగు సమితి ఒక విందు ఏర్పాటు చేసింది. సమితి అధ్యక్షుడు కొల్లి ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వైద్యం మరింత చేరువ కావాలని కోరారు. ముఖ్యంగా ఆంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో నాలుగు ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రారంభించాలని బసవతారకం ఆసుపత్రి యాజమాన్యాన్ని అభ్యర్థించారు. తద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన పెరుగుతుందని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డాక్టర్ మాధురి ఆరె, డాక్టర్ ఫణితేజ్ ఆడిదం, క్రాంతి, కీర్తి సుధ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం అంతర్జాతీయ స్థాయిలో క్యాన్సర్ వైద్య అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవనుంది.







# 25న పటాస్కలాలో సాంస్కృతిక జాతర

**సెంట్రల్ ఓహియో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలకు ఏర్పాట్లు**

**ఓహియో:** సెంట్రల్ ఓహియో తెలుగు అసోసియేషన్ (HTA) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రవాస తెలుగువారందరినీ ఒకే చోటికి చేర్చి మన సంస్కృతీ, సంప్రదాయాలను చాటిచెప్పేలా కార్యక్రమాలను రూపొందించారు.

**ప్రముఖ కళాకారుల సందడి**

ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు ఆర్పీ పట్నాయక్ పాల్గొంటున్నారు. ఆయనతో పాటు ప్రముఖ గాయనీ, గాయకులు సందీప్ కురుపాటి, సృష్టి చిల్లా తమ గళంతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ కార్యక్రమానికి హెచ్‌టీఏ ప్రెసిడెంట్ రాజ్ వంటిపల్లి నేతృత్వం వహిస్తున్నారు.

వేడుకల్లో భాగంగా పలు ఆసక్తికరమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు:

డీజే రాశిఫలాలు, శ్రీఆంజనేయం

'ఆయ్... మేం గోదారోళ్లమండీ' (గోదావరి ప్రత్యేకతను చాటే ప్రదర్శన)

వసంత నృత్య పల్లవి, రమ్మ చిలకమ్మ

మహిళా శక్తి, జతిస్వరం, దేవేంద్ర సభ

స్వింగ్ దివాస్ (Swing Divas), (Rise, Rule N Rampage) వంటి విభిన్న ప్రదర్శనలు.

కార్యక్రమ వివరాలు:

తేదీ: ఏప్రిల్ 25 (శనివారం)

సమయం: ఉదయం 11 గంటలకు ప్రారంభం

వేదిక: లికింగ్ హైట్స్ హైస్కూల్ (Licking Heights High School), 4101 Summit Rd SW, Pataskala, OH 43062.

మరిన్ని వివరాల కోసం ఈ కింది వారిని సంప్రదించవచ్చు:

వర్షిని పత్తిపాటి: 614-619-7071

హారిక విసంపల్లి: 408-888-0615




పూజిత తుమ్మలపల్లి: 678-899-3949

నీలిమ యలమంచిలి: 614-327-6345

తెలుగు వారందరూ ఈ ఉగాది సంబరాలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సురక్షితంగా స్వదేశానికి వెళ్లండి

**ఏజెంట్ల చేతిలో మోసపోయిన తెలుగు కార్మికులకు ఎఫ్‌ఎన్‌సీఏ-మలేషియా కీలక విజ్ఞప్తి**

**మలేషియా:** ఫెడరేషన్ ఆఫ్ NRI కల్చరల్ అసోసియేషన్స్ మలేషియా (FNCA-మలేషియా) మలేషియాలో ఏజెంట్ల మోసాలకు గురై అక్రమంగా నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన తెలుగు కార్మికులకు అత్యవసర విజ్ఞప్తి చేసింది. మలేషియా ప్రభుత్వం తీసుకువచ్చిన PRM 2.0 (Program Repatriasi Migran 2.0) అమ్నెస్టీ కార్యక్రమం ముగిసేందుకు ఇక మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఏప్రిల్ 30న ముగుస్తుంది. ఈ PRM 2.0 డాక్యుమెంట్లు లేని ఓవర్‌స్టే అయిన విదేశీ కార్మికులకు తమ నివాసాన్ని చట్టబద్ధం చేసుకోవడానికి లేదా ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు లేకుండా సురక్షితంగా స్వదేశం వెళ్లడానికి చివరి అవకాశం అని FNCA-మలేషియా స్పష్టం చేసింది. "చాలా కాలంగా ఇలాంటి అవకాశం కోసం ఎదురుచూస్తున్న తెలుగు కార్మికులు భయం లేకుండా, గౌరవంగా స్వదేశం తిరిగి వెళ్లడానికి ఇది సువర్ణ అవకాశం. కానీ గడువు ముగిసేలోగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోకపోతే నిర్బంధం, భారీ జరిమానాలు జైలు శిక్ష వంటి తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుంది" అని FNCA-మలేషియా అధ్యక్షుడు బూరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.

## వారంలోగా టికెట్ కొనుగోలు చేయాలి

ఈ అమ్నెస్టీ కార్యక్రమం ద్వారా స్వదేశం వెళ్లే కార్మికులు 500 మలేషియా రింగ్గిట్ (సుమారు రూ.10వేలు) చెలించాల్సి ఉంటుంది. పాస్‌పోర్టు ఉన్నవారు పాస్‌పోర్టు, లేనివారు ఎమర్జెన్సీ ట్రావెల్ సర్టిఫికెట్ స్వయంగా వారంలోగా వెళ్లేందుకు విమాన టికెట్ కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. FNCA-మలేషియా, ఇతర తెలుగు ఎన్‌ఆర్‌ఐ సంఘాలు ప్రభావిత కార్మికులకు అప్లికేషన్ ప్రక్రియలో పూర్తి మార్గదర్శకత్వం డాక్యుమెంటేషన్ సహాయం అందిస్తున్నాయి. కార్మికులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బలంగా సూచిస్తున్నారు. ఈ అమ్నెస్టీ సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సహాయం కావాల్సినవారు FNCA-మలేషియా లేదా స్థానిక ఎన్‌ఆర్‌ఐ సంఘాలను తక్షణం సంప్రదించాలని కోరారు.






# బీహార్ సీఎంగా భాజపా నేత సమ్రాట్ చౌదరీ



## ప్రమాణం చేయించిన గవర్నర్ సయ్యద్ అతా హుసేన్

భాజపా సీనియర్ నేత సమ్రాట్ చౌదరీ బీహార్ 21వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ సయ్యద్ అతా హుసేన్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భాజపాకు చెందిన కీలక నాయకులు, కూటమి భాగస్వాములు పాల్గొన్నారు. బీహార్‌లో భాజపా నుంచి సీఎం పదవి చేపట్టిన తొలి నాయకుడిగా సమ్రాట్ చౌధరీ రికార్డు సృష్టించారు. రాజ్యసభకు ఎన్నికైన జేడీ(యూ) అధినేత నీతీశ్ కుమార్ మంగళవారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్‌కు ఆ పదవి కట్టబెట్టేందుకు భాజపా మొగ్గు చూపింది. ఈ క్రమంలోనే తాజాగా సమ్రాట్ బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు బిజేంద్ర ప్రసాద్ యాదవ్, విజయకుమార్ చౌదరీ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సామ్రాట్కు బీహార్ మాజీ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# కూతురు వైఫల్యం... కన్నతండ్రికి శాపం!

కనీస వేతనాలు అమలుచేయాలంటూ ఉత్తర్ ప్రదేశ్, గౌతమ్ బుద్ధనగర్‌లోని నొయిడాలో ఓ పరిశ్రమలో కార్మికులు చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గౌతమ్ బుద్ధనగర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మేధా రూపమ్ లక్ష్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "బెంగాల్లో శాంతిభద్రతలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్. జ్ఞానబోధ చేస్తుంటారు. కానీ పిల్లలకు మాత్రం ఆ అంశంపై కనీస విషయాలు బోధించలేదు పాపం. డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్గా ఉన్న ఆయన కుమార్తెకు న్యాయపరమైన నిరసనలను ఎలా ఎదుర్కోవాలో తెలియదు. సిగ్గుచేటు" అంటూ మొయిత్రా దుయ్యబట్టారు. ఈ పోస్టుతో మేధా గురించి నెటిజన్లు ఆరా తీస్తున్నారు. మేధా రూపమ్, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కుమార్తె గత ఆగస్టులో గౌతమ బుద్ధ నగర్‌కు తొలి మహిళా డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమితులై చరిత్ర సృష్టించారు. ఈ ఐఏఎస్ అధికారి... యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా 10వ ర్యాంకు సాధించారు. హాపుర్, కాస్గంజ్ డీఎంగా, గ్రేటర్ నొయిడా అథారిటీ అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పనిచేశారు. 2014 బ్యాచ్‌కు చెందిన షహరాన్‌పూర్‌లో పనిచేస్తోన్న మనీశ్ బన్సల్‌ను వివాహం చేసుకున్నారు. ఇటీవల కనీస వేతనాలు అమలుచేయాలంటూ ఓ పరిశ్రమకు చెందిన కార్మికులు చేపట్టిన ఆందోళన



హింసాత్మకంగా మారిన సంఘటనతో నొయిడాలోని రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దాంతో కార్మికుల సంక్షేమం కోసం మేధా పలు చర్యలను ప్రకటించారు. కార్మికులు సంయమనం పాటించాలని, హింస సమాధానం కాదని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ నిరసనలు తీవ్రరూపం దాల్చకుండా నియంత్రించలేకపోయారనే విమర్శను ఎదుర్కొంటున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) విషయంలో జ్ఞానేశ్ కుమార్, తృణమూల్ కాంగ్రెస్‌ల మధ్య విభేదాలు నెలకొన్నాయి. తృణమూల్ (సర్)కు వ్యతిరేకంగా ఢిల్లీలో పోరాటాన్ని చేపట్టింది. అలాగే సీఈసీ ఉద్వాసనకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.



# హింసాత్మక ఘటనలకు విరుగుడు

## కేరళ దేవాలయానికి రోబోటిక్ ఏనుగు బహుమానం

కేరళలోని దేవాలయానికి పెటా ఇండియా, అనితా డోంగ్రే ఫౌండేషన్ సంయుక్తంగా భారీ రోబోటిక్ ఏనుగును బహుమతిగా ఇచ్చారు. త్రిసూర్‌లోని శ్రీభద్రకాళీ విష్ణుమాయా ఆలయానికి 'పున్నక్కపరంబిల్ మహాదేవన్' అనే యాంత్రిక ఏనుగును అందజేసినట్లు పెటా పేర్కొంది. మలయాళ నూతన సంవత్సరమైన విషు వేడుకల సందర్భంగా.. భక్తుల సమక్షంలో దీనిని ఆవిష్కరించినట్లు తెలిపింది. ఆలయంలో నిర్వహించే వేడుకల్లో ఎలాంటిహింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా.. సురక్షితంగా నిర్వహించుకోవడానికివీలుగా దీనిని ఉపయోగించనున్నట్లు పేర్కొంది. కేరళ వ్యాప్తంగా వివిధ ఆలయాలకు పెటా అందించిన రోబోటిక్ ఏనుగుల్లో 'పున్నక్కపరంబిల్ మహాదేవన్' 14వది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ ఆలయాలకు 25 రోబోటిక్ ఏనుగులను బహుమతిగా ఇచ్చినట్లు పెటా తెలిపింది.

# టెక్ కంపెనీలకు నోటీసులు


## ఏఐని దుర్వినియోగంపై గూగుల్, మెటా ఇండియా, ఎక్స్‌లపై కోర్టు ఆగ్రహం



ప్రముఖ టెక్ కంపెనీలైన మెటా ఇండియా, గూగుల్, ఎక్స్, రెడిట్లకు గుజరాత్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏఐని దుర్వినియోగం చేసి సృష్టిస్తున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోలను ఈ ప్లాట్‌ఫామ్లో పలువురు వ్యాప్తి చేస్తున్నారని, వీటిని అడ్డుకోవాలని పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. మే 8వ తేదీలోగా నోటీసులకు సమాధానమివ్వాలని ఆదేశించింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తొలగించే విషయంలో మెరుగైన సమన్వయం కోసం సహయోగ్ పోర్టల్‌తో కలిసి పని చేయాలని ఆయా కంపెనీలకు సూచించింది. ఇప్పటికే ఈ కేసులో నోటీసులు అందుకున్న కేంద్ర, గుజరాత్ ప్రభుత్వాలు కోర్టులో అఫిడవిట్లు సమర్పించాయి. వాటిలో కృత్రిమ మేధ దుర్వినియోగంపై తాము జారీ చేసిన చట్టబద్ధమైన సూచనలు, నోటీసులపై టెక్ కంపెనీలు ఎటువంటి సమాధానం ఇవ్వట్లేదని పేర్కొన్నాయి. చట్టవిరుద్ధమైన కంటెంట్‌పై తక్షణ చర్యలు తీసుకోవడానికి అక్టోబర్ 2024లో సహయోగ్ పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. మెటా, గూగుల్ వంటి కొన్ని సంస్థలు ఈ నిబంధనలను పాటిస్తున్నప్పటికీ.. 'ఎక్స్' వంటి ఇతర సంస్థలు ఇందులో చేరలేదని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోర్టుకు తెలియజేసింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు సంబంధించి 'ఎక్స్'కు 94 సూచనలు ఇవ్వగా వాటిపై ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదని తెలిపింది.

# కామాంధుడికి బుల్డోజర్ ఆపరేషన్

మహారాష్ట్రకు చెందిన తన్వీర్ దాదాపు 180 మంది బాలికలను లైంగికంగా వేధించి.. 350కి పైగా అశ్లీల వీడియోలు చిత్రీకరించిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో అతని ఇంటిపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. అతడి నివాసానికి సమీపంలోని అక్రమ కట్టడాలను సైతం స్థానిక మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. భాజపా ఎమ్మెల్యే ప్రవీణ్ పర్యవేక్షణలో ఈ కూల్చివేతలు జరిగినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ నిందితుడి కుటుంబానికి గతంలోనే నోటీసులు జారీ చేసిందని అధికారులు పేర్కొన్నారు. వాటిపై ఎటువంటి స్పందన రాకపోవడంతో కూల్చివేత చేపట్టామన్నారు. మహారాష్ట్రలోని పరాత్వడ నగరానికి చెందిన మహమ్మద్ అయాజ్ అలియాస్ తన్వీర్ అనే యువకుడు బాలికలను ప్రేమ పేరుతో ట్రాప్ చేసేవాడు. ఆ తర్వాత మాయమాటలు చెప్పి వారిని ముంబయి,



పుణేలకు తీసుకెళ్లేవాడు. అక్కడ వారి అశ్లీల వీడియోలు చిత్రీకరించేవాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వీడియోలను ఉపయోగించి బాలికలను బ్లాక్మెయిల్ చేయడంతో పాటు.. కొన్నింటిని ఆన్లైన్లో కూడా షేర్ చేశాడు. ఓ వినతిపత్రం ద్వారా రాజ్యసభ ఎంపీ అనిల్ బోండేకు ఈ విషయం తెలియడంతో నిందితుడి అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే పోలీసులు అతడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ సెల్ సాయంతో ఆన్లైన్ షేర్ అయిన వీడియోలను తొలగించే చర్యలు చేపట్టారు.

# రాఘవ్‌కు పొగబెట్టిన ఆప్ ప్రభుత్వం

## అభయ హస్తం అందిస్తున్న ఎన్డీఏ

రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడ్డాకి జెడ్ ప్లస్ సెక్యూరిటీని పంజాబ్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అయితే కేంద్రం ఆయనకు జెడ్ ప్లస్ కేటగిరీలో భద్రత కల్పించనున్నట్టు సమాచారం. పార్లమెంట్‌లో పంజాబ్‌కు సంబంధించిన కీలక సమస్యలను లేవనెత్తడంలో విఫలమయ్యారని సొంత పార్టీ ఆప్ నుంచే రాఘవ్ చడ్డా విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే కేంద్రం భద్రత కల్పించనున్నట్టు ఇంకా ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా, రాజ్యసభలో ఆప్ ఉపనేత హోదా నుంచి రాఘవ్ చడ్డాను ఆ పార్టీ తొలగించడం మాటల యుద్ధానికి



దారితీసిన సంగతి తెలిసిందే. తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ చడ్డా వ్యాఖ్యానించారు. దీనిపై ఆప్ స్పందించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటులో గళమెత్తడానికి ఆయన భయపడుతున్నారని పేర్కొంది. చడ్డా స్థానంలో అశోక్ మిత్తల్ను రాజ్యసభలో ఆప్ ఉపనేతగా నియమించిన విషయం తెలిసిందే.

# ఆప్ ఎంపీ మిత్తల్ ఇంటిపై ఈడీ దాడులు

ఆప్ రాజ్యసభ సభ్యుడు అశోక్ కుమార్ మిత్తల్ ఇంటిపై ఈడీ దాడులు చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించి మిత్తల్ నివాసం సహా.. ఆయనకు సంబంధించిన పలు వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సోదాలపై వివరణాత్మక ప్రకటనను త్వరలో వెల్లడిస్తామన్నారు. వ్యాపారవేత్త, విద్యావేత్త అయిన అశోక్ కుమార్ మిత్తల్ లవ్లీ గ్రూప్‌నకు అధిపతిగా ఉన్నారు. ఈ గ్రూప్ ఒక యూనివర్సిటీని నడుపుతోంది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటులో గళమెత్తడానికి తమ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా భయపడుతున్నారనే కారణంతో.. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆయనను రాజ్యసభలో తమ పార్టీ ఉపనేత స్థానం నుంచి తొలగించింది. ఆ హోదాలో పంజాబ్ ఎంపీ అశోక్ మిత్తల్‌ను



నియమించింది. ఈ నియామకం జరిగిన కొద్ది రోజుల్లోనే ఆయన నివాసంలో ఈడీ దాడులు చేపట్టడం గమనార్హం.

# రెండు రోజుల్లో మళ్లీ చర్చలు!

- ఆ దిశగానే డోనాల్డ్ ట్రంప్ సంకేతాలు
- ఇంకా ధ్రువీకరించని ఇరాన్.. ఏర్పాట్లు చేస్తున్న పాకిస్థాన్
- హర్మూజ్‌లో కొనసాగుతున్న అమెరికా నిర్బంధం
- ఇరాన్‌కు సంబంధం లేని నౌకల రవాణాకు అనుమతి



వాషింగ్టన్/టెహ్రాన్/దుబాయ్: అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చల కోసం రంగం సిద్ధమవుతోంది. లేదులేదంటూనే ఇరువర్గాలు కూడా సమావేశానికి సిద్ధమవుతున్నాయి. రెండు రోజుల్లో రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని, అదీ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. శాంతి చర్చలు కొనసాగించేందుకు పాకిస్థాన్ అటు అమెరికాతో, ఇటు ఇరాన్‌తో సంప్రదిం పులు జరుపుతూనే ఉందని, రెండో దఫాకు ఏర్పాట్లు కూడా చేస్తోందని పాక్ దౌత్యవర్గాలు వెల్లడించాయి. శాంతి చర్చల అంశంపై పాకిస్థాన్‌తో జరుగుతున్న సంప్రదింపులను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ ధ్రువీకరించింది. అయితే రెండో దఫా చర్చల కోసం వెళ్లే అంశంపై ఇరాన్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. ఈ వారం చివరిలో ఇస్లామా బాద్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయని అమెరికా దౌత్యవర్గాలను ఉటంకిస్తూ.. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 22వ తేదీన ముగియనుంది. ఆలోగానే రెండో దఫా చర్చలు జరిగి, ఏదో ఒక ఫలితం వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. ఇస్లామాబాద్‌లో తొలి దఫా శాంతి చర్చలు విఫలమైన తర్వాత.. తదుపరి చర్చలు స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా జరగవచ్చని ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో పాకిస్థాన్‌లోనే రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. ఇస్లామాబా ద్ శాంతిచర్చల వైఫల్యం, తదుపరి చర్చలపై ప్రశ్నించగా.. "మీరు అక్కడే ఉండండి. నిజంగానే రెండురోజుల్లో ఏదో పెద్ద అంశమే జరగబోతోంది. మేం అక్కడికి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంది" అని ట్రంప్ చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చాలా అద్భుతంగా పనిచేస్తున్నారంటూ ప్రశంసించారు. ఇస్లామాబాద్ వేదికగా జరిగిన తొలిదఫా చర్చల్లో ఇరాన్ అణు కార్యక్రమం నిలి పివేతపై ఏకాభిప్రాయం వచ్చినా అది ఎన్నేళ్ల పాటు అన్న దానిపై చిక్కుముడి పడిందని దౌత్యవర్గాలు తెలిపాయి.కనీసం 20 ఏళ్ల పాటు అణు కార్యక్రమం నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా.. ఐదేళ్లపాటు ఆపివేసేందుకు సిద్ధమని ఇరాన్ పేర్కొన్నద ని వివరించాయి. ఇక ఇరాన్ శుద్ధి చేసిన 450 కిలోల యురేని యంను అప్పగించాలని అమెరికా కోరితే.. దాన్ని తక్కువ గాఢతకు మార్చి అణు రియాక్టర్లలో వినియోగించుకుంటామని ఇరాన్ పేర్కొందన్నాయి.

## లెబనాన్ శాంతి చర్చలు ప్రారంభం!

లెబనాన్‌లో శాంతి నెలకొల్పేందుకు అమెరికాలోని వాషింగ్టన్ వేదికగా లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య చర్చలు ప్రారంభమయ్యాయి. అమెరికాలోని ఇజ్రాయెల్ రాయబారి యెచీల్ లీటర్, లెబనాన్ రాయబారి నడా హమాదే మోవాద్, లెబనాన్‌లోని అమెరికా రాయబారి మైఖేల్ చర్చల్లో పాల్గొంటున్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నిలిపివేత, హెజ్బొల్లా నిరాయుధీకరణపై చర్చలు జరుగుతున్నాయి.

## ఇరాన్‌కు నష్టం రూ.25.12 లక్షల కోట్లు!

అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌కు రూ.25.12 లక్షల కోట్ల (270 బిలియన్ డాలర్లు) నష్టం జరిగిందని ఆ దేశ ప్రభుత్వం అంచనా వేసింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేన ని, ఇంకా భారీ స్థాయిలో ఉండవచ్చని పేర్కొంది. ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధి ఫతేమే మొహజెరానీ ఈ వివరాలు వెల్లడించారు. ఈ నష్టానికి అమెరికా పరిహారం ఇవ్వాలని ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల్లో ఇరాన్ డిమాండ్ చేసినట్టు వెల్లడించారు.

## హర్మూజ్ దాటిన 5 నౌకలు!

అమెరికా దిగ్బంధం మధ్య మంగళవారం ఐదు చమురు ట్యాంకర్ నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటాయి. నౌకల ట్రాకింగ్ సంస్థలు కెప్లర్, ఎల్ఎస్ఈజీ ఈ వివరాలను వెల్లడించాయి. ఈ నౌకల్లో రెండు అరేబియా సముద్రం నుంచి హోర్ముజ్ దాటి పర్షి యన్ గల్ఫ్‌లోకి రాగా, మిగతా మూడు హర్మూజ్‌ను దాటాయని తెలిపాయి. ఈ నౌకలన్నీ ఇంతకుముందు ఇంతకుముందు ఇరాన్, రష్యా చమురును సరఫరా చేసి అమెరికా ఆంక్షలకు గురైనవే కావడం గమనార్హం. ఇప్పుడు మాత్రం అవి ఇరాన్ పోర్టులకు కాకుండా గల్ఫ్‌లోని ఇతర దేశాలకు వెళుతున్నట్టు చూపడంతో అమెరికా దిగ్బంధం నుంచి తప్పించుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. పనామా జెండాతో ఉన్న 'పీస్ గల్ఫ్' నౌక యూఏఈలోని హమ్రియా పోర్టుకు, మురళీకిషన్ నౌక ఇరాక్‌కు వెళుతున్నట్టుగా చూపుతూ హర్మూజ్ దాటాయి. వీటిలో చైనా నుంచి వచ్చిన మురళీకిషన్ నౌక ఇరాన్‌కు చెందిన ఖెష్మ్ దీవి వైపు వెళుతున్నట్టు ట్రాకింగ్ సంస్థలు తెలిపాయి. ఇక దుబాయ్ లోని షార్జా నుంచి బయలుదేరిన 'రిచ్ స్టారీ', ఇరాన్‌కు చెందిన బందర్ ఇమాన్ పోర్టు నుంచి బయలుదేరిన 'క్రిస్టియానా', ఇరాన్ బుషెహర్ పోర్టు నుంచి బయలుదేరిన 'ఎల్పిస్' ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధిని దాటాయి. కాగా, హర్మూజ్ దాటి వచ్చిన ఆరు ఇరాన్ సంబంధిత నౌకలను వెనక్కి తిప్పి పంపినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పదుల కొద్దీ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు, 10 వేల మందికిపైగా సైన్యంతో దిగ్బంధాన్ని అమలు చేస్తున్నామని తెలిపింది.



## మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి..

### రెండోసారి చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్

అమెరికాతో రెండోసారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిం దని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు (సుమారు రూ.25 లక్షల కోట్లు) పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవస రమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసి వేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచ నా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

## ఇరాన్‌తో యుద్ధం వల్ల నో యూజ్

### ఓ సర్వేలో అమెరికన్ల అభిప్రాయం



ఇరాన్‌తో చేస్తున్న యుద్ధం అమెరికాకు అటు ఆర్థికంగా, ఇటు సైనిక పరంగా తీవ్ర నష్టాలను కలిగిస్తోంది. అంతేకాదు.. ఇరాన్ తో చేస్తున్న యుద్ధం పట్ల చాలా మంది అమెరికన్లు ఆగ్రహంగా ఉన్నారు. తాజా సర్వే ప్రకారం ఎక్కువ మంది అమెరికన్లు ఇరాన్ తో యుద్ధం చేయడం వల్ల ప్రయోజనం లేదని భావిస్తున్నారు. యుద్ధం వల్ల దేశానికి లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఇప్సాస్-రాయిటర్స్ నిర్వహించిన సర్వేలో 65శాతం మంది డెమోక్రాట్లు, 56శాతం మంది ఇండిపెండెంట్లు, 40శాతం మంది రిపబ్లికన్లు తమ అబి,ప్రాయాలను తెలియజేశారు. ఈ సర్వే ప్రకారం.. ఇరాన్ యుద్ధం వల్ల తమకు ఎలాంటి ప్రయోజనమూ లేదని 54శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడ్డారు. ఈ దాడులతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని తెలిపారు. కాగా, ఇరాన్‌పై దాడులు సరైనవేనని 24శాతం మంది అంగీకరిం చినట్టు సర్వే పేర్కొంది. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీలో కూడా 54శాతం మంది మాత్రమే ఈ యుద్ధాన్ని సమర్థించారు. మిగతా వారు ఈ యుద్ధం పట్ల వ్యతిరేకంగా ఉన్నారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా ప్రజల్లో స్పష్టమైన సందేహాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ యుద్ధం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. శాంతి మార్గానికే మెజారిటీ ప్రజలు మద్దతు ఇస్తున్నారు.

# ఒక యుద్ధం.. వంద నష్టాలు!

**దేశంలో 25 లక్షల మంది పేదరికంలోకి**

**ఆహార భద్రతకూ ముప్పు వాటిల్లే అవకాశం**

**వెల్లడించిన యూఎన్‌డీపీ నివేదిక**




యునైటెడ్ నేషన్స్: ఒక యుద్ధం వంద నష్టాలకు దారితీస్తోందని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం.. భారత్‌లో 25 లక్షల మందిని పేదరికం(బీపీఎల్)లోని నెట్టే ప్రమాదం ఉందని,మానవ పురోగతిపైనా యుద్ధం ప్రభావం చూపనుందని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి విభాగం(యూఎన్‌డీపీ) తాజా నివేదిక వెల్లడించింది.


యుద్ధం కారణంగా ఆసియా, పసిఫిక్ అంతటా మానవ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడనుందని తెలిపింది. ప్రధానంగా ఇంధన, రవాణా ఖర్చులు భారీగా పెరగడంతో అన్నిరకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయని పేర్కొంది. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని క్షీణించేలా చేస్తుందని నివేదిక తెలిపింది. ఆహార భద్రత సమస్యగా పరిణమించే అవకాశం ఉందని, ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరగనుందని వివరించింది. ప్రస్తుతం భారత దేశంలో 35.15 కోట్ల మంది పేదరికంలో ఉండగా.. సంక్షోభం కారణంగా ఈ సంఖ్య 35.40 కోట్లకు చేరుతుందని పేర్కొంది. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో రవాణా వ్యవస్థకు తీవ్ర విఘాతం ఏర్పడిందని.. ఫలితంగా ఇంధనంతో పాటు ప్రాణాధార మందులపైనా ఈ ప్రభావం పడిందని నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో వైద్య పరికరాలు, మందుల ధరలు 50 శాతం మేరకు పెరగనున్నాయని పేర్కొంది. ఇప్పటికే ఔషధాల ధరలు 10-15 శాతం పెరిగిన విషయాన్ని ప్రస్తావించింది. ప్రపంచ వ్యాప్తంగా 88 లక్షల మంది ప్రజలపై యుద్ధ ప్రభావం ప్రత్యక్షంగా కనిపించనుందని వివరించింది. యుద్ధంతో ఆసియా, పసిఫిక్ దేశాలు 299 బిలియన్ డాలర్ల మేరకు ఆర్థికంగా నష్టపోతాయని యూఎన్‌డీపీ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది.

# లక్నోపై బెంగళూరు ఘన విజయం

బెంగళూరు: ఐపీఎల్ 2026లో భాగంగా ఎం.చిన్నస్వామి స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాదించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన లఖ్ నవూ నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ఆర్సీబీ సత్తా చాటింది. కేవలం 15.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి (49; 34 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. రజత్ పాటిదార్ (27), జితేశ్ శర్మ (23) ఫర్వాలేదనిపించారు. టిమ్ డేవిడ్ (14), రొమారియో షెఫర్డ్ (14) నాటౌట్గా నిలిచారు. ఫిల్ సాల్ట్ (7), దేవత్ పడిక్కల్ (10) బ్యాటింగ్లో విఫలమయ్యారు. లఖ్నవూ బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 3, అవేశ్ ఖాన్ 2 వికెట్లు తీశారు. అంతకు ముందు లఖ్నవూ సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్‌లో మిచెల్ మార్ష్ (40; 32 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) టాప్ స్కోరర్. ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) ఫర్వాలేదనిపించారు. ఐదెన్ మార్క్రమ్ (12), రిషబ్ పంత్ (1), నికోలస్ పూరన్ (1) విఫలమయ్యారు. బెంగళూరు బౌలర్లలో రసిఖ్ సలామ్ దార్ 4, భువనేశ్వర్ కుమార్ 3, కృనాల్ పాండ్య 2, హేజిలవ్వుడ్ ఒక వికెట్ తీశారు.



# చెన్నైకి చుక్కలే?




### కమ్మిన్స్ రాకతో ఎస్ఆర్‌హెచ్ డబుల్ పవర్!

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అసలైన విశ్వరూపం చూపించడానికి సిద్ధమైంది. వ్యక్తిగత కారణాల (మరియు వెన్ను గాయం కోలుకోవడం) వల్ల కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు జట్టుతో చేరబోతున్నాడు. కమ్మిన్స్ రాకతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా మారింది.

**ప్రఫుల్ హింగే సృష్టించిన ప్రళయం**

కమ్మిన్స్ లేని సమయంలో బౌలింగ్ బాధ్యతలను భుజాన వేసుకున్న యువ పేసర్ ప్రఫుల్ హింగే సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. రాజస్థాన్ రాయల్‌తో జరిగిన మ్యాచ్‌లో తన మొదటి ఓవర్లోనే 3 వికెట్లు తీసి ఐపీఎల్ చరిత్రలోనే ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. 145o కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తున్నాడు.

**కమ్మిన్స్-హింగే ద్వయం:**

ఒకవైపు అపారమైన అనుభవం ఉన్న పాట్ కమ్మిన్స్ లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టడం, మరోవైపు యువ రక్తం ప్రఫుల్ హింగే తన రాకెట్ వేగంతో వికెట్లు పడగొట్టడం... ఈ ఇద్దరూ గనుక లయ అందుకుంటే డెత్ ఓవర్లలో పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట పడటం ఖాయం.

ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌లో గైక్వాడ్ సేనకు ఈ బౌలింగ్ ద్వయం సవాల్ విసరబోతోంది. ఫామ్‌లో ఉన్న ప్రఫుల్ హింగే గర్జనను, రీ-ఎంట్రీ ఇస్తున్న కెప్టెన్ కమ్మిన్స్ ప్లానింగ్‌ను సీఎస్‌కే బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. సన్‌రైజర్స్ అభిమానులు మాత్రం తమ జట్టు ఇక విజయాల వేట మొదలుపెడుతుందని ధీమాగా ఉన్నారు.

# ఆందోళనకరంగా మాజీ క్రికెటర్ ఆరోగ్యం

### వినోద్ కాంబ్లీ మెదడులో క్లాట్.. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం

ముంబై: భారత క్రికెట్ జట్టు మాజీ స్టార్ బ్యాటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి మళ్ళీ ఆందోళనకరంగా మారింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మెదడులో రక్తం గడ్డకట్టిందని, దీనివల్ల భవిష్యత్తులో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాంబ్లీ సన్నిహిత మిత్రుడు మార్కస్ కోటో ఈ విషయాలను ధ్రువీకరించాడు. కాంబ్లీ మెదడులో క్లాట్ ఏర్పడింది, దానిని తొలగించడం ప్రస్తుతం సాధ్యపడటం లేదు. ఆయన జ్ఞాపకశక్తి కూడా మందగించింది. చాలా విషయాలను ఆయన గుర్తుంచుకోలేకపోతున్నారు. కాంబ్లీ ప్రస్తుతం మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉన్నారని, అయితే అప్పుడప్పుడు సిగరెట్ల కోసం ఇతరులను అడుగుతున్నారని మార్కస్ తెలిపాడు.



గతేడాది కూడా కాంబ్లీ కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్లు, కండరాల నొప్పులతో థానేలోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ సమయంలో ఆయన ఆర్థిక ఇబ్బందులను గమనించిన సునీల్ గవాస్కర్, కపిల్‌దేవ్ వంటి దిగ్గజ ఆటగాళ్లు ఆయనకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేశారు.

**కెరీర్ పతనం.. ఆరోగ్యమే కారణమా?**

90వ దశకంలో సచిన్ టెండూల్కర్ సమకాలికుడిగా అద్భుతమైన ప్రతిభావంతుడిగా కాంబ్లీ భారత జట్టులోకి అడుగుపెట్టారు. టీమిండియా తరఫున 104 వన్డేలు, 17 టెస్టులు ఆడిన ఆయన, కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు కొన్ని అలవాట్ల కారణంగా ఫామ్ కోల్పోయారు. అతిగా మద్యపానం, ధూమపానం చేయడం వల్లే ఆయన ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నప్పటికీ వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాపాయం పొంచి ఉందని సన్నిహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని క్రికెట్ అభిమానులు ప్రార్థిస్తున్నారు.

# ధోని సూచనలతోనే నూర్ కోహి'నూర్'గా మారాడు

చెన్నై: ఐపీఎల్ 2026లో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తన జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం చెపాక్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను 32 పరుగుల తేడాతో చిత్తు చేసి ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 192/5 పరుగులు చేయగా.. లక్ష్య ఛేదనలో కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 160/7 పరుగులకే పరిమితమైంది.

నూర్ అహ్మద్ మ్యాజిక్.. కేకేఆర్ విలవిల!

గత మ్యాచ్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన అఫ్గాన్ యువ స్పిన్నర్ నూర్ అహ్మద్ ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. తన 4 ఓవర్ల కోటాలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు (అజింక్యా రహానే, కామెరూన్ గ్రీన్, రింకూ సింగ్) పడగొట్టాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

నూర్ స్పెల్ వెనుక ధోనీ హస్తం: కోచ్ శ్రీధరన్ శ్రీరామ్

నూర్ అహ్మద్ విజయంపై సీఎస్‌కే బౌలింగ్ కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ మ్యాచ్‌కు ముందు నూర్.. ఎంఎస్ ధోనీతో సుదీర్ఘంగా చర్చించాడు. ప్రాక్టీస్ సెషన్లలో ధోనీ అతనికి లెగ్ బ్రేక్ బౌలింగ్‌లో చిన్న చిన్న మెళకువలు నేర్పించాడు. గూగ్లీలపైనే కాకుండా లెగ్ బ్రేక్స్‌పై దృష్టి పెట్టమని ధోనీ ఇచ్చిన సలహా ఈ రోజు మైదానంలో మ్యాజిక్ చేసింది. ధోనీ సూచనల వల్లే నూర్ ఈ రోజు 'కోహినూర్' లా మెరిశాడు" అని కొనియాడారు.

వరుస ఓటములతో కేకేఆర్ బేజారు

చెన్నై విసిరిన 193 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కెకేఆర్ ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేదు. అజింక్యా రహానే (28), రఘువంశీ (27) రాణించినప్పటికీ, మిడిల్ ఓవర్లలో నూర్ అహ్మద్ ధాటికి వికెట్లు కోల్పోయి పీకలోతు కష్టాల్లో పడింది. వరుసగా నాలుగు ఓటములతో కోల్‌కతా పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ ఈ విజయంతో పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి చేరుకుని తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.




# 6 సిక్సర్లు.. ఖరీదైన కారు

### లలిత్ మోదీ ఆఫర్ వెనుక ఉన్న అసలు కథ చెప్పిన యువీ!

ముంబై: భారత క్రికెట్ చరిత్రలో 2007 టీ20 వరల్డ్ కప్ సాధించిన విజయం చిరస్థాయిగా నిలిచిపోతుంది. ముఖ్యంగా ఇంగ్లాండ్‌పై యువరాజ్ సింగ్ కొట్టిన ఆ ఆరు సిక్సర్లు అభిమానుల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. ఆ అద్భుత ప్రదర్శన తర్వాత అప్పటి ఐపీఎల్ కమిషనర్ లలిత్ మోదీ, యువీకి ఒక ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చారు. అయితే ఈ బహుమతి వెనుక ఉన్న ఆసక్తికరమైన సంభాషణను యువరాజ్ సింగ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

యువరాజ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం... ఆరు సిక్సర్లు బాదిన వెంటనే లలిత్ మోదీ తన వద్దకు వచ్చి కారు గురించి మాట్లాడారట.

పోర్షే ఆఫర్: ఆరు సిక్సర్లు కొట్టినందుకు మోదీ 'పోర్షే 911' (గ్రాశీతంఎష్ట్రవ 911) ఇస్తానని మాట ఇచ్చారు.



యువీ అడిగిన అప్‌గ్రేడ్: వెంటనే యువీ సరదాగా.. "నేను తర్వాత మ్యాచ్ కూడా గెలిపిస్తే నాకు 'ఫెరారీ' ఇస్తారా?" అని అడిగారట. దానికి మోదీ నవ్వుతూ "లేదు లేదు.. కేవలం పోర్షే మాత్రమే" అని బదులిచ్చారట.

పోర్షే కాదు.. వచ్చింది మరో కారు!

సోషల్ మీడియాలో లలిత్ మోదీ యువీకి పోర్షే ఇచ్చారని ప్రచారం జరుగుతున్నప్పటికీ అసలు విషయం వేరే ఉందని యువీ స్పష్టం చేశారు.


"లలిత్ మోదీ మాట మీద నిలబడే వ్యక్తి. ఆయన నాకు కారు ఇస్తానని చెప్పి దానిని డెలివరీ చేశారు. కానీ నేను పోర్షేకు బదులుగా దీఎంఓ వీ5 కారును ఎంచుకున్నాను. ఆయన నాకు ఆ కారునే అందజేశారు" అని యువరాజ్ వెల్లడించారు.

నాడు సృష్టించిన ప్రభంజనం

2007 టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాపై సెమీఫైనల్‌లో యువీ ఆడిన మెరుపు ఇన్నింగ్స్ (30 బంతుల్లో 70 పరుగులు) భారత్ ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించింది. తన ఆరు సిక్సర్ల రికార్డు కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాకుండా, జట్టు విజయం కోసం మరియు తాను ఇష్టపడే కారును గెలుచుకోవడానికి ఒక ప్రేరణగా నిలిచిందని యువీ గుర్తు చేసుకున్నారు.

ప్రస్తుతం యువరాజ్ సింగ్ పంచుకున్న ఈ పాత జ్ఞాపకాలు సోషల్ మీడియాలో క్రికెట్ ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# ‘పెద్ది’ మరో‘సారీ’ రిలీజ్ జూన్‌కు పోస్ట్‌పోన్!



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’ విడుదల మరోసారి వాయిదా పడింది. ఈ మేరకు చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే తాజా సమాచారం ప్రకారం జూన్ నెలకు పోస్ట్‌పోన్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. కొత్త విడుదల తేదీని అతి త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. సినిమా అవుట్‌పుట్ విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చిత్ర యూనిట్ వివరించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సంబంధించి సాంకేతిక నిపుణులకు మరికొంత సమయం అవసరమని, ప్రేక్షకులకు ఒక అత్యుత్తమ థియేట్రికల్ అనుభూతిని అందించడమే తమ బాధ్యత అని టీమ్ పేర్కొంది. టాకీ పార్ట్ షూటింగ్ మొత్తం ఇప్పటికే పూర్తయింది. కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని, ప్రస్తుతం ఉన్న కంటెంట్‌పై తాము చాలా సంతృప్తిగా ఉన్నామని ‘పెద్ది’ టీమ్ వెల్లడించింది.

# ‘ఇస్మార్ట్’ బ్యూటీ సెకండ్ ఇన్నింగ్స్



నభా నటేష్: గాయాలను అధిగమించి వెండితెరపైకి గ్రాండ్ ఎంట్రీ!

టాలీవుడ్ ‘ఇస్మార్ట్’ బ్యూటీ నభా నటేష్ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతోంది. గత కొంత కాలంగా వెండితెరకు దూరంగా ఉన్న ఈ నటి ఇప్పుడు తనలోని సరికొత్త నైపుణ్యాలతో పాటు ఆత్మవిశ్వాసంతో కూడిన తన కొత్త రూపాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది.

2022లో జరిగిన ఒక ఘోర ప్రమాదంలో నభా నటేష్ ఎడమ భుజానికి తీవ్ర గాయాలయ్యాయి. మల్టిపుల్ ఫ్రాక్చర్ల కారణంగా ఆమె కెరీర్‌కు కొంత విరామం ప్రకటించాల్సి వచ్చింది. అయితే, ఆ గాయాల తాలూకు మచ్చలను దాచుకోకుండా వాటినే తన పోరాటానికి గుర్తులుగా భావిస్తూ ఆమె ఇటీవల కెమెరా ముందుకు రావడం విశేషం. ఆ చేదు జ్ఞాపకాలను అధిగమించి తిరిగి షూటింగ్స్‌లో పాల్గొంటూ తన పట్టుదలను చాటుకుంటోంది.

ఈ వేసవి కాలం నభా నటేష్ కెరీర్‌లో మైలురాయిగా నిలవబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

స్వయంభూ: ఈ చిత్రంలో ఆమె ‘సుందరవల్లి’ అనే యువరాణి పాత్రలో కనిపించబోతోంది. ఇది ఒక చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా.

నాగబంధం: ఇందులో ఆమె ‘పార్వతి’ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తోంది.

విభిన్న పాత్రలతో వినోదం

ఈ రెండు చిత్రాలూ భిన్నమైన కథాంశాలతో తెరకెక్కుతున్నాయి. సుందరవల్లిగా రాజసం ఉట్టిపడే పాత్రలోనూ, పార్వతిగా కీలకమైన పాత్రలోనూ నభా తనలోని వైవిధ్యాన్ని చూపించనుంది. ఈ సినిమాల కంటెంట్ ప్రేక్షకులకు నచ్చితే, టాలీవుడ్‌లో నభా నటేష్ రేంజ్ మరో స్థాయికి వెళ్లడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. తన అద్భుతమైన లైనప్‌తో, గ్లామర్, పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరించడానికి ‘నభా’ సిద్ధమైపోయింది.

# మీర్జాపురం రాణి కృష్ణవేణి ఈ తరానికి స్ఫూర్తి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



అలనాటి నటి, గాయని, నిర్మాత కృష్ణవేణమ్మ జీవితాన్ని గ్రంథస్తం చెయ్యడం ఎంతో సంతోషంగా ఉందని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ‘మీర్జాపురంరాణి-కృష్ణవేణి’ పుస్తకాన్ని రచయిత భగీరథ, నిర్మాత ఎన్ఆర్ అనురాధాదేవి వెంకయ్యనాయుడుకి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ … “తెలుగు సినిమా ప్రారంభ రోజుల్లో బాల నటిగా ప్రవేశించి, కథానాయికగా ఎదిగిన కృష్ణవేణమ్మ మీర్జాపురం రాజావారిని వివాహం చేసుకోవడంతో ఆమె జీవితం అనూహ్యమైన మలుపు తిరిగింది” అని చెప్పారు. “కృష్ణవేణమ్మ కేవలం నటి, గాయనిగానే కాదు అభిరుచి కలిగిన నిర్మాత, ఎన్నో సందేశాత్మక సినిమాలను రూపొందించారు. ముఖ్యంగా ఎన్టీ రామారావుని ‘మన దేశం’ సినిమాతో పరిచయం చేశారు. అందుకే ఆమె అంటే నాకు గౌరవం” అని వెంకయ్యనాయుడు చెప్పారు. “అక్కినేని నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట్రామయ్య, సీహెచ్‌నారాయణరావు, ఘంటసాల, రమేష్‌నాయుడు, త్రిపురనేని గోపీచంద్, తాపీ ధర్మారావు, చిత్రపు నారాయణమూర్తి లాంటి వారికి చేయూత నిచ్చిన కృష్ణవేణమ్మ చిరస్మరణీయురాలు” అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. విజయవాడలో 2024 డిసెంబరు 14న ‘మనదేశం’ సినిమా వజ్రోత్సవ వేడుకలు , ‘తారకరామం’ పుస్తకావిష్కరణ సభలో తాను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలసి కృష్ణవేణమ్మను సత్కరించామని ఈ సందర్భంగా వెంకయ్య గుర్తు చేసుకున్నారు. “మీర్జాపురంరాణి-కృష్ణవేణి” పుస్తక రచయిత అయిన సీనియర్ జర్నలిస్ట్ భగీరథను, నిర్మాత ఎన్ఆర్ .అనురాధాదేవిని వెంకయ్యనాయుడు అభినందించారు.

# ఎన్టీఆర్-త్రివిక్రమ్ మూవీ టైటిల్ అదేనా!



టాలీవుడ్‌లో ప్రస్తుతం అత్యంత ఆసక్తి రేకెత్తిస్తున్న కాంబినేషన్లలో జూనియర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రాజెక్ట్ ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన ‘అరవింద సమేత’ సృష్టించిన సంచలనం అందరికీ తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ కాంబోలో రాబోతున్న సినిమాపై టన్నుల కొద్దీ అంచనాలు పెరుగుతున్నాయి. కాగా ఈ చిత్రానికి ‘షణ్ముఖుడు’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నట్టు ఫిలిం నగర్ టాక్. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

కథా నేపథ్యం: ఈ చిత్రం శివపార్వతుల పుత్రుడు కుమారస్వామి (షణ్ముఖుడు) నేపథ్యంతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని సమాచారం.

నిర్మాణం: హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించనున్నారు.

ఎన్టీఆర్: ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ‘డ్రాగన్’ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది.

త్రివిక్రమ్: వెంకటేష్‌తో చేస్తున్న ‘ఆదర్శ కుటుంబం’ (House No. 47) షూటింగ్ ముగిసిన తర్వాత ఎన్టీఆర్ మూవీ పనులను ప్రారంభిస్తారు.

అధికారిక ప్రకటన రాకముందే సోషల్ మీడియాలో అభిమానులు ‘షణ్ముఖుడు’ టైటిల్‌తో ఎన్టీఆర్ ఫొటోలను ఎడిట్ చేస్తూ డిజిటల్ పోస్టర్లను వైరల్ చేస్తున్నారు. ఇటు త్రివిక్రమ్ మార్కు ఫ్యామిలీ ఎమోషన్స్, అటు మైథలాజికల్ టచ్.. ఈ రెండూ కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో మైలురాయి ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మెగా ప్రిన్స్‌కు గాయం ‘బరి’లో వరుణ్‌తేజ్‌కు తప్పని సర్జరీ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ షూటింగ్ సెట్స్‌లో ప్రమాదానికి గురయ్యారు. తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ‘బరి’ చిత్రం కోసం ప్రాక్టీస్ చేస్తుండగా ఆయన కాలికి తీవ్ర గాయమైంది. దీంతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు.



గ్రామీణ నేపథ్యంలో వాలీబాల్ క్రీడ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం వరుణ్ గత ఏడు నెలలుగా వాలీబాల్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. షూటింగ్‌లో భాగంగా వాలీబాల్ ఆడుతుండగా వరుణ్ మోకాలికి తీవ్రమైన ఫ్రాక్చర్ అయ్యింది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో వైద్యులు వెంటనే శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం సర్జరీ విజయవంతంగా ముగిసింది. ఈ చిత్ర నిర్మాత, వరుణ్ సోదరి నిహారిక కొణిదెల సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

“మా అన్న వరుణ్ తేజ్ ‘బరి’ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం సర్జరీ విజయవంతంగా పూర్తయింది. ఆయన వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు. త్వరలోనే మరింత శక్తిమంతంగా ఆయన తిరిగి వస్తారు. మీ అందరి ప్రేమ, ప్రార్థనలకు ధన్యవాదాలు” అని నిహారిక పేర్కొన్నారు.

### మెగా హీరోలకు ‘గాయాల’ బెడద

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ఇటీవల ‘పెద్ది’ షూటింగ్ సమయంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వరుణ్ తేజ్ కూడా గాయపడటంతో ‘మెగా’ అభిమానులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుణ్… ‘గెట్‌వెల్ సూన్’ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెడుతున్నారు.